మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శనివారం | 15.08.2026 | సంపుటి : 01 | సంచిక : 224 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SATURDAY | 15.08.2026 | Volume : 01 | Issue :224 | Pages : 12 | Cost : 2/- |









## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

- వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి
- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ,ఆగస్టు 14 :** భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందే శంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వా తంత్య దినోత్సవ వేడుకలతో మిగతా2లో...

# పూలే విధానాలతో ముందుకెళ్తున్నాం

- 'ఫీజు' కోసం ఏటా రూ.2,400 కోట్లు
- దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లోనే విద్యార్థుల ఖాతాల్లో జమ
- పిల్లలను కుల వృత్తులకే పరిమితం చేసేందుకు యత్నించిన బీఆర్ఎస్
- పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగస్టు 14 :** మహాత్మా జ్యోతిబా పూలే విధానాలతో తమ ప్రభుత్వం ముందుకెళుతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం విద్యార్థులెవరూ ఇబ్బంది పడకుండా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ముందుగానే రూ.2,400 కోట్లను కేటాయించామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ విద్యార్థికి నెల రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని భరోసానిచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లోని ఖైరతాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ సమీపంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో

మిగతా2లో...



## బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

- భౌతికి కాయం వద్ద నివాళులు

**హైదరాబాద్,ఆగస్టు 14 :** అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థీవ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని

మిగతా2లో...

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం
- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం






## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

- పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 14:** కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం మిగతా2లో...

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
- నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల



**సంగారెడ్డి,ఆగస్టు 14:** ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరిం చుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్ధిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్ధిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రా గస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్ధిదా రులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫ రాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు మిగతా2లో...

## రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత




## సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శ




## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



# పూలే విధానాలతో ముందుకెళ్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పిల్లలను ఆయా కులవృత్తులకే పరిమితం చేసేందుకు ప్రయత్నించిందని విమర్శించారు. అందుకు భిన్నంగా ఆయా వర్గాల పిల్లలు ఉన్నత చదువులు చదివేలా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. అంటరానితనం, ఆకలికేకలు, మూఢ నమ్మకాలు, మహిళకు చదువు అనేది ఊహకందని కాలంలోనే పూలే చదువుకోవట మేగాక, తన సతీమణిని కూడా చదివించారని సీఎం గుర్తు చేశారు. చదువు విలువ తెలిసిన పూలే దంపతులు భవిష్యత్తును ముందుగానే ఊహించి, చిరస్మరణీయులయ్యారని కొనియాడారు. కుల నిర్మూలనకు సామాజిక చైతన్యం అవసరమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర కులాల పిల్లలు వేర్వేరుగా కుండా ఒకే దగ్గర చదివేలా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు రూపకల్పన చేయబోతోందని తెలిపారు. చదువుతోపాటు సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అలాంటి వారికి జర్మనీ, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాల్లో అవకాశాలను ఇప్పించే బాధ్యత తమదని ప్రకటించారు. క్రీడల్లో రాణించే వారికి నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలిస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపిస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణా యేనని చెప్పారు. 1931లో బ్రిటీష్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత మళ్లీ కులగణన చేసిన ప్రభుత్వం కూడా తమదేనని వివరించారు. శాస్త్రీయ సర్వేతో బలహీనవర్గాల లెక్కలు తేల్చి కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరామని అన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా, కోర్టుల ద్వారా ఆపాలని ప్రయత్నించినా, అసెంబ్లీలో ఆటంకాలు సృష్టించినా తాము వెనకడుగు వేయలేద న్నారు. గొప్పలు చెప్పుకునే మోడీ గుజరాత్ లో వర్గీ కరణను అమలు చేయలేదని విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కుల సర్వే చేయడాన్ని తాము తప్పనిసరి చేశామన్నారు. ప్రతి ఏటా ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా పాటిస్తున్నట్టు తెలిపా రు. 'చదువు తలరాతను మారుస్తుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. దేశ ప్రతిష్టను ప్రపం చంలో పెంచుతుంది. పూలే చెప్పిందిదే. నాణ్యమైన విద్యనందించే బాధ్యత నాదే. తల్లిదండ్రు లకు భారం కానివ్వకుండా విద్యార్థులు చదివినంత మేరకు చదివిం చేందుకు తాము సిద్ధంగా ఉన్నాం...' అని సీఎం హామీ ఇచ్చారు. ఈ సభలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారులు విహెచ్, కేకే, టీపీసీసీ అధ్యక్షు లు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్,ఆగస్టు 14:** రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమా వేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయా లు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగా ణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్ధిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు.

# నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ। ÷ూబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅఃం) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన పక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷-లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.



# రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళ్తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

# తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

**• పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు**



**హైదరాబాద్,ఆగస్టు 14 :** తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ఇందులో 3 గ్యాలంట్రీ మెడల్స్, 2 విశిష్ట సేవా పతకాలు, 10 ప్రతిభావంతమైన సేవా పతకాలు ఉన్నాయి. వీరత్వానికి ప్రతీకగా అందించే గ్యాలంట్రీ మెడల్స్‌కు తెలంగాణకు చెందిన ముగ్గురు జూనియర్ కమాండోలు ఎంపికయ్యారు. బి. సత్యా రావు, కే. సందీప్ కుమార్, జే. వంశీకృష్ణ ఈ పతకాలను అందుకోనున్నారు. విధి నిర్వహణలో ప్రదర్శించిన ధైర్యసాహసాలు, అసాధారణ తెగువకు గుర్తింపుగా వీరికి ఈ పురస్కారం దక్కింది. దీర్ఘకాలంగా అత్యుత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందికి ఇచ్చే విశిష్ట సేవా పతకాల విభాగంలో తెలంగాణ నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. విధి నిర్వహణలో నిబద్ధత, సమర్థత, సేవా ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఇక పోలీసు విధుల్లో ప్రతిభ, అంకితభావం, నిరంతర సేవలను గుర్తిస్తూ మరో 10 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ ప్రకటించారు. దీంతో తెలంగాణ పోలీసు శాఖకు ఈసారి మొత్తం 15 పతకాలు దక్కాయి. ప్రతి ఏడాది స్వాతంత్య్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు, అగ్నిమాపక, హోంగార్డ్స్, పౌర రక్షణ, కారాగార సేవల సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో పతకాలను ప్రకటిస్తుంది. వీరత్వానికి గ్యాలంట్రీ మెడల్, అత్యుత్తమ దీర్ఘకాల సేవలకు విశిష్ట సేవా పతకం, ప్రతిభావంతమైన సేవలకు మెరిటోరియస్ సర్వీస్ మెడల్ అందిస్తారు.

# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

యావత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభ్‌లో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు. 'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**- సావర్కర్‌పై వ్యాఖ్యల కేసు కొట్టివేత**

**న్యూఢిల్లీ,ఆగస్టు 14:** పరువునష్టం కేసులో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. వినాయక్ దామోదర్ సావర్కర్‌పై గతంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించి దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసును సుప్రీంకొట్టివేసింది. ఈ కేసులో అంతకుముందు లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను కూడా కోర్టు రద్దు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ షిల్ నాగుతో కూడిన ధర్మాసనం తాజా ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసు విచారణకు అవసరమైన అనుమతిని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి పొందలేదని, అందువల్ల ఇది విచారణార్హం కాదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దీంతో రాహుల్‌పై నమోదైన క్రిమినల్ పరువునష్టం కేసును కొట్టివేసింది. ఈ పిటిషన్‌పై తమ అనుమతి తీసుకున్నట్టు ఎలాంటి ఆధారాలు తమ వద్ద లేదని చెబుతూ ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన వివరణను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. భారత్ జోడో యాత్ర సందర్భంగా 2022, నవంబర్ 17న మహారాష్ట్రలోని అకోలాలో పర్యటిస్తుండగా రాహుల్ గాంధీ.. సావర్కర్‌పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయితే, రాహుల్ ఉద్దేశపూర్వకంగా సావర్కర్ గౌరవాన్ని తగ్గించే లక్ష్యంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని, ఆయన పరువుకు భంగం కలిగించారని ఆరోపిస్తూ నృపేంద్ర పాండే అనే లాయర్.. రాహుల్‌పై ఫిర్యాదు చేశాడు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన లక్నో కోర్టు దీనిపై విచారణ జరిపి, రాహుల్ గాంధీకి సమన్లు జారీ చేసింది. ఈ నోటీసులను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంలో తనపై నమోదైన కేసును కొట్టేయాలని కోరారు. స్పందించిన సుప్రీంకోర్టు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీనికి యూపీ ప్రభుత్వం బదులిస్తూ ఒక అఫిడవిట్ సమర్పించింది. ఈ కేసులో రాహుల్ గాంధీపై 153 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదైందని, దీనిపై విచారణ జరిపేందుకు అవసరమైన అనుమతుల్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నుంచి తీసుకోలేదని సుప్రీంకోర్టు గుర్తించింది. యూపీ ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఈ వివరణ ఉంది. దీంతో రాహుల్ గాంధీపై నమోదైన పిటిషన్‌పై విచారణకు అర్హత లేదని భావిస్తూ.. సుప్రీంకోర్టు ఈ కేసును కొట్టివేసింది. ఇదే సమయంలో.. స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన అంశాల్లో ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దని రాహుల్‌కు సూచించింది.

# బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళులు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు.

ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.

# సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

**హైదరాబాద్,ఆగస్టు 14:** తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

# ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్ట్ కార్డులు లబ్ధిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్ధిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్ధిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్‌ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహణ



**బీర్కూర్:** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ర్యాలీని పాఠశాల నుంచి కామప్ప చౌరస్తా వరకు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధికారులు, సిబ్బంది కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత జిల్లా కేంద్రం ప్రతినిధులు విద్యార్థులకు 'బేటీ బచావో్--బేటీ పడావో' కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. అలాగే జాతీయ జెండా త్రివర్ణ పతాకం విశిష్టత, ప్రాముఖ్యత, దేశభక్తి భావనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీర్కూర్ సర్పంచ్ అరిగే ధర్మతేజ, పంచాయతీ కార్యదర్శి, ఐసీడీఎస్ సీడీపీఓ సంధ్య, సూపర్వైజర్ సుమలత, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధి తులసి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ ఎస్ వి నగర్ లో డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం

● శంకుస్థాపన చేసిన ఎం ఎల్ ఎ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్వీ నగర్ కాలనీ లో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా, 4 లక్షల 60 వేల రూపాయలతో డ్రైనేజి పనులకు ఒక లక్ష రూపాయలతో తాగునీరు పైప్ లైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అనంతరం ఎస్వీ నగర్ కాలనీ భవాని నగర్ కాలనీలో నెలకొన్న పలు డ్రైనేజి మరియు రోడ్డు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశల వారిగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రోహిత్ స్థానిక కాలనీ అధ్యక్షుడు నెమలి రవి, సీతాల వీరస్వామి, నెమలి శ్రవణ్, చారి, సుధాకర్ రెడ్డి, కర్రె శంకర్, చంద్రకాంత్, శ్రీనివాస్ రెడ్డి నాయకులు చిగుళ్ల శ్రీనివాస్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, తిగుళ్ల శ్రీనివాస్, అల్లాడి కృష్ణయాదవ్, దయాకర్ రెడ్డి, జబ్బార్, నాగరం బాబు, ఉస్మాన్, బెల్లం బక్కయ్య, శ్రవణ్ రెడ్డి, గణేష్, శ్రీశైలం, శ్రీకాంత్, గణేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శ





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి 14**పెద్దపల్లి నియోజకవర్గం: పెద్దపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఉప్పు రాజు ఏ జి పి తండ్రి ఉప్పు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఉప్పు రాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన దాసరి మనోహర్ రెడ్డి, లక్ష్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, టీఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, స్వామి, ఫహీం, ముఖి, లవన్, మధు, సురేష్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఇండక్షన్ ప్రోగ్రాం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 14, ప్రజావాణి:**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం (ప్రారంభ పరిచయం) ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జై కిషన్ ఓజా గారు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ కళాశాలలో ఉన్న కోర్సులు, అధ్యాపకులను పరిచయం చేశారు. కళాశాలలో ఉన్న మౌలిక వసతులను ఉపయోగించుకొని విద్యార్థులు మంచి నడవడి, మంచి మార్కులతో జాతీయస్థాయి యూనివర్సిటీలలో సీట్లు సాధించాలని అందుకు తమ సహాయ, సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ సేవా పథకంలో (ఎన్ఎస్ఎస్) తమ పేర్లు నమోదు చేసుకొని కళాశాల నిర్వహించే క్యాంపులలో పాల్గొనాలని తెలియజేశారు. కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కార్నాటి కృష్ణ గారు కళాశాలలో గల వివిధ కోర్సులు, కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాలను పిపిటి ద్వారా వివరించారు. చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ గారు కళాశాల గ్రంథాలయం గొప్పతనాన్ని, స్కాలర్షిప్ అప్లై చేసుకునే విధానాన్ని వివరించారు. తదనంతరం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ సూపర్వైజర్లు మమత, వనిత కళాశాల విద్యార్థినులకు హెల్త్ హైజీనిక్ పైన అవగాహన కల్పించి విద్యార్థినిలకు గల అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ముకుందం, అమరనాథ్, ఫర్హానా, రజిత, దుర్గం కృష్ణ , శేఖర్, రామకృష్ణ బోధనేతర సిబ్బంది సుధాకర్, ముజాహిద్, దుర్గరాజు, రాజు సురేష్, తారమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంకెంత కాలం నిర్లక్ష్యం

- జిల్లా వచ్చింది గానీ అభివృద్ధి ఎక్కడ?
- కార్యాలయాల పెరుగుదలే ప్రగతా?
- ప్రజల సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?
- మహబూబాబాద్ను పాలనా కేంద్రంగా మాత్రమే చూస్తారా ? అభివృద్ధి జిల్లాగా తీర్చిదిద్దుతారా?




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 14(ప్రజా వాణి )** జిల్లా హోదా సాధించి సంవత్సరాలు గడుస్తున్నా, సామాన్య ప్రజల జీవితాల్లో ఆశించిన స్థాయి మార్పు ఎంత వచ్చింది? అనే ప్రశ్నకు పాలకులు, అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత కార్యాలయాలు పెరిగాయి, అధికారులు వచ్చారు, సమావేశాలు జరిగాయి, సమీక్షలు కొనసాగాయి. కానీ ప్రజలు మాత్రం ఇంకా అదే రోడ్లపై ప్రయాణిస్తున్నారు! సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అభివృద్ధి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. జిల్లా అంటే కేవలం కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, ఇతర ప్రభుత్వ భవనాలు మాత్రమే కాదు. జిల్లా అంటే ప్రజలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన రహదారులు, పారిశుధ్యం, ఉపాధి, విద్య, తాగునీరు, రవాణా, రైతుకు భరోసా, యువతకు అవకాశాలు. ఈ ప్రమాణాలపై మహబూబాబాద్ ను ఎక్కడ నిలబెట్టారు? అని పాలనా యంత్రాంగం ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ప్రకటనలు చాలు ఫలితాలు కావాలి

ప్రతి సమస్యపై సమావేశం ప్రతి శాఖపై సమీక్ష ప్రతి పనికి ఆదేశాలు కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మారకపోతే ఆ సమావేశాల వల్ల ప్రయోజనం ఏమిటి ఫైళ్లలో పురోగతి కనిపించి, ప్రజల జీవితాల్లో పురోగతి కనిపించకపోతే దానిని అభివృద్ధి అని ఎలా పిలవాలి? రోడ్డు పాడైతే వర్షాకాలంలోనే అధికారులు గుర్తించాలా? డ్రైనేజీ పొంగిపొర్లితేనే పారిశుధ్యం గుర్తుకు రావాలా? ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలు తలెత్తిన తర్వాతే తనిఖీలు చేయాలా? ఆక్రమణలు పూర్తయిన తర్వాతే సర్వేలు చేయాలా? సమస్య వచ్చిన తర్వాత స్పందించడం పాలన కాదు... సమస్య రాకముందే పరిష్కరించడం సమర్థ వంతమైన పాలన.

ప్రజల ఓపికను పరీక్షించొద్దు

మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఏమీ అడగలేని వారు కాదు?. వారి సమస్యలను ఎప్పటికీ సహిస్తూ ఉండే వారు అంతకంటే కాదు. ప్రజలు ప్రశ్నించకపోతే పాలన సక్రమంగా ఉందని అర్థం కాదు. కొన్నిసార్లు విసిగిపోయి మౌనం వహిస్తారు. ఆ మౌనాన్ని బలహీనతగా తీసుకోవడం పాలనా యంత్రాంగం చేసే అతిపెద్ద పొరపాటు. ప్రజల పన్నులతో జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. కార్యాలయాల్లో కూర్చొని నివేదికలు చదవడం కాదు... గ్రామాలకు వెళ్లి పరిస్థితులను చూడాలి. ప్రజలతో మాట్లాడాలి. సమస్యలను కళ్లారా పరిశీలించాలి. పరిష్కారానికి గడువు నిర్ణయించాలి. మహబూబాబాద్కు కావాల్సింది మరో సమీక్ష కాదు కార్యాచరణ జిల్లాలో ప్రధాన సమస్యలను గుర్తించి వాటికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఎక్కడ రోడ్లు కావాలి? ఎక్కడ డ్రైనేజీ సమస్య ఉంది? ఎక్కడ వైద్య సదుపాయాలు బలహీనంగా ఉన్నాయి? ఏ ప్రాంతాల్లో తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి? ఏ ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి? యువతకు ఉపాధి అవకాశాలు ఎందుకు రావడం లేదు? అనే అంశాలపై శాఖల వారీగా గడువు పెట్టాలి. పనులు ప్రారంభించామని చెప్పడం కాదు... పూర్తయ్యాయా లేదా? ప్రజలకు ఉపయోగ పడుతున్నాయా లేదా? అనేదే అసలు కొలమానం కావాలి. జిల్లా అభివృద్ధి ఫోటోలకు పరిమితం కాకూడదుశంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, సమావేశాలు, సమీక్షల ఫోటోలతో అభివృద్ధి జరగదు ఒక పని ప్రారంభించి నప్పుడు ఎంత ప్రచారం చేశారన్నది కాదు అది పూర్తి అయి ప్రజలకు ఎంత ఉపయోగపడిందన్నదే ముఖ్యం. మహబూబాబాద్ జిల్లా ఇక ఎదురు చూసే దశలో ఉండకూడదు. జిల్లా హోదాకు తగ్గ అభివృద్ధి కావాలి. సమస్యలను ఒకరి మీద ఒకరు నెట్టేసే సంస్కృతి పోవాలి. ప్రతి శాఖ బాధ్యత తీసుకోవాలి. నిర్లక్ష్యం చేసే వారిపై చర్యలు ఉండాలి.

ఇది వినతి కాదు జిల్లా ప్రజల తరఫున ప్రశ్న

మహబూబాబాద్ను నిజమైన అభివృద్ధి జిల్లాగా ఎప్పుడు తీర్చిదిద్దుతారు? ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు? సమీక్షల తర్వాత ఫలితాలు ఎక్కడ? జిల్లా హోదా వచ్చినంత మాత్రాన అభివృద్ధి జరిగిపోయిందని భావిస్తారా? ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాలనా యంత్రాంగం "ఏం చేశాం?" అనే ప్రశ్నకంటే "ఇంకేం చేయాలి?" అనే దిశగా ఆలోచించాలి. మహబూబాబాద్ కు మాటలు కాదు పనులు కావాలి. హామీలు కాదు ఫలితాలు కావాలి.

సమీక్షలు కాదు పరిష్కారాలు కావాలి.

ఇంకా ఎంతకాలం?

జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు,ఇప్పుడు పాలకుల సమాధానం కావాలి?

# కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణకు చర్యలు

● సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం ఎం ఎల్ ఎ బండారి లక్ష్మా రెడ్డి హామీ





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణకు చర్యలు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణ, ప్రయాణికులు మరియు స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు, చలాన్ల పేరుతో వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి సమస్యలను వివరించి సమస్యను మీరు ప్రత్యక్షంగా చూసి పరిష్కారం చేయవలసిందిగా కోరగ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నేడు స్వయంగా కుషాయిగూడ బస్ స్టాప్ వద్దకు విచ్చేసి పరిస్థితిని పరిశీలించారు. బస్ స్టాప్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులు, బస్సులు నిలిచే ప్రాంతంలో ఏర్పడుతున్న సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల ప్రజలు, ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. అలాగే, ట్రాఫిక్ చలాన్ల పేరుతో స్థానిక వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులను కూడా ఎమ్మెల్యే కి వివరించారు. ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అసోసియేషన్ తరఫున ఎమ్మెల్యే ని కోరడం జరిగింది సమస్యలను పూర్తిగా విన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కుషాయిగూడ ప్రజలు స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సంబంధిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, బస్ స్టాప్ సక్రమంగా కొనసాగడంతో పాటు ట్రాఫిక్ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని బండారి లక్ష్మారెడ్డి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ స్థానికుల సమస్యలను స్వయంగా పరిశీలించి, వెంటనే స్పందించి పరిష్కారం కోసం హామీ ఇచ్చిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక ముఖ్యులు, నాయకులు, పెద్దలు, వ్యాపారులు మరియు స్థానిక ప్రజలుపాల్గొన్నారు

# ఉత్పత్తిదారుల నుంచి వినియోగదారులకు నేరుగా వస్త్రాలు, ఆభరణాలు

● 210 షాపులతో ఉప్పల్లో పి ఎచ్ టి మార్కెట్ ఆగస్టు 16న ఘన ప్రారంభోత్సవం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉత్పత్తిదారులు, ముఖ్యంగా చేనేత వస్త్ర రంగానికి చెందిన తయారీదారులు, తమ ఉత్పత్తులను వినియోగదారులకు నేరుగా అందించాలనే లక్ష్యంతో ఉప్పల్లో పి ఎచ్ టి పేరుతో 210 షాపులతో కూడిన ప్రత్యేక షాపింగ్ మాల్ను ఏర్పాటు చేసినట్లు మేనేజింగ్ పార్టనర్స్ గద్దం వెంకటేష్, గుజ్జ సత్యం, వనం నరసింహ, గోపిక కృష్ణ తెలిపారు పి ఎచ్ టి గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మేనేజింగ్ పార్టనర్స్ గద్దం వెంకటేష్, గుజ్జ సత్యం, మాట్లాడుతూ, మధ్యవర్తుల వ్యవస్థను తగ్గించి, ఉత్పత్తిదారుల నుంచే నేరుగా వినియోగదారులకు వస్త్రాలు అందుబాటులోకి తీసుకురావడం తమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఉప్పల్ బస్టాండ్ ఎదురుగా, ఉప్పల్ మెయిన్ రోడ్లో ఏర్పాటు చేసిన పి ఎచ్ టి లో 210 ప్రత్యేక షాపులు ఉండనున్నాయని వారు తెలిపారు. ఒకే ప్రాంగణంలో వివిధ రకాల వస్త్రాలు, చేనేత ఉత్పత్తులు, మహిళలు, పురుషులు, చిన్నారులకు సంబంధించిన వస్త్రాలు, ఫ్యాషన్ మరియు జ్యువెలరీ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా మాల్ను రూపొందించినట్లు చెప్పారు చేనేత, వస్త్ర రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ప్రధాన లక్ష్యాల్లో ఒకటి చేనేత వస్త్ర ఉత్పత్తిదారులకు ఒక ప్రత్యేక మార్కెట్ వేదికను కల్పించడం అని మేనేజింగ్ పార్టనర్స్ పేర్కొన్నారు. ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు చేరవేయడం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులకు ఒకే చోట విస్తృతమైన ఎంపికలు లభించేలా పి ఎచ్ టి మార్కెట్ ను తీర్చిదిద్దామని, కుటుంబ సమేతంగా షాపింగ్ చేసుకునే విధంగా మాల్ను అభివృద్ధి చేసినట్లు వివరించారు.

వస్త్రాల నుంచి జ్యువెలరీ వరకు

పి ఎచ్ టి మార్కెట్ లో పట్టు, ఫ్యాన్సీ, కాటన్ చీరలు, హ్యాండ్లూమ్స్, ఖాదీ, షూటింగ్స్ ఐ షర్టింగ్స్, ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, హౌజరీ, టైలరింగ్, మ్యాచింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాన్సీ జ్యువెలరీ, బంగారు ఆభరణాలు, హోమ్ ఫర్నిషింగ్, హ్యాండీక్రాఫ్ట్స్ తదితర విభాగాలకు సంబంధించిన షాపులు ఉండనున్నాయని తెలిపారు. శ్రీలీల చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమం ఆగస్టు 16, ఆదివారం ఉదయం 10:30 గంటలకు జరగనుందని, ప్రముఖ సినీ నటి శ్రీలీల ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారని మేనేజింగ్ పార్టనర్స్ తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు, వ్యాపారవేత్తలు, వస్త్ర రంగానికి చెందిన ప్రతినిధులు, వినియోగదారులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఉప్పల్లో కొత్త షాపింగ్ గమ్యస్థానం

వేగంగా అభివృద్ధి చెందుతున్న ఉప్పల్ ప్రాంతంలో 210 షాపులతో కూడిన ప్రత్యేక వస్త్ర, జ్యువెలరీ షాపింగ్ గమ్యస్థానంగా పి ఎచ్ టి మార్కెట్ ను అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక వినియోగదారులతో పాటు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కస్టమర్లకు కూడా విస్తృతమైన షాపింగ్ అవకాశాలను అందించాలన్నది తమ లక్ష్యమని మేనేజింగ్ పార్టనర్స్ తెలిపారు. ఉత్పత్తిదారుల నుంచి నేరుగా వినియోగదారు లకు నాణ్యత, నమ్మకం, సరసమైన ధర అనే భావనతో పి ఎచ్ టి ను ముందుకు తీసుకెళ్తున్నామని వారు పేర్కొన్నారు.

# కుషాయిగూడ లో ఎర్ర పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయ కార్యక్రమం

● పాల్గొన్న ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఎర్ర పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ నాగార్జున నగర్ కాలనీ రోడ్ నెం.6లోని శ్రీ ఎర్ర పోచమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరడం జరిగింది. దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ఘన స్వాగతం పలికి, ఆలయ అభివృద్ధి భక్తులకు అవసరమైన సౌకర్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఆక్రమణలపై అధికారుల ఉక్కుపాదం

- కెఎల్ఆర్ ఫేజ్--2లో అక్రమ రేకుల షెడ్ల కూల్చివేత
- ఏసీపీ భాస్కర్, టీపీఎస్ సాయి తేజ ఆధ్వర్యంలో చర్యలు

**మేడ్చల్ ఆగస్టు 14 (ప్రజా వాణి):-** మేడ్చల్‌లో రహదారి ఆక్రమణలకు అధికారులు చెక్ పెట్టారు. కెఎల్ఆర్ వెంచర్ ఫేజ్--2లో 60 అడుగుల రహదారి స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ రేకుల షెడ్లను అధికారులు కూల్చివేశారు. దీంతో రహదారి స్థలాన్ని ఆక్రమణల నుంచి అధికారులు విముక్తి చేశారు.ఏసీపీ భాస్కర్, టీపీఎస్ సాయి తేజ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఈ కూల్చివేత చర్యలు చేపట్టారు. ప్రజల రాకపోకలకు, భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలకు కేటాయించిన రహదారి స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణించారు.

రోడ్డు స్థలం ఆక్రమిస్తే చర్యలు తప్పవు




వెంచర్లలో రహదారుల కోసం కేటాయించిన స్థలాలను కొందరు వ్యక్తులు ఆక్రమించి షెడ్లు, ఇతర నిర్మాణాలు చేపడుతున్నారని అధికారులు తెలిపారు. ఇలాంటి నిర్మాణాల వల్ల భవిష్యత్‌లో రహదారుల విస్తరణకు ఆటంకాలు ఏర్పడటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

అక్రమ నిర్మాణదారులకు హెచ్చరిక

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, ప్రజా రహదారులను ఆక్రమించడం చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం




చేశారు. ఇకపై కూడా ఇలాంటి ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలను గుర్తించి నిబంధనల ప్రకారం కూల్చివేత చర్యలు చేపడతామని హెచ్చరించారు.కెఎల్ఆర్ ఫేజ్--2లో చేపట్టిన ఈ చర్యలతో అక్రమ నిర్మాణదారుల్లో ఆందోళన మొదలైంది. రహదారులు, ప్రజా స్థలాలను కాపాడేందుకు అధికారులు ఇదే తరహాలో నిరంతర చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎస్టీపీపీ నుంచి ముగ్గురు ఉత్తమ ఉద్యోగుల ఎంపిక



M. RAJKUMAR, Sr. Asst. | L. BALA SUBRAMANYAM, Sr. Asst. | A. KIRAN KUMAR, Ward Asst.

**జైపూర్, ఆగస్టు 14,ప్రజావాణి:** 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (STPP) నుంచి ముగ్గురు ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు పవర్ ప్లాంట్ కమ్యూనికేషన్ సెల్ ఒక ప్రకటనలో తెలిపింది.ఇందులో భాగంగా సీనియర్ అసిస్టెంట్ మెరుగు రాజ్ కుమార్‌ను 'ఉత్తమ సింగరేణియన్' గా ఎంపిక చేశారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరగబోయే సెంట్రల్ ఫంక్షన్‌లో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (C&MD) డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి చేతుల మీదుగా ఆయన సన్మానం అందుకోనున్నారు. అలాగే ఎస్టీపీపీ పరిధిలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీనియర్ అసిస్టెంట్ లక్కోజు బాలసుబ్రహ్మణ్యం, వార్డ్ అసిస్టెంట్ అడ్డూరి కిరణ్ కుమార్‌లను 'ఉత్తమ ఉద్యోగులు'గా ఘనంగా సన్మానించనున్నారు.ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ED) సిహెచ్. చిరంజీవి, జనరల్ మేనేజర్లు (+వీ) ఎం. నరసింహారావు, కే. సూర్యనారాయణ రాజులతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# పిఆర్టి యు మండల అధ్యక్షులుగా భాస్కర్ రెడ్డి.. ఇనుగుర్తిలో యుటిఎఫ్ నుంచి పిఆర్టియులో చేరిక

**ప్రజావాణి,ఇనుగుర్తి:**పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘం (పిఆర్టియు) ఇనుగుర్తి మండల నూతన అధ్యక్షులుగా సూరం భాస్కర్ రెడ్డి ఎన్నికయ్యారు. మండల కేంద్రం ఇనుగుర్తిలో శుక్రవారం జరిగిన పి ఆర్ టి యు సమావేశానికి జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి ప్రభృతులు హాజరయ్యారు. ఈ మేరకు 2026-28 సంవత్సరాలకు నూతన కార్యవర్గాన్ని సతీష్ రెడ్డి ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా బి.వీరన్న, కార్యవర్గ సభ్యులుగా బి.రాములు,రాజేష్ కుమార్,ఎల్ స్వాతి,ఎస్ స్వప్న,పి ఉత్తేజ్ లు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు.ఎన్నికల పరిశీలకులుగా నెల్లికుదురు మండల అధ్యక్షులు యుగేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో కేసముద్రం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి, మహబూబాబాద్ మండల అధ్యక్షులు రాంజీ నాయక్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమ్మ యాకయ్య, అసోసియేట్ అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, గత కార్యవర్గం ప్రతినిధులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ నుంచి పిఆర్టియులో చేరిక..

పిఆర్టియు జిల్లా అధ్యక్షులు మిరియాల సతీష్ రెడ్డి సమక్షంలో




ఇనుగుర్తి మండల యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి జి శేఖర్ పిటిఆర్టియులో చిరగా జిల్లా అధ్యక్షులు సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ 1974లో మహబూబాబాద్ జిల్లా ముద్దుబిడ్డ సామల యాదగిరి నేతృత్వంలో ఆవిర్భవించిన పి ఆర్ టి యు ఎన్నో పోరాటాలు చేస్తూ అంచలంచెలుగా ఎదిగిందన్నారు.సమస్యలసాధనే ఎజెండాగా ఉపాధ్యాయుల శ్రేయస్సుకై పోరాడుతున్న తరుణంలో సోదర యుటిఎఫ్ సంఘం బాధ్యులు పిఆర్టియు వైపు ఆకర్షితులై సంఘంలో సభ్యత్వం తీసుకోవడం సంతోషదాయకమన్నారు.



# విధుల్లో చేరిన ప్రభుత్వ జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ

- మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథని ఆసుపత్రికి మరో సర్జన్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 14, ప్రజావాణి:** మంథని ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా నూతన నియామకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ఈరోజు జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ గారు విధుల్లో చేరారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంథని పట్టణ మరియు పరిసర మండలల ప్రజలందరూ తరచుగా వచ్చే శస్త్రచికిత్స వ్యాధులు అపెండిసైటిస్, పిత్తాశయం లో రాళ్లు,పిత్తాశయం వాపు,ఇంగ్వైనల్ హెర్నియా / గజ్జల్లో హెర్నియా,బొడ్డు హెర్నియా,పొట్ట గోడ / ఇన్సిషనల్ హెర్నియా,పైల్స్ / మొలలు,ఫిషర్ / మలద్వారం చీలిక,ఫిస్టులా / భగందరం,మలద్వారం చుట్టూ చీము గడ్డ,పైలోనైడల్ సైనస్ హైడ్రోసీల్,రొమ్ములో గడ్డలు,రొమ్ములో చీము గడ్డ,లైపోమా / కొవ్వు గడ్డ,సెబేషియస్ సిస్ట్ / చర్మం కింద గడ్డ,శరీరంలో చీము గడ్డలు / అబ్సెస్,డయాబెటిక్ ఫుట్ పుండ్లు,పేగుల అడ్డంకి,పేగుకు రంధ్రం పడటం / పెరిటోనైటిస్ సంబంధించిన శాస్త్ర చికిత్సలను (లాప్రోస్కోపిక్ సర్జరీలను),మన మంథని ఏరియా ఆసుపత్రిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఏమైన సమస్యలు ఉన్నచో సూపరిండెంట్ నీ సంప్రదించగలరు. సెల్ నెంబర్ 9885808589.

# ఉక్కు హామీకీ తుప్పు పట్టిందా

- స్టీల్ ప్లాంట్ కు కేంద్రం మంగళం
- విభజన హామీ తుంగలో యువత ఆశలు ఆవిరి
- బయ్యారం ఉక్కు-తెలంగాణ హక్కు

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 14(ప్రజా వాణి)** మహబూబాబాద్ జిల్లా,బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు విషయంలో విభజన చట్టంలో స్పష్టంగా ఉన్న స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.మండల పరిధిలోని చర్లపల్లి సమీపంలోని పెద్దగుట్ట తో పాటు రామచంద్రాపురం, మొట్ల తిమ్మాపురం అటవీ ప్రాంతంలో 60 ప్లస్ శాతం కలిగిన ఇనుప ఖనిజ నిక్షేపాలు అపారంగా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి అవకాశాల తోపాటు ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుంది. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవసరమైన బొగ్గు,నీరు, డోలమైట్, విద్యుత్ వంటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 13వ షెడ్యూల్డ్ లో తెలంగాణ రాష్ట్రంలోని బయ్యారం మండలంలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా సేయిల్ ఆధ్వర్యంలో 36 వేల కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో




మాదిరిగా ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెప్పినారు, కానీ సంవత్సరాలు గడుస్తున్న ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలో ఒక అడుగు ముందుకు సాగలేదు. బయ్యారం మండలంలో 51 హెక్టార్ల పరిధిలోని అపారం ముడి ఖనిజ నిక్షేపాలున్నట్లు మైనింగ్ అధికారులు నిర్ధారించారు. ఏటా నాలుగు లక్షల టన్నుల ఖనిజాన్ని మైనింగ్ చేసిన 22 ఏళ్లకు సరిపడ ఖనిజాలు ఉన్నాయని, దేశంలో లబ్యం అవుతున్న ముడీ ఇనుప ఖనిజంలో 11% నిలువలు ఉన్నాయని 60%నాణ్యత కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. అంతేకాక ఖమ్మం కరీంనగర్ వరంగల్ ఉమ్మడి జిల్లాల పరిధిలోని నేలకొండపల్లి కారేపల్లి భీమదేవరపల్లి గార్ల



గూడూరు ములుగు మండలాల్లో దాదాపు రూ 100 కోట్ల టన్నుల మేర ఇనుప ఖనిచ నిక్షేపాలు ఉన్నట్లు వెల్లడించారు. అయినా బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ పై కేంద్రం సర్వేలు సమీక్షలతోనే సంవత్సరాలుగా నాన్చుతుంది. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సుముఖంగా లేమని బిజెపి సర్కారు తేల్చి చెప్పి యువత ఆశలకు గండి కొట్టింది. ఖనిజ నిక్షేపాలు పుష్కలంగా ఉన్న నిర్మాణం సాధ్యం కాదని కరాఖండిగా తేల్చి చెప్పి తెలంగాణపై వివక్షను ప్రదర్శించింది. ఇప్పటికైనా బయ్యారం ఉక్కు బిక్ష కాదు హక్కుగా భావించి ఉక్కు పరిశ్రమ డిమాండ్ నెరవేర్చాలని ప్రజలు నిరుద్యోగులు యువతీ యువకులు ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

# 9వ వార్డులో కోతుల నివారణ చర్యలు

- మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని నియోజక వర్గం, ఆగస్టు 14, ప్రజావాణి:**మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో కోతులను పట్టించడం జరిగింది.పట్టుకున్న కోతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాటికి ఆహారం అందజేశారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారుపాక రవి కిరణ్,లోకే రాధాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కేవీ పాఠశాల విద్యార్థులకు ఇంస్టరైజ్ ఇన్స్పైర్ అవార్డుల ప్రధానం...

- అవార్డులను అందజేసిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.

**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** హైదరాబాద్ యాదగిరి టోల్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రతిభా వంతులైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో భువనగిరి కెవి పాఠశాలలో ఇంస్టరైజ్ ఇన్స్పైర్ అవార్డులు 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎస్పీ అక్షాన్ష్ కి పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా భువనగిరి , బీబీనగర్ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇంస్టరైజ్ ఇన్స్పైర్ అవార్డులను అందజేశారు. విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి,వారిని మరింత ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్స హించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.అవార్డుల ప్రదానోత్సవం అనంతరం విద్యార్థులు తమ ప్రతిభ , సృజ నాత్మకత , సాంస్కృతిక నైపుణ్యాలను చాటుతూ వివిధ సాంస్కృతిక కార్య క్రమాలను ప్రదర్శించారు. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనలు కార్యక్రమానికి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యా ర్థుల



సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించిన ఎస్పీ విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక , క్రీడా ఇతర సహపాఠ్య కార్య క్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని ఎస్పీ సూచించారు.విద్యార్థు లను అభినందించడంతో పాటు , విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు కార్యక్రమ నిర్వాహకులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ప్రభాకర్ రెడ్డి , భువనగిరి పట్టణ సీఐ రమేష్ ,ట్రాఫిక్ సీఐ మధుసుధన్ , ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది,కెవి పాఠశాల యాజమాన్యం, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఎస్పి పాఠశాల ప్రాంగణంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి , విద్యార్థులకు







అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మౌలిక వసతులను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి పరిశీలించారు.పాఠశాల అధికారు లతో మాట్లాడి విద్యార్థుల విద్యా,సమగ్ర అభివృద్ధికి అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమం ద్వారా విద్యా ప్రతిభను గుర్తించడంతో పాటు ,విద్యార్థుల్లో దాగి ఉన్న సాంస్కృతిక ప్రతిభ ను ప్రోత్సహించి , యువత ను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు ఒక చక్కని వేదికగా నిలిచింది.

# విద్యార్థుల సంక్షేమానికి దాతల సహకారం అవసరం

- ప్రభుత్వంతో పాటు ప్రజల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి
- నాగరాజుపల్లి పాఠశాలలో విద్యార్థులకు షూస్ పంపిణీ




**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 14:** విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి గ్రామస్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని సర్పంచ్ ముక్కెర లింగం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో దాతలు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు.నాగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు దాత దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డి అందజేసిన బూట్లు(షూస్) పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగుల వీరారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ ముక్కెర లింగం, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బండి రవళి ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు షూస్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కెర లింగం మాట్లాడుతూ.. విద్యార్థులకు అందించే ప్రతి సహాయం వారి చదువుపై సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా గ్రామస్థులు, దాతలు సహకరించాలని కోరారు. చిన్న వయసులోనే విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించడం వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు పాఠశాల పట్ల ఆసక్తిని పెంచుతుందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బండి రవళి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం అందిస్తున్న దాతల సేవలను అభినందించారు.విద్యార్థులకు షూస్ అందించిన దాత దుబ్బుడు శ్రీకాంత్ రెడ్డిను ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందించారు. విద్యార్థుల సంక్షేమం కోసం భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనుముల వీరేశం, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు సందేబోయిన శ్రీనివాస్, చెరువు శ్రీనివాస్, నాయకులు అనిల్, భరత్, శివ, విద్యార్థులు, తల్లిదండ్రులు మహేందర్, రమేశ్, మమత, శిరీష, రాధికతో పాటు గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# బాధితులకు మాజీ ఎంపీ కవిత పరామర్శ..



ప్రజావాణి,ఇనుగుర్తి:మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యులు, మాజీ పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ బైరు భద్రయ్యను మాజీ ఎంపీ మాలోతు కవిత పరామర్శించారు. ఇటీవల భద్రయ్యకు తొంటి ఎముక శస్త్ర చికిత్స కావడంతో విశ్రాంతి తీసుకుంటున్నాడు. సమాచారం తెలుసుకున్న కవిత భద్రయ్య స్వగృహానికి చేరుకొని ఆయన ఆరోగ్యం పై ఆరా తీశారు. ఆరోగ్యం కుదుటపడేంతవరకు రెస్ట్ తీసుకుని సరైన సమయంలో మెడిసిన్ వేసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు పోలోజు పూర్ణాచారి కుమారుడు ఇటీవల అనారోగ్యానికి గురై కన్నుమూసిన పోలోజు శ్రావణ్ కుటుంబాన్ని మాజీ ఎంపీ పరామర్శించారు. శ్రావణ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు.చిన్న వయసులోనే శ్రావణ్ చనిపోవడం బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. శ్రావణ సోదరుడు చందు తోపాటు కుటుంబ సభ్యులకు ధైర్య వచనాలు చెప్పారు. మాజీ ఎంపీ వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దెల సుధాకర్ గౌడ్,చెడుపాక యాకూబ్, వార్డు సభ్యులు బైరు వినయ్ గౌడ్,చెడుపాక సురేష్,బైరు చిన్న బాలయ్య, భూక్య బాలాజీ నాయక్,బాలు నాయక్,బైరు శ్రీనివాస్ గౌడ్, ప్రసాద్ గౌడ్,బొబ్బల ముత్తయ్య,ఏలేటి మంగారెడ్డి,భూక్య లచ్చు నాయక్, మద్దెల యాకయ్య,బత్తం యాదగిరి తదితరులు ఉన్నారు.

# కోదాడలో ఘనంగా బొల్లం మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు..

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..





కోదాడ, ఆగస్టు 14/ ప్రజావాణి కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్.వి పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయుమ్,షేక్ కరిముల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం తపించే మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసి వారిలో ఆనందాన్ని నింపడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీమ నరేష్ బాబు, బత్తుల ఉపేందర్, తాజుద్దీన్, సంపేట ఉపేందర్, బి.ఆర్.ఎస్.వి పట్టణ ఉపాధ్యక్షులు ఆసిఫ్, సతీష్, కార్యదర్శులు నవీన్, వితేష్, కాపర్తి మణికంఠ, భగవాన్ నాయక్, శ్రీకాంత్, గంధం సైదులు, అశోక్, మీరా, సాయి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు







ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి: ఆగస్టు 14 పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాల నూతన విద్యార్థుల స్వాగతోత్సవ వేడుకలు రంగంపల్లిలోని గోల్డెన్ తులిప్ ఫంక్షన్ హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రతి మార్కు ఎంతో విలువైనదని, ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు.గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి మాట్లాడుతూ విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు అలసటకు తావులేకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ముఖ్యంగా నృత్య ప్రదర్శనలు, వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభను చూసి అతిథులు, అధ్యాపకులు అభినందించారు.

# జయమ్మ మృతి పట్ల ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సంతాపం



సిద్దిపేట, ఆగస్టు 14 (ప్రజావాణి): సిద్దిపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి తల్లి జయమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శుక్రవారం మచ్చ వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జయమ్మ మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మచ్చ వేణుగోపాల్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జయమ్మ మృతి కుటుంబ సభ్యులకు, బంధువులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆపద సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి,వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.జయమ్మ కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ సానుభూతి వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ కమిషనర్ బక్కి వెంకటయ్య కూడా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సంతాపాన్ని తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా పుట్ట లక్ష్మణ్ ఎన్నిక



మేడిపల్లి ఆగస్టు 14( మన ప్రజావాణి) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని బారాబంకి జిల్లాలో అత్యంత ఘనంగా నిర్వహించిన ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ వేడుకల అనంతరం నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ కు చెందిన ప్రముఖ విద్యార్థి నాయకుడు పుట్ట లక్ష్మణ్ ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి.. నిరంతర పోరాటాల ప్రస్థానం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్‌కు చెందిన పుట్ట లక్ష్మణ్ విద్యా రంగంలో పేద, మధ్యతరగతి విద్యార్థుల హక్కుల సాధనకై సుదీర్ఘకాలంగా పోరాడు తున్నారు.ఇంటర్ మొదటి సంవత్సరంలోనే ఏఐఎస్ఎఫ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై విద్యార్థి ఉద్యమంలో అడుగుపెట్టారు మొదటగా ఘట్కేసర్ మండల అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించారు.తన నాయకత్వ పటిమతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా,ఆ తర్వాత జిల్లాల విభజన అనంతరం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసి విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాడారు.2022 సంవత్సరం కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు.2026 ఫిబ్రవరి 18-20 నిజామాబాద్ జిల్లాలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో విద్యార్థి లోకం ఆయనపై ఉన్న నమ్మకంతో రెండవ సారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.2026 ఆగష్టు 12-13 ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం బారాబంకిలో 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకల వేదికగా జరిగిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఆయనను జాతీయ ఉపాధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది.

"ఉమ్మడి విద్యారంగ పరిరక్షణే ధ్యేయం" పుట్ట లక్ష్మణ్

నాపై నమ్మకంతో జాతీయ నాయకత్వం అప్పగించిన ఈ బాధ్యతను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తాను.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి, ప్రైవేటీకరణ,కాషాయీకరణ విధానాలకు వ్యతిరే కంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తాం.విద్యార్థి వేధింపులు,ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఎప్పుడూ ముందువరసలో ఉంటుందని తెలియ జేసారు.పుట్ట లక్ష్మణ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, ప్రజాస్వా మ్యవాదులు,విద్యార్థి సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ కెమెరాలు..మహిళా సంఘం భవన ప్రారంభోత్సవం....

- ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య.






ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం రామలింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు , మహిళా సంఘం భవనాన్ని విప్ బీర్ల అయిలయ్య శు క్ర వారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు అసాంఘిక కార్య కలాపాలకు అడ్డు కట్ట వేయవచ్చని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ద్వారా వివరాలను గుర్తించడం, బాధ్యులను గుర్తించడం లో పోలీసులకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ప్రజలు కూడా మరింత భద్రతా భావంతో ఉండేందుకు సీసీ కెమెరాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.అదేవిధంగా మహిళా సంఘం భవనం గ్రామం లోని మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలుశ, స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలు, మహిళల ఆర్థిక సాధి కారతకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుకు నేందుకు ఈ భవనం ఉపయోగ పడుతుందన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ స్వయం ఉపాధి అవకాశాల ను అంది పుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలను మహి ళలు సద్వినియోగంచేసు కోవాలని బీర్ల అయిలయ్య సూచించారు. గ్రామాల్లో మహిళల భాగస్వామ్యం తో అభివృద్ధి కార్య క్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.గ్రామాల సమగ్ర అభి వృద్ధి , ప్రజల భద్రత , మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని , అందులో భాగంగానే వివిధ నిధులతో అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తున్నామని విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మలరామారం మండల పార్టీ అధ్యక్షులు చీర సత్యనారాయణ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు , మహిళా సంఘాల లీడర్లు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడులు

- రైతులకు లాభదాయకమైన పంటగా ఆయిల్‌పామ్ సాగు
- 2,100 మొక్కల పంపిణీ.. మండలానికి 10 వేల మొక్కలు తెప్పించిన ఎమ్మెల్యే హరీశ్‌రావు చొరవ



ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 14:ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించడంతో పాటు దీర్ఘకాలికంగా మంచి ఆదాయం పొందవచ్చని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. నంగునూరు మండలంలోని రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు శుక్రవారం నర్మెట, అప్పలాయచెరువు, కోనాయిపల్లి, గట్లమల్యాల గ్రామాలకు చెందిన రైతులకు ఆయిల్‌ఫెడ్ అధికారులతో కలిసి 2,100 ఆయిల్‌పామ్ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగు విధానం,మొక్కల సంరక్షణ, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై వ్యవసాయ, ఆయిల్‌ఫెడ్ అధికారుల సూచనలు పాటించాలని రైతులకు సూచించారు. రంగనాయకసాగర్ నర్సరీలో ప్రస్తుతం ఆయిల్‌పామ్ మొక్కలు అందుబాటులో లేకపోవడంతో రైతులకు ఇబ్బంది కలగకుండా సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చొరవ తీసుకున్నారని తెలిపారు. ఆయన సహకారంతో వనపర్తిలోని గోద్రెజ్ నర్సరీ నుంచి నంగునూరు మండలానికి మొత్తం 10 వేల ఆయిల్‌పామ్ మొక్కలను తెప్పించినట్లు వెల్లడించారు. దశలవారీ గా ఆయా గ్రామాల్లోని అర్హులైన రైతులకు మొక్కలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.మండలంలోని మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగుపై ఆసక్తి చూపాలని,తమ భూములకు అనుకూలతను పరిశీలించుకుని ఉద్యానవన, ఆయిల్‌ఫెడ్ అధికారుల సలహాలతో సాగు చేపట్టాలని కోరారు. ఆయిల్‌పామ్ మొక్కలను నాటిన అనంతరం వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే భవిష్యత్‌లో మంచి ఫలితాలు సాధించవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ అధికారులు, సంబంధిత సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ కాలనీలో కొత్త డ్రైనేజీలు నిర్మించాలి





హసన్‌పర్తి, 66వ డివిజన్:హసన్‌పర్తి 66వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు పలు ప్రాంతాల్లో నిలిచిపోతోంది. దీంతో దుర్వాసన, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కాలనీలో ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ప్రజల అవసరాలకు సరిపోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. పలుచోట్ల డ్రైనేజీ కాలువలు పూడుకుపోయి, మురుగునీరు సక్రమంగా ప్రవహించక రోడ్లపైకి వస్తోందని తెలిపారు. వర్షాలు కురిసినప్పుడు పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, చిన్నారులు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఏళ్లుగా డ్రైనేజీ సమస్యను ఎదుర్కొంటున్నామని, తాత్కాలికంగా కాలువలు శుభ్రం చేయడం కంటే కొత్త డ్రైనేజీ కాలువలను నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. కాలనీలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి, నాణ్యమైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.అలాగే ప్రస్తుతం ఉన్న కాలువల్లో పేరుకుపోయిన చెత్త, మట్టి, పిచ్చిమొక్కలను తొలగించి మురుగునీరు సజావుగా వెళ్లేలా తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్య సమస్యల కారణంగా ప్రజల ఆరోగ్యానికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించాలని కోరుతున్నారు.ఈ సందర్భంగా సందల సాంబయ్య, బిగుల్లా సుమన్, ఎర్ర రాజు, ఇమ్మడి కరుణాకర్ మాట్లాడుతూ.. 66వ డివిజన్‌లోని అంబేద్కర్ కాలనీ ప్రజల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని కోరారు. కాలనీని స్వయంగా పరిశీలించి, కొత్త డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కొత్త డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి చర్యలు చేపట్టి అంబేద్కర్ కాలనీకి శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# మాదిగలు చైతన్యం కావాలి-- మన ఓటు మనదే.



మన ప్రజావాణి. మంథని ని ప్రతినిధి. ఈరోజు మంథని బి ఎస్ బ్యాంకెట్ హాల్లో మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా మాదిగ మహాశక్తి కోరు కమిటీసభ్యులు ఆసంపెల్లి శ్రీనివాస్ హాజరై అతను మాట్లాడుతూ మాదిగలు అనేక రంగాలుగా వెనుకబడి ఉన్నామని మాదిగలు చైతన్యం కావాలని మన ఓటు మనదే అని నినాదంతో ముందుకు రావాలని రాజకీయ అవకాశాలు మాదిగలకు ఇవ్వని పార్టీలను ఓ దగొ ట్టే దిశగా మాదిగలు నడవాలని మాదిగల ఎక్కువ శాతం ఉన్నాం మనకు ఒక్కటి కావాలి మన బలాన్ని మనకోసం వాడుకోవాలి ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని మీకు అండగా నేనుంటానని అన్నారు రాబోవు ఎలక్షన్స్ లో గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ రాక మాదిగల ఓటు మాదిగలే వేసుకునే విధంగా మాదిగ సమాజాన్ని మేలుకొనుపాలని లక్ష్యం పెట్టుకోవాలని మంథనిలో తొందరలో మాదిగ అలై బలై కార్యక్రమం పెడదామని దానికి మాదిగలు సహకరించి మన బలాన్ని తెలుపాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల గట్టయ్య కన్నూరిబాబు మంతెన లక్ష్మణ్ వేల్పుల పోషం బూడిద తిరుపతి కాజీపేట సాంబయ్య దేవల్ల విజయ్ కొయ్యల రాజమల్లు కర్ణ కృష్ణ మంథని లింగయ్య శ్రీకాంత్ రమేష్ బాణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టు 15.. స్వాతంత్య్ర స్ఫూర్తికి ప్రతీక

- నేడు దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు
- త్యాగధనుల స్మరణతో జాతీయ జెండాకు వందనం







**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 13, ప్రజావాణి:**దేశ చరిత్రలో ఆగస్టు 15కు ప్రత్యేక స్థానం ఉంది. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్య్రం పొందిన 1947 ఆగస్టు 15ను పురస్కరించుకుని ప్రతి ఏటా స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 2026లో దేశం 80వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకోనుంది. దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్య్ర సమరయోధులకు నివాళు లర్పించనున్నారు.

పోరాటాల ఫలితంగా స్వేచ్ఛ

భారత స్వాతంత్య్రం ఒక్కరోజులో సాధించిన విజయం కాదు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు సాగిన ప్రజా ఉద్యమాలు, ఆందోళనలు, త్యాగాలు, జైలు జీవితం, ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించింది. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్ తదితరులతో పాటు అనేక మంది తెలిసిన, తెలియని సమరయోధులు స్వాతంత్య్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారు.

వారి త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నాం. అందుకే స్వాతంత్య్ర దినోత్సవం కేవలం పండుగ కాదు.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకునే పవిత్ర సందర్భం.

త్రివర్ణ పతాకానికి ప్రత్యేక గౌరవం

స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది. భారత త్రివర్ణ పతాకాన్ని 1947 జూలై 22న రాజ్యాంగ సభ ప్రస్తుత రూపంలో ఆమోదించింది. కాషాయం ధైర్యం, త్యాగానికి, తెలుపు శాంతి, సత్యానికి, ఆకుపచ్చ సస్యశ్యామలత, అభివృద్ధికి ప్రతీకలుగా భావిస్తారు. మధ్యలోని అశోక చక్రంలో 24 ఆకులు ఉంటాయి.జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక కావడంతో దాని పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం చూపాలి. జెండా ప్రదర్శనకు సంబంధించి ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధనలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత.

పాఠశాలల్లో దేశభక్తి సందడి

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జెండా ఆవిష్కరణ, జాతీయ గీతాలాపన, దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్రీడా పోటీలు వంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తారు. విద్యార్థులకు స్వాతంత్య్ర పోరాట చరిత్ర, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలు, దేశ ఐక్యత, సామాజిక సమానత్వం గురించి అవగాహన కల్పించేందుకు ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయి.

స్వేచ్ఛతో పాటు బాధ్యత

స్వాతంత్య్రం అంటే కేవలం పరాయి పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించడమూ స్వాతంత్య్ర స్ఫూర్తిలో భాగమే. అవినీతికి దూరంగా ఉండటం, పర్యావరణాన్ని కాపాడటం, ప్రజా ఆస్తులను సంరక్షించడం, ఓటు హక్కును బాధ్యతగా వినియోగించడం, రాజ్యాంగ విలువలను గౌరవించడం, ఇతరుల హక్కులను కాపాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యం.

అభివృద్ధి వైపు భారత్

స్వాతంత్య్రం అనంతరం భారత్ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, సాంకేతికత, అంతరిక్ష పరిశోధన, మౌలిక వసతులు, డిజిటల్ రంగాల్లో దేశం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోంది. అదే సమయంలో పేదరిక నిర్మూలన, ఉపాధి, విద్య, ఆరోగ్యం, సామాజిక సమానత్వం వంటి అంశాల్లో మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది.2047లో స్వాతంత్య్రానికి వందేళ్లు పూర్తయ్యే నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది.

యువతదే కీలక పాత్ర

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. నైపుణ్యాలను పెంపొందించుకోవడం, విద్యలో రాణించడం, శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆవిష్కరణలు చేయడం, సమాజ సేవలో భాగస్వాములు కావడం ద్వారా యువత దేశ ప్రగతికి దోహదపడాలి. స్వాతంత్య్ర సమరయోధులు కలలుగన్న సమానత్వం, న్యాయం, ఐక్యతతో కూడిన భారతదేశ నిర్మాణంలో యువత ముందుండాల్సిన అవసరం ఉంది.

ఘనంగా 80వ స్వాతంత్య్ర వేడుకలు

ఈ ఏడాది ఆగస్టు 15న దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. జాతీయ జెండా రెపరెపలాడే వేళ స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి భారతీయుడు దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధికి పునరంకితం కావాలి. స్వేచ్ఛను సాధించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి.

"దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను గుర్తుంచుకుంటూ.. దేశ ప్రగతిలో మన వంతు పాత్ర పోషిద్దాం. జైహింద్.. జై భారత్!"

# ఘనంగా ఆర్మూర్ నూతన చేనేత పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**ఆర్మూర్ టౌన్, ఆగస్టు 14 (మన సమగ్ర ప్రజావాణి):**ఆర్మూర్ పట్టణంలోని శుక్రవారం రోజున10.30 గంటలకు చేనేత పాలకవర్గం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా చెన్న రవికుమార్, ఉపాధ్యక్షుడిగా బెనికి గంగా మోహన్, కార్యదర్శిగా కొంగి రాము, కోశాధికారిగా చిట్ల శ్యామసుందర్ ప్రమాణ స్వీకారం చేశారు. డైరెక్టర్లుగా అవధూత అరుంధతి, రేగుల కవిత, గురుడు రామచందర్, వంగ ఆనంద్ కృష్ణ, మాటేటి ప్రవీణ్ కుమార్ తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఆఫీసర్ రవీందర్ చేతుల మీదుగా నూతన పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ గంగాధర్, డిజైనర్ మాటేటి సత్యనారాయణ, సేల్స్‌మెన్ గంగ మోహన్ విఠల్ తదితరులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు చేనేత రంగం అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# గుండారం పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, దుస్తుల పంపిణీ

- 47 మంది విద్యార్థులకు బూట్ల పంపిణీ చేసి
- దాతృత్వాన్ని చాటుకున్న ఎలుక దేవయ్య



**బెజ్జంకి, ఆగస్టు 14 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుండారం ప్రాథమిక పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నూతనంగా చేరిన 47 మంది విద్యార్థులకు ఎలుక దేవయ్య రూ.10 వేల విలువైన బూట్లను అందజేశారు. అలాగే విద్యార్థులకు దుస్తులు, బ్యాడ్జీలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు రంగనాథ్, బెజ్జంకి మండల విద్యాధికారిణి మహతి లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బూట్లు అందించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల కోసం సేవాభావంతో ముందుకొచ్చిన ఎలుక దేవయ్యను అభినందించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుండటంతో విద్యార్థుల అడ్మిషన్లు పెరుగుతున్నాయని, అందుకు గుండారం ప్రాథమిక పాఠశాలే నిదర్శనమని తెలిపారు. విద్యార్థులకు బ్యాడ్జీలు అందించిన ఎలుక శ్రీశైలంను, పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న యువతను మండల విద్యాధికారిణి మహతి లక్ష్మి అభినందించారు.ఈ కార్యక్రమంలో గుండారం గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రమోద్, శిరీష, హరీష, వార్డు సభ్యులు రోల లక్ష్మి, మాజీ ఎంపీటీసీ ఎలుక లత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ సర్వే తో ప్రభుత్వ భూముల పరిరక్షణ

- ప్రభుత్వ ఆబాది పట్టాదార్ భూముల సర్వేలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగష్టు 14(ప్రజా వాణి)** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రీసర్వేలో భాగంగా ప్రభుత్వ,ఆబాది , పట్టాదార్ భూముల సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు.శుక్రవారం జిల్లాలోని దంతాలపల్లి మండలం,కాల్వపల్లి గ్రామాల్లో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వే పనులను స్వయంగా మండల సర్వేయర్ శ్రీ నిత్య తో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్లి తనిఖీ చేసి,పలు సూచనలు చేశారు.జిల్లాలో 77 గ్రామాల సర్వేకు గెజిట్ ప్రతిపాదన వచ్చిందని,అందులో భాగంగా దశలవారీగా సర్వే కొనసాగుతుందని తెలిపారు.మొదటి దశలో 11 గ్రామాలలో సర్వే ప్రారంభమైందని,ఆబాది, ప్రభుత్వ భూముల, పట్టేదారు భూములను ముందస్తు సమాచారంతో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో పనులు పూర్తి చేయాలని రెవెన్యూ, సర్వే అధికారులను ఆదేశించారు.సరిహద్దు వివాదాలు తలెత్తకుండా సర్వే నిర్వహించే సమయంలో సంబంధిత భూయజమానులు పట్టాదార్లు,పొరుగు భూముల యజమానుల సమక్షంలోనే కొలతలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లోని ఆబాది స్థలాలు, ప్రభుత్వ భూములను ఖచ్చితమైన కొలతలతో రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు.సర్వే పనులను వేగవంతం చేసేందుకు ఖచ్చితమైన సరిహద్దులను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ రీసర్వే యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ప్రజలు, రైతులు సర్వే బృందాలకు సహకరించి తమ భూములకు సంబంధించిన సరైన వివరాలను అందించాలి" అని కోరారు.అనంతరం మరిపెడ మండలంలోని దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంక్వస్ నేషనల్ క్వాలిటీ అసెస్మెంట్ ఎన్ హెచ్ ఎం సెంట్రల్ టీం వర్చువల్ అసెస్మెంట్లో భాగంగా పెద్ద ముప్పారం ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ను తనిఖీ నిర్వహించినారు.వ్యాధిగ్రస్తుల ఆరోగ్య సేవలు రికార్డులను పరిశీలించి, ఆరోగ్య సేవలు మెరుగుపరచడానికి రక్త నమోనా సేకరణ పరీక్షలను, బయో మెడికల్ వేస్టేజ్ వ్యాధి గ్రస్తులు వాడిన సూదులు,చీముతో కూడిన దూది,బ్యాండేజ్ లు, టీకాలు వేసిన ఇంజక్షన్లను వ్యర్థాలను సేకరించడమును, వ్యాధిగ్రస్తులకు సరియైన రీతిలో ఆరోగ్య సేవలు మందులు, చికిత్స అందుతున్నాయా అని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిశుభ్రత లను ఎన్ హెచ్ ఎం సెంట్రల్ టీం వర్చువల్ గా పరిశీలించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,డాక్టర్ కవిత, ఎన్ హెచ్ ఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి నీలోహన, క్వాలిటీ మేనేజర్ సురేష్, ల్యాండ్ సర్వేయర్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు,ఆర్డీవో గణేష్, తాహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీడీవో సక్రియ, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యంగా పనిచేస్తా.

- గ్రామ సర్పంచ్. ఎర్రవె ల్లి కృష్ణవేణి నరేష్ రావు.



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామంలో ఈరోజు గ్రామసభలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు ఈ గ్రామ సభకు ముఖ్య అతిథిగా మంథని ఎమ్మార్వో అరిపుద్దీన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ మేనేజ్మెంట్ కోసం స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామస్తులు సహకరించగలరని కోరారు చేయూత పింఛన్ల కోసం అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు గతంలో దరఖాస్తు చేసుకున్న వారి పత్రాలను పరిశీలించడానికి ఎమ్మార్వో రావడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిపిఓ పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజలు పాల్గొన్నారు

# ఆర్టిస్టీ -- బ్రాండెడ్ జువెలరీ షో

- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్‌లో ప్రత్యేక ప్రదర్శన





**శేరిలింగంపల్లి,ఆగస్ట 14(మన సమగ్ర ప్రజావాణి):-**మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జువెలరీ షోను నిర్వహిస్తోంది.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారు ఆభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తోంది.అత్యాధునిక కళానైపుణ్యంతో రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేకమైన కలెక్షన్‌తో ఆకట్టుకోనున్నాయి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారైన వారి అనుభవం, కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తూ,ఈ షోకు "ఆర్ట్ ఇన్ ఎవ్రీ జెవెల్ "అనే ప్రత్యేకతను కల్పిస్తోంది.ఈ ఆర్టిస్ట్రీ షోను ముఖ్య అతిథులు సీరియల్ యాక్టర్ శోభా శెట్టి,వినియోగదారులు,శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండెడ్ సమాహారం "మైన్" ధృవీకరించిన వజ్రాభరణాలు,వివాహం మరియు పార్టీ సందర్భాల కోసం "ఎరా"అనెస్ట్ వజ్రాలతో కూడిన వివిధ శ్రేణి,"ప్రిఫెక్ట్" జాతిరత్నాభరణాల సముదాయం,"ఎలిత్" హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు,"జోయల్"ఆధునిక డిజైన్లతో తీర్చిదిద్దిన ఆభరణాలు,"డైమన్" భారతీయ ఫ్యాషన్ సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు,అలాగే చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రత్యేక ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో 14 ఆగస్టు నుండి 24 ఆగస్టు 2026 వరకు నిర్వహించబడుతుంది.మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లోని ఈ బ్రాండెడ్ కలెక్షన్ తమ వినియోగదారులకు 12 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టిక,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,ప్రతి బంగారు ఆభరణాన్ని తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై ఉన్నత్య తరుగుదల,వజ్రాభరణాల మార్పిడిపై 100 శాతం విలువ,మూడు శాతం బి.ఏ.ఎస్. హాల్‌మార్క్‌తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హ్ యు ఐ డి)బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన వజ్రాలు మరియు జివా ధృవీకరించిన వజ్రాభరణాలు వంటి ప్రత్యేక హామీలను అందిస్తోంది.అదనంగా,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను కూడా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోంది.

# వృద్ధాప్య బీడీ కార్మికులకు పింఛన్లకు అవకాశం కల్పించాలి

- అర్హులైన కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఎంపీడీవోకు సర్పంచుల వినతి



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 14:** నంగునూరు మండలం లోని అన్ని గ్రామాల సర్పంచులు ఏకమై వృద్ధాప్య బీడీ కార్మికులకు పింఛన్లు పొందేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతూ ఎంపీడీవో ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా బీడీలు చుడుతూ కుటుంబాలను పోషించుకున్న అనేక మంది కార్మికులు ప్రస్తుతం వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సర్పంచులు ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగించిన కార్మికులు తమ జీవితంలో ఎక్కువ భాగాన్ని బీడీలు చుట్టడంలోనే గడిపారని తెలిపారు. వయసు పైబడటంతో ప్రస్తుతం పనులు చేసుకునే పరిస్థితి లేకపోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో వివిధ కారణాలతో పింఛన్‌కు దరఖాస్తు చేసుకోలేకపోయిన అర్హులైన వృద్ధ బీడీ కార్మికులకు మరోసారి అవకాశం కల్పించాలని కోరారు.గ్రామాల్లో అర్హత కలిగిన బీడీ కార్మికులను గుర్తించి, వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వ పింఛన్ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధాప్యంలో ఉన్న బీడీ కార్మికులకు పింఛన్ అందితే మందులు, నిత్యావసర ఖర్చులకు కొంతమేర ఉపశమనం లభిస్తుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్ సదుపాయానికి దూరం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన బీడీ కార్మికుల వివరాలను సేకరించి, ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం దరఖాస్తులు స్వీకరించేందుకు అవకాశం కల్పించాలని సర్పంచులు కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వృద్ధ బీడీ కార్మికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్‌ను కోరారు.

# బిఆర్ఎస్ నాయకునికి మాజీ ఎంపీ పరామర్శ..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్యను మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత పరామర్శించారు.ఇటీవల చంద్రయ్య గుండె సంబంధిత అనారోగ్యానికి గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న సమాచారాన్ని కవిత తెలుసుకొని శుక్రవారం ఆయన స్వగృహానికి వచ్చి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. సమయానుకూలంగా మెడిసిన్ వాడుతూ,పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యం కుదుటపడేంతవరకు మానసికపరమైన ఆలోచనలు పెట్టుకోవద్దని,ప్రశాంతంగా ఉండాలన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కవిత వెంట చీన్య తండ సర్పంచి హరిచంద్,దీకొండ వెంకన్న,దార్ల రామూర్తి, గండు నాగన్న గౌడ్,బాలాజీ నాయక్,పప్పుల వెంకన్న (108)వేముల శ్రీను, చెడుపాక యాకూబ్,ఉమ్మగాని మల్లయ్య,దార్ల భాస్కర్,రహీం పాషా,గడ్డం శ్రీకాంత్, బేతమల్ల మనోజ్,పెండ్లి మహేందర్ మధు,అశోక్,క్రాంతి, సందీప్ తదితరులు ఉన్నారు.

## అర్హులైన పెన్షన్ దారులను గుర్తించాలి.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 14.** అర్హులైన పెన్షన్ దారులను గుర్తించాలి అని రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సర్పంచ్లకు, గ్రామ కార్యదర్శులకు చేయూత పెన్షన్ విధివిధానాలను తెలియపరిచారు. ఇందులో వితంతులు ఒంటరి మహిళలు కుటుంబ సహాయం లేని వారు బీడీ, చేనేత, గీత కార్మికులకు 40% అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారు అర్హులని తెలిపారు. అలాగే ఎయిడ్స్ ఫైల్ ఏరియా డయాలసిస్ బాధితులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు 150000 లోపు ఉన్నవారు అర్హులని తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని బ్యాంక్ అకౌంట్కు ఆధార్ లింక్ తప్పనిసరి అని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ గ్రామపంచాయతీ, మీసేవ కేంద్రాల్లో అలాగే ప్రజాపాలన వేదిక ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. అవసరమైన పత్రాలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదయ సర్టిఫికెట్ ,బ్యాంకు పాస్ బుక్, ఫోటో ఆయా గ్రామపంచాయతీల్లో దరఖాస్తు ఫారంతో అప్పగించాలని సూచించారు. అలాగే 16వ ఆర్థిక సంఘం నిధులపై కూడా సమీక్ష నిర్వహించారు. 16వ ఆర్థిక సంఘం నిధులు వాటి వాడకం గురించి ఆమె గ్రామ కార్యదర్శులకు సర్పంచ్లకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సౌమ్య, సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్, జంగిలి పోచాలు, గుమ్మడి శ్రీనివాస్, షీలారపు మల్లయ్య, కార్యదర్శులు బచ్చల ప్రసాద్, అమీనా భాను, జంజర్ల అమల, రాము, సూది రెడ్డి ప్రవళిక, అల్లి రామ్మోహన్, గుమ్మడి సదయ్య, సాయి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి నిత్యవసర సరుకులు అందజేత



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 14.** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుప్రసిద్ధ ఆది వరహాస్వామి ఆలయానికి అన్నదానం కొరకు జూలపల్లి చెందిన గుండా శ్రీనివాస్ నిత్యవసర సరుకులను అందజేశారు. మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్ తన కుమారుడికి ఉద్యోగం వచ్చి.. మొదటి వేతనం తీసుకున్న సందర్భంగా..ఆదివరాహ స్వామి దేవస్థానానికి నిత్యావసర బియ్యం, పప్పు దినుసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఇవో కాంతారెడ్డి, డైరెక్టర్లు తీగల రాజయ్య గౌడ్, చాట్ల రాయమల్లు, కొంతం శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్లో ఘనంగా బోనాల జాతర..



**ప్రజావాణి, ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి లో ఆదివారం బోనాల జాతర నిర్వహించనున్న దృష్ట్యా స్థానిక వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ లో ముందస్తుగా విద్యార్థినీ విద్యార్థులచే శుక్రవారం ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. పోతరాజుల వేషధారణ, శివశక్తుల పూనకాలు డప్పు చప్పుళ్ల హోరులో బాలబాలికలు బోనాలను ఎత్తుకొని కన్నుల పండువలా జాతరను ఘనంగా జరుపుకున్నారు. దీంతో భక్తి భావం ఉట్టిపడుతూ పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ కట్టయ్య బాలబాలికలకు బోనాల పండుగ ప్రాశస్త్యంపై కూలంకషంగా వివరించారు. ముత్యాలమ్మ, మారెమ్మ, పెద్దమ్మ, మైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ తదితర దేవతల చరిత్రలను వివరించారు. బోనం పాత్రలను పసుపు కుంకుమలతో అలంకరించి వేపాకులు ధరింప చేయడం నైవేద్యం వండడం బోనం సమర్పించడం వర్షాకాలంలో ఎందుకు చేస్తారో అందులోని పరమార్థం గొప్ప తనం పట్ల సవివరమైన అవగాహన కల్పించారు. దీంతో పిల్లల్లో ఆసక్తితో కూడిన సృజనాత్మకత వెల్లి విరిసింది. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునిలు శిరీష ,అప్సర షాహిని, శ్రీలత, స్రవంతి విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కూలు యూనిఫామ్ వితరణ

- ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్
- యువకుడు మహమ్మద్ రియాజ్ చేయుత సహాయం



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)** కరీంనగర్. జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ చేయుతజమ్మికుంట కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్ లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ముగ్గురికి మడిపల్లి గ్రామ యువకుడు మహమ్మద్ రియాజ్ శుక్రవారం మూడు వేల రూపాయల విలువ చేసే స్కూల్ యూనిఫామ్ కొనివ్వటం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో నిరుపేదలకు సహాయం చేయాలని భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలువాలని కోరుతూ రియాజ్ ను అభినందించారు

## విశేష సామాజిక సేవలు



- సాదుల నరేందర్‌కు 'బెస్ట్ ఫోటోగ్రాఫర్' అవార్డు

**ప్రజావాణి, నంగునూరు, ఆగస్టు 14:** ఫోటోగ్రఫీ వృత్తితో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో విశేషంగా సేవలందిస్తున్న నంగునూరుకు చెందిన ఫోటోగ్రఫీ వృత్తి నిపుణుడు సాదుల నరేందర్ కు ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ ఫోటోగ్రాఫర్' అవార్డు లభించింది. సోషల్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ రంగంలో కొనసాగుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న వృత్తి నిపుణుల సేవలను పరిశీలించిన అనంతరం అర్హులైన వారిని అవార్డులకు ఎంపిక చేశారు. హైదరాబాద్ కోఠిలోని సరస్వతి పరిషత్లో నిర్వహించిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డా. కోప్పుల విజయ్ కుమార్ చేతుల మీదుగా సాదుల నరేందర్‌కు 'బెస్ట్ ఫోటోగ్రాఫర్' అవార్డుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఫోటోగ్రఫీ వృత్తిలో కొనసాగుతూనే సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తూ, సమాజంలోని వివిధ వర్గాలకు సేవలందిస్తున్న సాదుల నరేందర్ కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేసినట్లు కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న సాదుల నరేందర్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన సోషల్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఫోటోగ్రఫీ రంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొంటానని తెలిపారు.

# సింగరేణి లాభాలు.. ఆర్థిక లావాదేవీలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- కార్మిక సంఘం సీఐటీయూ డిమాండ్.
- సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యానికి స్వస్తి పలకాలి.



**రామగిరి, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 14** సింగరేణి సంస్థ ఆర్థిక పరిస్థితి, గత ఏడాది వచ్చిన లాభాలు, సంస్థ అభివృద్ధి పేరుతో కేటాయించిన నిధులు, జరిగిన ఆర్థిక లావాదేవీలపై యాజమాన్యం పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం రామగుండం అర్జీ టు ఏరియాలోని వకీల్‌పల్లి గనిలో కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణి సంస్థ కార్మికుల చెమటతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థ అని, దాని ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో సంస్థకు లాభాల్లో వాటా వచ్చిన సమయంలో సింగరేణి అభివృద్ధి కోసం దాదాపు 6000 కోట్ల రూపాయలు వినియోగిస్తామని పక్కన పెట్టిన నిధుల పరిస్థితి ఏమిటో కార్మికులకు, ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సీఐటీయూ గా డిమాండ్ చేశారు. ఆ నిధులు ఎక్కడ ఉన్నాయి..? ఎలా వినియోగించారు...? ఎంత మిగిలి ఉంది..? అనే విషయాలను బహిర్గతం చేయాలని కోరారు. సింగరేణి ఆర్థికంగా బలంగా ఉంటేనే కార్మికుల భద్రతకు అవసరమైన రక్షణ పరికరాలు, నాణ్యమైన పనిముట్లు, ఆధునిక మరియు నాణ్యమైన మిషనరీని సమకూర్చడం సాధ్యమవుతుందని తెలిపారు. నాణ్యత లేని పరికరాలు, పాత మిషనరీలతో కార్మికుల ప్రాణాలను ప్రమాదం లోకి నెట్టకుండా, భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సంస్థ అభివృద్ధి పేరుతో తీసుకునే ప్రతి నిర్ణయం కార్మికుల భద్రత, ఉద్యోగ భద్రత, హక్కులకు అనుకూలంగా ఉండాలని అన్నారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే రాజకీయ జోక్యానికి స్వస్తి పలికి, సంస్థ ఆర్థిక వ్యవహారాలను పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడం, కార్మికుల హక్కులను పరిరక్షించడం కోసం భవిష్యత్తులో నిర్వహించే నిరసనలు, పోరాట కార్యక్రమాల్లో కార్మికులందరూ ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బానోత్ వినయ్, ఫిట్ సెక్రటరీ తిరుపతి, ఆర్గనైజర్ సెక్రెటరీ సంపత్, వైస్ ప్రెసిడెంట్ మంద భూమయ్య, నర్ర సాంబా రావు, శ్రవణ్, రాములు జగదీశ్, వినయ్ రాజ్ తో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్రాల్లో దేశభక్తి.. విద్యార్థుల సృజనాత్మకతకు వేదిక

- యునిక్ ది స్కూల్‌లో ముత్తూట్ గోల్డ్ లోన్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ





**మేడ్చల్ ఆగస్టు 14:-** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు విద్యార్థుల్లో దేశభక్తి భావాలను, సృజనాత్మకతను పెంపొందించేలా ఎల్లంపేట మున్సిపాలిటీలోని డబిల్ పూర్ యూనిక్ ది పాఠశాలలో మేడ్చల్ ముత్తూట్ గోల్డ్ లోన్స్ ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీ నిర్వహించారు. ఖఖ+ నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిబింబించే వివిధ అంశాలపై విద్యార్థులు అందంగా చిత్రాలు గీశారు. చిన్నారుల సృజనాత్మక ఆలోచనలు, రంగుల వినియోగం, దేశభక్తిని ప్రతిబింబించే చిత్రాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పోటీ సందర్భంగా విద్యార్థుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. తరగతుల వారీగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను ముత్తూట్ గోల్డ్ లోన్స్ ప్రతినిధులు అందజేశారు. విజేతలను అభినందిస్తూ విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మక కార్యక్రమాల్లోనూ పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్యాం సుందర్ ముత్తూట్ గోల్డ్ లోన్స్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో కళాత్మక నైపుణ్యాలను వెలికితీయడంతో పాటు దేశభక్తి భావాలను పెంపొందించేందుకు దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ. కార్యక్రమంలో ముత్తూట్ గోల్డ్ లోన్స్ బ్రాంచ్ మేనేజర్ మమత, సెకండ్ బ్రాంచ్ మేనేజర్ కీర్తి, సీనియర్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ మహేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పలికేది కమ్యూనిస్టులే

- కూనంనేని సాంబశివరావు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 14(ప్రజా వాణి)** అన్ని వ్యవస్థలను కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చోరీ చేస్తుందని, నీట్ పరీక్ష లీక్ చేసి విద్యార్థుల జీవితం చోరీ చేసిందని, రామాలయంలో భక్తుల డబ్బులు చోరీ చేసి రామునికే ద్రోహం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మండి పడ్డారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6న ప్రారంభమైన సిపిఐ జనచైతన్య ప్రచార యాత్ర శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో ముగింపు సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మోడీ పాలనలో ప్రభుత్వ సంస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇక మోడీ పాలనకు కమ్యూనిస్టులే చరమగీతం పాడుతారని అన్నారు. ఇక బిజెపి రోజులు లెక్క పెట్టుకోవాలని వారు పోయేది శంకరగిరి మాన్యాలకే అన్నారు. మొన్న రైతులు, నిన్న విద్యార్థులే నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పారని రానున్న కాలంలో కమ్యూనిస్టులు నరేంద్ర మోడీకి బుద్ధి చెప్తారని ఇక ఓటమి తథ్యం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన సవ్యంగా చేయాలని ప్రజలకు అన్యాయం చేస్తే ఒకవైపు మద్దతిస్తూనే మరోవైపు పోరాడుతామని ప్రజలకు ఎవరు అన్యాయం చేసిన సిపిఐ ఊరుకోదని తస్మాత్ జాగ్రత్త అన్నారు. సెప్టెంబరు 01న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, బిజెపి పాలన అంతం కాక తప్పదని తెలిపారు. ఈ ముగింపు సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, సహాయ కార్యదర్శులు బి.అజయ్ సారధి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న, తండా సందీప్, వార్డు కౌన్సిలర్ నర్రా సంధ్యా శ్రావణ్, చొప్పరి శేఖర్, బైస స్వామి, మాలోత్ రవీందర్‌తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్‌కు కేజీకేఎస్ మండల కమిటీ ఘన సన్మానం!







**కేసముద్రం, ఆగస్టు 14:ప్రజావాణి.** రాజకీయాలు అంటే కేవలం అధికార పీఠాలు కాదని, అది జనహితానికి దొరికిన ఒక అద్భుతమైన అవకాశమని నిరూపించారు చిలువేరు సమ్మయ్య గౌడ్. గత కొంతకాలంగా ఎలాంటి అర్భాటాలు లేకుండా, నిశబ్దంగా నిరుపేదల ఇళ్లల్లో వెలుగులు నింపుతూ ప్రజాసేవలో ముందుంటున్న సమ్మయ్య గౌడ్‌ను కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి వరించింది. ఆయన నియామకం పట్ల స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేజీకేఎస్ మండల కమిటీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పదవులు చూసి సేవ చేయడం కాదు.. చేసే సేవను చూసే పదవులు వెతుక్కుంటూ వస్తాయనడానికి సమ్మయ్య గౌడ్ నియామకమే నిదర్శనమని సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కేజీకేఎస్ కమిటీ సభ్యులు కొనియాడారు. నిరుపేదలకు, కష్టాల్లో ఉన్నవారికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటున్న వ్యక్తికి పార్టీ బాధ్యతలు అప్పగించడం శుభపరిణామన్నారు. సమ్మయ్య గౌడ్ నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత సంస్థాగతంగా బలోపేతం అవుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన దూసుకుపోతారని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజలకు మరింత విస్తృతంగా సేవ చేయాలని ఆకాంక్షించారు.

తరలివచ్చిన సొసైటీల సైన్యం!

ఈ అభినందన సభలో కేజీకేఎస్ మండల అధ్యక్షులు బబ్బూరి ఉప్పలయ్య, మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, కేజీకేఎస్ సొసైటీ అధ్యక్షులు మేడి ఉపేందర్ ప్రత్యేకంగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు వివిధ గ్రామాల సొసైటీల వారధులైన మల్లయ్య (ఇనుగుర్తి), చింతనూరి వెంకన్న (దానసరి), శంకరయ్య (ఉప్పరపల్లి), ప్రభాకర్ గౌడ్ (కాట్రపల్లి), జర్నలిస్టు యాకన్న (అప్పనపల్లి), ప్రభాకర్ గౌడ్ (వెంకటగిరి), వీరభద్ర గౌడ్ (రంగాపురం), ఉప్పరపల్లి సొసైటీ సెకండ్ ప్రెసిడెంట్ తాండ వెంకన్న, జోగు రాములు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన సారథికి సంఘీభావం ప్రకటించారు.

## జర్నలిస్టు సాత్పుతే శ్రీనివాస్ కు సన్మానం




**ఆర్మూర్ టౌన్, ఆగస్టు14(మన సమగ్ర ప్రజావాణి):** ఆర్మూర్ పట్టణంలోని సీనియర్ జర్నలిస్ట్, రెండుసార్లు ఉత్తమ విలేఖరిగా ఎంపికైన సాత్ పుతే శ్రీనివాస్ ను బివిఎం రాష్ట్ర అధ్యక్షుడు బట్టు శ్రీధర్, సిద్ధార్థ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ నవీన్ యాదవ్, టెలికం శాఖ మాజీ డైరెక్టర్ షాహిద్, యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దాల నాగరాజు ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఆర్మూర్ లోని కొత్త బస్టాండ్ వెనుక గల సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల నుంచి జర్నలిజంలో రాణిస్తూ అనేక అక్రమాలు, భూకబ్జాలు, అవినీతిపై కలంతో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చరన్నారు. గన్ను కన్నా పెన్ను గొప్పదని నిరూపించారన్నారు. ఆక్రమణలో నున్న కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేలా వార్త కథనాలు రాశారన్నారు. అంతేకాకుండా ప్రజల సమస్యలపై కలంతో గలమెత్తి అధికారుల దృష్టికి తెచ్చి సమస్యలు పరిష్కారం అయ్యేలా చేసినందుకు అభినందించారు. రాబోయే రోజుల్లో సైతం విద్యార్థి, యువజన, రైతాంగం, పేద ప్రజల సమస్యలు, అవినీతి, అక్రమాలపై తన కలంతో చక్కటి వార్తలు రాయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు జవహర్ సింగ్, బీఆర్ఎస్ చేపూర్ గ్రామ యువజన అధ్యక్షుడు రవి కిరణ్, బిఆర్ ఎస్ నాయకుడు రాజేష్ పాల్గొన్నారు.

# యాదాద్రి దేవస్థాన ధర్మ కర్తల మండలి రెండవ సమావేశం...

- పలు అంశాలపై సుదీర్ఘ చర్చ.
- మొత్తం 26 అంశాలను ఆమోదించిన మండలి.
- 5 టేబుల్ అజెండా అంశాలకు ఆమోద ముద్ర వేసిన మండలి సభ్యులు.






**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదగిరిగుట్ట దేవస్థానం (వైటిడి) ధర్మకర్తల మండలి రెండవ సమావేశం ప్రెసిడెన్షియల్ సమావేశ మందిరము నందు నిర్వహించబడింది. ఈ సమావేశంలో ధర్మ కర్తల మండలి చైర్మన్, సభ్యులు పాల్గొన్నారు. మొత్తం 26 అంశాలను ఆమోదించారు. అదనంగా 5 టేబుల్ అజెండా అంశాలను కూడా ఆమోదించారు. సమా వేశంలో ఆమోదించిన ముఖ్యమైన నిర్ణయాలు... 1:- దీక్షాపరుల మండపం: భక్తుల సౌకర్యార్థం కొండపైన పుష్కరిణి వద్ద సుమారు రూ.43.12 కోట్ల వ్యయంతో దీక్షాపరుల మండపం నిర్మించేందుకు ఆమోదం తెలిపారు.

2:- నిత్య కళ్యాణ మండపం: బాలాలయం స్థలంలో సుమారు రూ.9.87 కోట్ల వ్యయంతో నిత్య కళ్యాణ మండపము, రాయిగిరి వద్ద ప్రస్తుత ఆర్చ్ స్థానం లో భారీ ఆర్చ్ ను సుమారు రూ.3.16 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ కళ్యాణ మండపాన్ని, భారీ ఆర్చ్ ను ధర్మకర్తల మండలి చైర్మన్ డా. ఎమ్. సత్య నారాయణ రెడ్డి స్వంత ఖర్చులతో నిర్మించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

3:- వేద పాఠశాల, విశ్వ విద్యాలయం, మోడల్ గోశాల దేవస్థానం పరిసర ప్రాంతంలో వేద పాఠశాల, విశ్వవిద్యాలయం, 40 ఎకరాలలో మోడల్ గోశాల ఏర్పాటు చేయ దానికి ఆమోదం తెలిపారు.

4:- అన్నప్రసాదం విస్తరణ: భక్తుల సౌకర్యార్థం అన్నప్రసాదం స్వీకరించే భక్తుల సంఖ్యను ప్రస్తుత 1,500 మంది నుండి 2,000 మందికి పెంచేందుకు, పరిశుభ్రత ప్రమాణాలతో అన్న ప్రసాదాలను తయారు చేయడానికి అవసరమైన పరికరాలను రూ.18 లక్షలతో టెండరు ద్వారా కొనుగోలు చేయడానికి ఆమోదించారు.

5:- సాంకేతిక మరియు ఆన్లైన్ సేవలు: ప్రముఖ దేవాలయాలలో అమలు లో ఉన్న విధానాలను అనుసరించి, ఈ దేవ స్థానంలో కూడా టీసీఎస్ సంస్థ సహకారంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆన్లైన్ సేవలు, ఆన్లైన్ టికెట్ వ్యవస్థ తదితర సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి ఆమోదించారు.

6:- విజన్-2047: విజన్- 2047 లక్ష్యాలకు అను గుణంగా దేవస్థానం అభి వృద్ధి పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టిందుకు వ్యూహ పత్రము తయారు చేయుటకు ఐఎస్బి వారిని నియమించుటకు ఆమోదమును తెలిపి యున్నారు.

7:- ప్రత్యేక సట్కమిటీలు, కమిటీలు: దేవస్థానంలో ఆర్థిక క్రమశిక్షణ, పనుల నాణ్యత, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత, దేవస్థాన ఆస్తుల సమర్థ వంతమైన నిర్వహణ కోసం ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రత్యేక సట కమిటీలు, కమిటీలను ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.

8:- దేవస్థానముపై పడు ఆర్థిక భారము తగ్గించు టకు దేవస్థాన భవన సముదాయములపై, పార్కింగ్ స్థలంలో 4 మెగా వాట్లతో సోలార్ గ్రిడ్ ఏర్పాటు చేయుటకు ఆమోదించినారు.

9:- ప్రధాన కూడళ్లలో రాతి విగ్రహాలు: దేవస్థానం పరిసర ప్రాంతంలోని ప్రధాన కూడళ్లలో గరుడాళ్వార్, యాద ఋషి, శ్రీ రామానుజులు, ప్రహ్లాదుడు, శ్రీ ఆంజనేయ స్వామి వారి రాతి విగ్రహాలను ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపియున్నారు.

10:- రెండవ కళ్యాణకట్ట: వయోవృద్ధులు, మహి ళలు, చిన్న పిల్లల సౌ కర్యార్థం కొండకింద దేవ స్థానం అద్దె గదుల సమీపంలో రెండవ కళ్యాణ కట్టను రూ.9 లక్షలతో నిర్మించేందుకు ఆమోదించారు. ఈ నిర్మాణాన్ని ధర్మకర్తల మండలి సభ్యులు గుండా మల్లయ్య స్వంత ఖర్చు లతో చేపట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.

11:- డోనార్ మరియు పిలిగ్రిమ్ ఎమినిటి సెంటర్లు: భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కొండపైన వేంచేపు మండపం పక్కన డోనార్ ఎమినిటి సెంటర్, అలాగే బస్టాండ్ ఉత్తర భాగంలో పిలిగ్రిమ్ ఎమి నిటి సెంటర్ ఏర్పాటు చేయడానికి ఆమోదించారు.

12:- ఎలక్ట్రానిక్ శంఖు చక్ర నామాల లైటింగ్: యాదగిరిగుట్ట పరిసర ప్రాంత ప్రజలకు, భక్తులకు స్పష్టంగా కనిపించే విధంగా గతంలో ఉన్న మాదిరిగా ఆలయ దక్షిణ భాగంలో ఎలక్ట్రానిక్ శంఖు చక్ర నామాలను లైటింగ్ ఏర్పాటు చేయ డానికి ఆమోదించారు. ఈ లైటింగ్ వ్యవస్థను ధర్మ కర్తల మండలి సభ్యులు కొణిదెల సురేఖ తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

13:- సోలార్ ఫెన్సింగ్: కొండపైన విష్ణు పుష్కరిణి ప్రాంతాన్ని కోతుల నుండి రక్షించేందుకు సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేయ డానికి ఆమోదించారు. ఈ సోలార్ ఫెన్సింగ్ను ధర్మ కర్తల మండలి సభ్యులు ఈశ్వరమ్మ యాదవ్ తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

14:- మెట్ల మార్గంలో షెడ్: భక్తుల సౌకర్యార్థం కొండ కింద నుండి కొండపైకి వచ్చే మెట్ల మార్గంలో దాతల సహకారంతో షెడ్ నిర్మాణం చేపట్టేందుకు సంబందించిన ఏం.ఓ.యు ను ఆమోదించారు.

15:-ప్రోటోకాల్ పరిధిలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన ప్రముఖులు వ్యక్తి గతంగా ఆలయాన్ని సందర్శించినప్పుడు మాత్రమే ప్రోటోకాల్ దర్శనం ఏర్పాటు చేయ బడుతుంది. ప్రముఖుల యొక్క సిఫారసు లేఖలు / ఫోన్ సందేశముల ఆధారంగా వాహనాలు కొండపైకి ప్రవేశానికి,దర్శనం పొందేందుకు నిర్దేశించిన టిక్కెట్లను పొందవలసియుంటుంది. ఈ విధానం అందరికీ సమానమైన అవకాశాన్ని కల్పించడంతో పాటు, దర్శన వ్యవస్థలో పార దర్శకత,క్రమశిక్షణ, నిబంధనలు అవసరమని బోర్డ్ భావించి తీర్మా నించనైనది. ఈ నిర్ణయాల ద్వారా యాదగిరిగుట్ట దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పారదర్శక మైన పరిపాలనను బలో పేతం చేయడం ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం భవిష్యత్ అవసరాలకు అను గుణంగా దేవస్థానాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా వైటిడి బోర్డు సభ్యులు నిర్ణయించడం జరిగింది

# ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం...

- జిల్లా ఉపాధి కల్పన ఆధికారి ఎన్. పద్మ.



**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దర ఖాస్తులు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ద్వారా ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన ఆధికారి ఎన్. పద్మ తెలిపారు. ఇజ్రాయెల్‌లో హోమ్ బేస్ కేర్‌గివర్‌కు భారీ డిమాండ్ ఉందని, ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని సూచించారు. అభ్యర్థుల వయోపరిమితి 25 నుంచి 45 సంవత్సరాలు, విద్యార్హత ఏఎస్ఎస్, పీఎస్, డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్, బీఎస్సీ నర్సింగ్ ఉన్నవారు అర్హులన్నారు. అభ్యర్థు లకు ఇంటర్మీడియట్ స్థాయి ఆంగ్ల భాష ప్రావీణ్యం ఉండాలని తెలిపారు. గుర్తింపు పొందిన భారతీయ అధికారి సంస్థ నుంచి నర్సింగ్‌లో డిప్లొమా, శిక్షణ సర్టిఫికేట్ ఉండాలని అన్నారు. రిజిస్ట్రేషన్ తర్వాత కోర్సు 2 సంవత్సరాల నర్సింగ్ అనుభవం తప్పనిసరి అన్నారు. జీతం నెలకు సుమారుగా రూ. 1,86,000, ప్రారంభ ఒప్పంద కాలం 2 సంవత్సరాలు ఉంటుందని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం, దరఖాస్తు ప్రక్రియ కోసం టామ్‌కామ్‌ను సంప్రదించవచ్చని లేదా ఫోన్ నంబర్ 0835524946కు సంప్రదించాలని సూచించారు. తమ దరఖాస్తులు tomcom-global@gmail.com కు పంపవచ్చునని జిల్లా ఉపాధి కల్పన అధికారి పద్మ అన్నారు.

# వృద్ధాప్య పెన్షన్లు బీడీ కార్మికుల పెన్షన్లను పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే మంజూరు చేయాలి

- వృద్ధాప్య బీడీ పెన్షన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలి
- నల్లగాష హరీష్ యాదవ్



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పెన్షన్లు బీడీ కార్మికుల పెన్షన్లను పెంచి అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే మంజూరు చేయాలని బీఆర్ఎస్ నాయకులు నల్లగాష హరీష్ యాదవ్ డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదలచేశారుఇటీవల ప్రభుత్వం కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు అవకాశం కల్పించినప్పటికీ మీ సేవ కేంద్రాల సైట్‌లో వృద్ధాప్య పెన్షన్ బీడీ కార్మికుల పెన్షన్ దరఖాస్తు లకు సంబంధించిన ఆప్షన్లు కనిపించడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారుదీంతో పెన్షన్ కోసం దరఖాస్తుచేసుకోవాలనుకుంటున్న వృద్ధులు బీడీ కార్మికులు అయోమయానికి గురవుతున్నారని తెలిపారుఅదేవిధంగా ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌లో కూడా వృద్ధాప్య మరియు బీడీ కార్మికుల పెన్షన్లకు సంబంధించిన స్పష్టమైన కాలమ్ లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం నిజంగా వీరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందా లేక మీ సేవ సైట్‌లో ఏదైనా సాంకేతిక సమస్య కారణంగా ఆప్షన్లు కనిపించడం లేదా అనే విషయాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారుఎన్నో ఏళ్లుగా బీడీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు, వయోభారంతో జీవనం సాగించేందుకు ఇబ్బందులు పడుతున్న వృద్ధులు పెన్షన్లపై ఆశలు పెట్టుకున్నారని అన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేయకుండా అర్హులైన ప్రతి వృద్ధుడు ప్రతి బీడీ కార్మికుడికి పెంచిన పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలనిడిమాండ్.చేశారుపెన్షన్ల దరఖాస్తులపై ఉన్న సందిగ్ధతను వెంటనే తొలగించి, మీ సేవ కేంద్రాల్లో సంబంధిత ఆప్షన్లను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పెంచిన పెన్షన్లను అర్హులైన వారికి తక్షణమే మంజూరు చేయాలని నల్లగాష హరీష్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు

# భిక్కనూర్ ఎంపీడీవోగా సవిత



**భిక్కనూర్, ఆగస్ట్ 14 ( ప్రజావాణి):** భిక్కనూర్ మండల అభివృద్ధి అధికారిగా సవిత శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా కొనసాగిన రాజ్‌కిరణ్‌రెడ్డి నుంచి ఆమె బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్య పరిష్కారం చేస్తానని ఆమె తెలిపారు.

# గిరిజన తండాల్లో కరెంటు కష్టాలు

- మఠంపల్లి మండలంలోని గిరిజన తండాలకు విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారింది...!
- తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలతో గిరిజన ప్రజలు నిత్యం ఇబ్బందులు.
- విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎంతసేపు ఉంటుందో? తెలియని దుస్థితి.
- ఎండుతున్న వరి పొలాలు.
- కరెంట్ కష్టాలకు పరిష్కారం చూపేది ఎవరు?
- సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్.



**హుజూర్నగర్ ఆగస్టు 14 (ప్రజావాణి)** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలంలోని భీమ్లా తండా, భోజ్య తండ, రామచంద్రపురం తండా, సుల్తాన్ పురం తండాలకు ఎన్సీఎల్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉన్నటువంటి 33/11 కెవి సబ్ స్టేషన్ నుండి వస్తున్న విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ అసిస్టెంట్ ఇంజనీరింగ్ (ఏఈ) కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరచూ ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాలతో గిరిజన ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో? ఎంతసేపు ఉంటుందో? తెలియని దుస్థితి నెలకొంది. గంటల తరబడి కరెంట్ పోతుండడంతో దోమలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్న గిరిజన ప్రజలు చిన్న పిల్లలు వర్షాకాలం సీజన్లో దోమల బెడద తీవ్రంగా ఉండటం వలన రాత్రి రెండు గంటలు పడిగాపులు కాస్తున్నారని సబ్ స్టేషన్కు ఫోన్ చేస్తే ఏఈ కి చెప్పండి అని అంటున్నారు. అసలే వర్షాలు లేక రైతులు బోర్లు బావుల కింద అర ఎకరం 10 కుంటల చొప్పున తిండి కొరకు వరి నాటు వేసుకుంటే విద్యుత్ లేక ఎండిపోతున్నాయి. గత ప్రభుత్వం 24 గంటలు కరెంట్ ఇస్తే ప్రజల ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకొని రైతులకు కనీసం ఆరు గంటలు కూడా కరెంటు ఇచ్చే పరిస్థితి లేదని, కరెంట్ వస్తూ పోతుండడంతో ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు సైతం కాలిపోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి రైతులు భూక్య కేశ్య నాయక్, భూక్య శ్రీను నాయక్, భూక్య శంబయ్య నాయక్, పానుగోతు రాజు నాయక్, పానుగోతు లల్ సింగ్ నాయక్, బానోతు నంద నాయక్, భూక్య నాగు నాయక్, భూక్య లచ్చిరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

- 1,900 లీటర్ల సారా పానకం ధ్వంసం
- 55 లీటర్ల నాటుసారా, 60 కిలోల బెల్లం స్వాధీనం
- తొమ్మిది మందిపై కేసుల నమోదు
- నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి



**నల్లబెల్లి, ఆగస్టు 14 ప్రజావాణి** :మండల పరిధిలోని నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్, పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. వరంగల్ డిప్యూటీ కమిషనర్ దత్తరాజు గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ కుమార్‌ల ఆదేశాల మేరకు నాటుసారా నిర్మూలనే లక్ష్యంగా శుక్రవారం ముమ్మర దాడులు నిర్వహించారు.నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నల్లబెల్లి మండలం నందిగామ, రేలకుంట గ్రామాల్లో. నర్సంపేట, పరకాల ఎక్సైజ్ పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఏకకాలంలో సంయుక్తంగా తనిఖీలు చేపట్టాయి. ఈ దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1,900 లీటర్ల చక్కెర పానకాన్ని గుర్తించిన అధికారులు.. దాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అలాగే 55 లీటర్ల నాటుసారాతో పాటు సారా తయారీకి ఉపయోగించే 60 కిలోల బెల్లం, 10 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. చట్టవ్యతిరేకంగా నాటుసారా తయారీకి పాల్పడుతున్న తొమ్మిది మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు.ఈ దాడుల్లో ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు లక్ష్మణ్ ఆనంద్, నీలోఫర్, సుచిత, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్ చందర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు నాగయ్య, నాగేశ్వరరావు, ఎస్సైలు చంద్రశేఖర్, సులోచన, షరీఫ్, సురేష్ రెడ్డిలతో పాటు ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి...

- వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి పనిచేయాలి.
- వైద్యులకు సిబ్బందికి సూచించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం రోజు తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, పరీక్షలు, ప్రసూతి సేవలు, భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి విధులకు సంబంధించిన సిబ్బంది అందరూ హాజ రయ్యారా లేదా ,ఎవరైనా గైర్హాజరయ్యారా అని కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో (ఎబిహెచ్ఎ)లో కూడా నమోదైన వివరాలు పరిశీలించారు. సిబ్బంది మీ ప్రమాణం యాప్‌లో రోజువారీ హాజరు నమోదు చేస్తున్నారా..లేదా అని పరిశీలించారు. విధులకు క్రమం తప్పకుండా హాజరై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రతి రోజు పీహెచ్‌సీలో రోజువారీగా ఎంతమంది రోగులు ఓపీకి వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఓపీకి వచ్చిన ప్రతి రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా..లేదా అని ఆరా తీశారు. రోగులకు అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా అని ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. మందుల నిల్వలు, పంపిణీ పై వివరాలు తెలుసుకున్నారు.ల్యాబ్‌లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల వివరాలను ల్యాబ్ టెక్నీషియన్‌ను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో అందుబాటు లో లేని పరీక్షలకు సంబంధించిన నమూనాలను ఏ ల్యాబ్‌కు పంపిస్తున్నారనే విషయం పై ఆరా తీశారు. ప్రతి నెల ఆసుపత్రి లో ఎన్ని డెలివరీ జరిగినవని, గత నెల, ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగియని, వాటిలో హైరిస్క్ గర్భిణు లు ఎంతమంది ఉన్నారని తెలుసుకున్నారు. హైరిస్క్ గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, నిరంతర పర్యవేక్షణ, అవసరమైన చికిత్సల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో జరుగుతున్న సివిల్ పనులను పరి శీలించిన కలెక్టర్, ప్రస్తుతం పనులు ఎంత వరకు పూర్తయ్యాయి, మిగిలిన పనులను ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యాధికారి మనోహర్, డాక్టర్లు సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# రామేశ్వరపల్లిలో మళ్లీ కేబుల్ వైర్ల దొంగలు

● 12 వ్యవసాయ మోటార్ల వైర్లు చోరీ.. అప్రమత్తమైన పోలీసులు







భిక్కనూర్, ఆగస్ట్ 14 ( ప్రజావాణి ):భిక్కనూర్ మండలం రామేశ్వరపల్లి గ్రామ పరిధిలో వ్యవసాయ మోటార్ల కేబుల్ వైర్ల చోరీలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి వేళ పొలాల్లోకి చొరబడి ఏకంగా 12 వ్యవసాయ మోటార్లకు సంబంధించిన కేబుల్ వైర్లను కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు.ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు మోటార్ల వద్ద వైర్లు కనిపించకపోవడంతో చోరీ జరిగిన విషయం గుర్తించారు. గతంలో కూడా ఇదే తరహాలో చోరీలు జరగడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మోటార్లకు కొత్తగా వైర్లు అమర్చుకోవడానికి అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.ఇదిలా ఉండగా వరుసగా జరుగుతున్న కేబుల్ వైర్ల చోరీలను అరికట్టేందుకు పోలీసులు ఇప్పటికే ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచారు. దొంగలను పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని స్థానికులు తెలిపారు.చోరీలకు పాల్పడుతున్న వారిని త్వరగా గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. పోలీసులు చేస్తున్న ప్రయత్నాలతో త్వరలోనే దొంగల ముఠా పట్టుబడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఆరుతడి పంటలతో రైతులకు లాభం - నీటి ఆదా, అధిక దిగుబడి

● మండల వ్యవసాయ అధికారి రజిత బన్న



నల్లబెల్లి, ఆగస్టు 14 ప్రజావాణి వర్షాభావం, వాతావరణ మార్పులను అధిగమించి స్థిరమైన ఆదాయం పొందడానికి రైతులు పంటల వైవిధ్యం (క్రాప్ డైవర్సిఫికేషన్) పాటించాలని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత సూచించారు. నల్లబెల్లి మండలంలోని కన్నరావుపేట, మామిండ్ల వీరయ్యపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సంపేట ఏడీఏ బొమ్మెన శ్రీనివాస్ మాట్లాడుతూ.ఒకే పంటపై ఆధారపడకుండా వరికి ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, వేరుశనగ, చిరుధాన్యాల వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని కోరారు. కందిలో పెసర వంటి అంతర పంటలు వేయడం ద్వారా ఒకే సీజన్లో రెట్టింపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ విధానాలను పాటించాలని, మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు విశ్వభాను, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం వల్లా తక్కువ వర్షపాతం పై రైతులకు అవగాహన కార్యక్రమం





ఆత్మకూరు,14 ఆగస్టు ( ప్రజావాణి ) ఆత్మకూర్ మండలంలోని పెద్దాపురం మరియు ఆత్మకూర్ గ్రామాల్లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో వర్షపాతం తక్కువగా ఉండటం, భూగర్భ జలాలు తగ్గిపోతుండటంతో అధిక నీటి అవసరం ఉన్న వరి పంట సాగును రైతులు తగ్గించి, దానికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.నీటి లభ్యత తక్కువగా ఉన్న పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేయగల కంది, పెసర, మినుములు, కొర్ర, జొన్న, సజ్జలు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వనరులను సంరక్షించడంతో పాటు రైతులకు మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి,పొనుగోటి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవళిక, నరేష్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త భాషికాల బాబు మృతి

● గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల పరామర్శ





గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 14. (మన సమగ్ర ప్రజావాణి):-మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం పరిధిలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త, గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి స్వయాన భావమరిది అయిన, భాషికాల చిన్న బాబు అనారోగ్యంతో పోరాడి చివరకు మృతి చెందాడు.మృతుడు బాషికాల చిన్న బాబు పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబ సభ్యులకు గుండె ధైర్యాన్ని ఇచ్చి, ఈ బాధిత కుటుంబానికి అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, అయోధ్యాపురం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంకటి ముక్తేశ్వర్ గౌడ్, గార్లపాటి ప్రదీప్ రెడ్డి, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిగ మంగయ్య దొర, యువ నాయకుడు భూక్య అభిరాం నాయక్, ఒకటో వార్డు మెంబర్ జాల మధు, యువజన కాంగ్రెస్ నాయకుడు భాషికాల మధు, భాషికాల రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఉన్నారు

# రైతుల సంక్షేమమే ధ్యేయం.. ప్యాక్స్‌ను బలోపేతం చేస్తాం

● బెజ్జంకి ప్యాక్స్ చైర్మన్‌గా ఒగ్గు దామోదర్ ప్రమాణ స్వీకారం





బెజ్జంకి,ఆగస్టు14 (ప్రజావాణి )సిద్దిపేట జిల్లా బెజ్జంకి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) నూతన చైర్మన్‌గా ఒగ్గు దామోదర్ ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌తో పాటు నూతన డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చౌరస్తా నుంచి ప్రాథమిక సహకార సంఘం బ్యాంకు వరకు భారీ ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించి నూతన పాలకవర్గానికి ఘన స్వాగతం పలికారు.మండల కేంద్రంలోని ఏసీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై నూతన చైర్మన్ ఒగ్గు దామోదర్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, వ్యవసాయ సేవలు, ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా ప్యాక్స్ పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలని, సహకార సంఘ బ్యాంకును మరింత బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు.కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పకుండా పదవులు దక్కుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన చైర్మన్, డైరెక్టర్లు రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు.

రైతులకు అందుబాటులో ఉంటా: ఒగ్గు దామోదర్

నూతన చైర్మన్ ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్యాక్స్ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా పనిచేస్తూ ప్యాక్స్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్లు చెట్టి రాజు, నూనె రాజేందర్, కట్ట స్వరూప, ఆడకాని నర్సింగం, గంగాధర రామచంద్రం, కేడిక అపర్ణ, బైర రాజేందర్, తుమ్మ సుధాకర్‌రెడ్డి, మాశం శంకర్, లింగాల రామవ్వ, కొమ్మరా తిరుపతి, కుక్కల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయపద్ధతిలో యుద్ధప్రాతిపదికన జవహర్ నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా మూసివేయాలి

● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మాజీ మేయర్ దొంతగాని శాంతికొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి.





జవహర్ నగర్ ఆగస్టు 14, (ప్రజావాణి ప్రతినిధి) ఆగస్టు24, తర్వాత డివిజన్ల వారిగా కమిటీల నిర్మాణం చేపట్టి, ప్రకృతి నియమాలు, ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా ఇకమీదట ప్రజాక్షేత్రంలో ఉంటామని మాజీ కార్పొరేటర్ల ఉద్ఘాటన--డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటీ చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన జరిగిన మాజీ ప్రజా ప్రతినిధుల సమావేశం.ప్రజల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కులో బాగంగా కీసర సర్కిల్, జవహర్ నగర్ జీహెచ్ఎంసీలో ఉన్న రాంకీ చెత్త డంపింగ్ యార్డును యుద్ధ ప్రాతిపదికన శాస్త్రీయపద్ధతిలో వెంటనే శాశ్వత మూసివేతకు తగిన చర్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. 2026, ఆగష్టు-14, శుక్రవారం రోజు, ప్రగతినగర్, నీలం రాంచంద్రయ్య భవనంలో జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి చైర్మన్ షేక్ షావలి, కన్వీనర్ ఉమామహేష్ అధ్యక్షతన మాజీ కార్పొరేటర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్, డిప్యూటీ మేయర్ శాంతి కొటేష్ గౌడ్, రెడ్డిశెట్టి శ్రీనివాస్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటిలోని బాగస్వామ్య సంస్థలకు చెందిన ప్రతినిధులను అభినందిస్తూ తమ సంపూర్ణ నైతిక మద్దతు ప్రకటించారు. ఇప్పటికిప్పుడే డంపింగ్ యార్డు తొలగింపు సాధ్యం కాకపోయినప్పటికి, హైదరాబాద్ నలుమూలల నాలుగు ప్రాంతాల్లో ప్రత్యమ్నాయ స్థలాలను కేటాయించి, జవహర్ నగర్ నుండి డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించే ప్రక్రియను చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి వ్యాఖ్యానించారు. డంపింగ్ యార్డు సమస్యపై మల్కాజిగిరి ఎం.పి. ఈటెల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మరియు స్థానిక డిసిసి కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో యాంటి డంపింగ్ యార్డు దమ్మాయిగూడ జేఏసీ నేతలు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన సందర్భంలో డంపింగ్ యార్డు ఎత్తివేతకై ఈటేల రాజేందర్ నాయకత్వాన అఖిలపక్షాన్ని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. ఇప్పటికైన ఈటేల రాజేందర్, చామకూర మల్లారెడ్డి, వజ్రేష్ యాదవ్ గార్లు విస్తృతస్థాయిలో మరోసారి అఖిలపక్ష సమావేశాన్ని అధికార పూర్వకంగా నిర్వహించి, ప్రజాభిప్రాయ నివేదికలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్రుష్టికి తీసుకెళ్ళేలా చూడాలని వారు ఈసందర్భంగా మనవి చేశారు. గత 20-25 సంవత్సరాలుగా డంపింగ్ యార్డు పరిసర ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన పర్యావరణ విధ్వంసం, ప్రశ్నార్థకంగా మార్చిన మానవ, జీవరాశుల మనుగడ తీవ్ర ప్రమాదంలోకి నెట్టివేసిన ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత మంచినీటి సరఫరా, వైద్యం అందించెందుకు మరియు భూమిని, నీటిని శుద్ధి చేయడానికి రాంకీ సంస్థ నుండే ప్రభుత్వం నిధులను రాబట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డంపింగ్ ప్రభావం వలన రాంకీ సంస్థ చేపట్టిన ప్రాకృతిక నియమాల ఉల్లంఘన వలన ప్రభావిత ప్రాంతాల్లో మరణించిన వారందరివి కూడ అసహజ మరణాలుగా గుర్తించి, తగిన నష్టపరిహారం కూడా ఇప్పించేలా చూడాలని సూచించారు. తక్షణం మృత్యు కూపాలుగా మారిన చెరువులు, కుంటల సంరక్షణ మరియు ఇతర మౌలిక అవసరాల కొరకు తగిన నిధులు కూడ రాంకీ నుండే రాబట్టాలని తీర్మానించారు. ప్రకృతి నియమాల ఆధారంగా జీవించాల్సిన ప్రాణకోటి మనుగడ ప్రమాదంలో ఉన్నప్పుడు తమకు అధికారం, పదవులు ఉన్న, లేకున్న ప్రజా క్షేత్రంలోనే ఉంటామని, తమ సామాజిక బాధ్యతలో బాగంగా ఈనెల 23, 24 న జరిగే మహంకాళి అమ్మవారి బోనాల జాతర తర్వాత డివిజన్ల వారిగా కమిటీల నిర్మాణాలు చేపట్టి, జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేతకు నిరంతరం శ్రమిస్తున్న డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటికి ప్రాణ వాయువు గా ఉండి, వెన్నంటి నిలుస్తామని మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, గొడుగు వేణు, ఏ.సుబ్రహ్మణ్యం, ఎం.రాజ్ కుమార్, జమాల్ పూర్ నవీన్, ఎం.వెంకటేష్, జి.సాయికుమార్, పల్లపు రవి, ఎస్.మహేందర్ రెడ్డి, డి.సతీష్, పి.బాబు, గండి రాంచందర్, కుతాడి శ్రీకాంత్, బి.సతీష్ గౌడ్, బల్లి శ్రీనివాస్, అల్లూరి సంగీత రాజశేకర్ ఉద్ఘాటించారు. ఈ సభలో ఐ.ఎఫ్.టి.యు. మరియు కమిటీ కోశాధికారి శివబాబు, గౌరవ సలహాదారులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా గౌడ్, బీఆర్ఎస్ ఆలూరి రాజశేఖర్, సిపిఎం శివన్నారాయణ, టియుసిఐ వి.ప్రవీణ్, పిఓడబ్ల్యూ(విముక్తి) గడిపె సునీత, సిఎంఎస్ జయ, మాజీ ఎంపిటిసీ ప్రజాప్రతినిధి ఏ.విజయరాయ్ తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్







రాయికల్, ఆగస్టు 14 (ప్రజావాణి):స్వశక్తి సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం రాయికల్ మండలం ఆలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ మహిళా సమాఖ్య నూతన భవనాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ మండలంలోనే మొట్టమొదటి మహిళా సంఘ భవనం ఆలూరులో పూర్తయిందని తెలిపారు.రానున్న రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మహిళా సంఘ భవనాలు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆయా గ్రామాల అభివృద్ధి పనుల్లో ఆలూరు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచులకు సూచించారు.సర్పంచులు చురుకుగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.గ్రామ సంఘ భవన ప్రారంభోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం బ్యాంకు లింకేజీ, గ్రామ సంఘ భవనాలు, వడ్డీలేని రుణాలు, స్త్రీనిధి రుణాలు, ఎంటర్‌ప్రైజెస్ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని వివరించారు. మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లాల స్వామి, ఉప సర్పంచ్ సల్ల మహేష్, పిఎసిఎస్ చైర్మన్ దీటి రాజరెడ్డి, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, డీఈఈ మిలింద్, ఎంపీడీవో బింగి చిరంజీవి,పంచాయతీ రాజ్ ఏఈ కళ్యాణ్ వర్మ, ఎంపీవో సుష్మ, ఆర్ఐ పద్మయ్య, ఏపీఎం సెర్ప్ డీఆర్డీఏ పోతు నరహరి, సీసీలు, వివోఏలు,మండల సమైక్య అధ్యక్షురాలు అంజలి, కార్యదర్శి గంగాజల, గ్రామ సంఘ అధ్యక్షురాలు పి. రజిత, కార్యదర్శి,కోశాధికారులు, స్వయం సహాయక మహిళా సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోషూట్ స్పాట్‌గా మారిన చలివాగు ప్రాజెక్ట్

● బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ



ప్రజావాణి శాయంపేట మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు రైతుల సాగునీటి అవసరాలు తీర్చాల్సిన ప్రాజెక్టుగా ఉండాల్సింది పోయి, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులకు ఫోటోషూట్ స్పాట్‌గా మారడం దురదృష్టకరమని బీజేపీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ విమర్శించారు.చలివాగు ప్రాజెక్టు వద్దకు వెళ్లడం, ఫోటోలు దిగడం, మీడియా ముందు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప రైతుల పొలాలకు సకాలంలో నీరు అందించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఏం చేశారో ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.చలివాగు ప్రాజెక్టు ఫోటోషూట్ స్పాట్ కాదు.. వేలాది మంది రైతుల జీవనాధారం. రైతుల పంటలు పండించేందుకు నిర్మించిన ప్రాజెక్టు వద్ద రాజకీయ ఫోటోలు దిగడం కాదు, రైతుల పొలాలకు నీళ్లు చేరేలా చర్యలు తీసుకోవాలి" అని రామకృష్ణ అన్నారు.చలివాగు నీటి విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా స్టేట్మెంట్లు ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని, ఎవరి హయాంలో ఏం జరిగిందో చెప్పుకోవడం కంటే ప్రస్తుతం రైతులకు ఎంత నీరు అవసరం, ఎంత నీరు అందుబాటులో ఉంది, ఎప్పుడు విడుదల చేస్తారు అనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.చలివాగు ప్రాజెక్టు కింద ఉన్న స్థానిక ఆయకట్టు రైతులకు ముందుగా అవసరమైన సాగునీరు అందించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించేలా స్పష్టమైన విధానం ఉండాలని అన్నారు. రైతులు సాగు చేసుకున్న తర్వాత నీటి కోసం ఆందోళన చేసే పరిస్థితి రావడం పాలకుల వైఫల్యమని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే చలివాగు ప్రాజెక్టు నీటి నిల్వలు, స్థానిక ఆయకట్టు అవసరాలు, ఇతర ప్రాంతాలకు తరలించే నీటి పరిమాణం, నీటి విడుదల షెడ్యూల్‌ను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు కూడా అధికారంలో ఉన్న సమయంలో చలివాగు నీటి విషయంలో తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించి, ఇప్పుడు చేస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలని అన్నారు.బీజేపీకి రాజకీయ ఫోటోలు, ప్రచార ఆర్భాటాల కంటే రైతుల ప్రయోజనాలే ముఖ్యం. చలివాగు రైతుల పొలాలకు నీళ్లు వచ్చే వరకు రైతుల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం.చలివాగు ప్రాజెక్టు ఫోటోషూట్ కోసం కాదు.. రైతుల పంటల కోసం. నాయకుల ప్రచారం కోసం కాదు.. రైతుల భవిష్యత్తు కోసం అని బీజేపీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ స్పష్టం చేశారు.

# ఆగస్టు 15-స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక...

- నేడే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుందాం.
- త్యాగధనుల స్మరణతో జాతీయ జెండాకు వందనం.
- తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.
- పెంట బాలరాజు నేత తెలంగాణ చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు.




**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి**దేశ చరిత్రలో ఆగస్టు 15కు ప్రత్యేక స్థానం ఉంది. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశం స్వాతంత్ర్యం పొందిన 1947 ఆగస్టు 15ను పురస్కరించుకుని ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. 2026లో దేశం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోనుంది. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు , విద్యా సంస్థలు , స్థానిక సంస్థలు , పద్మశాలి కుల సంఘాలలో , స్వచ్ఛంద సంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులర్పించనున్నారు.పోరాటాల ఫలితంగా స్వేచ్ఛ భారత స్వాతంత్ర్యం ఒక్కరోజులో సాధించిన విజయం కాదు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా దశాబ్దాల పాటు సాగిన ప్రజా ఉద్యమాలు , ఆందోళ నలు , త్యాగాలు , జైలు జీవితం , ప్రాణత్యాగాల ఫలితంగానే దేశానికి స్వేచ్ఛ లభించింది. మహాత్మా గాంధీ , జవహర్ లాల్ నెహ్రూ , సర్దార్ వల్లభాయ్ పటేల్ , సుభాష్ చంద్రబోస్ , భగత్‌సింగ్ , కొండ లక్ష్మణ్ బాపూజీ తదితరులతో పాటు అనేక మంది తెలిసిన , తెలియని సమరయోధులు స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారు. వారి త్యాగాల వల్లే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నాం. అందుకే స్వాతంత్ర్య దినోత్సవం కేవలం పండుగ కాదు..దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించు కునే పవిత్ర సందర్భం.

**త్రివర్ణ పతాకానికి ప్రత్యేక గౌరవం...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరణ ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది. భారత త్రివర్ణ పతాకాన్ని 1947 జూలై 22న రాజ్యాంగ సభ ప్రస్తుత రూపంలో ఆమోదించింది. కాషాయం ధైర్యం , త్యాగా నికి , తెలుపు శాంతి , సత్యానికి , ఆకుపచ్చ సస్యశ్యామలత , అభి వృద్ధికి ప్రతీకలుగా భావిస్తారు. మధ్యలోని అశోక చక్రంలో 24 ఆకులు ఉంటాయి.జాతీయ జెండా దేశ గౌరవానికి ప్రతీక కావడంతో దాని పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం చూపాలి. జెండా ప్రదర్శనకు సంబంధించి ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా నిబంధ నలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత.

**పాఠశాలల్లో దేశభక్తి సందడి...**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలు , కళాశాలల్లో ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తారు. జెండా ఆవిష్కరణ , జాతీయ గీతాలాపన , దేశ భక్తి గీతాలు , ప్రసంగాలు , సాంస్కృతిక కార్య క్రమాలు , వ్యాసరచన , చిత్రలేఖనం , క్రీడా పోటీలు వంటి కార్య క్రమాలతో విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తారు. విద్యార్థులకు స్వాతంత్ర్య పోరాట చరిత్ర , రాజ్యాంగ విలువలు , పౌరుల బాధ్యతలు , దేశ ఐక్యత , సామాజిక సమానత్వం గురించి అవగాహన కల్పించేందుకు ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయి.

**స్వేచ్ఛతో పాటు బాధ్యత**

స్వాతంత్ర్యం అంటే కేవలం పరాయి పాలన నుంచి విముక్తి మాత్రమే కాదు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించ డమూ స్వాతంత్ర్య స్ఫూర్తిలో భాగమే. అవి నీతికి దూరంగా ఉండటం, పర్యావరణాన్ని కాపాడటం , ప్రజా ఆస్తులను సంరక్షించడం, ఓటు హక్కును బాధ్యత గా వినియోగించడం , రాజ్యాంగ విలువలను గౌరవించడం , ఇతరుల హక్కులను కాపాడటం ప్రతి భారతీయుడి కర్తవ్యం.

**అభివృద్ధి వైపు భారత్...**

స్వాతంత్ర్యం అనంతరం భారత్ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. వ్యవ సాయం , పరిశ్రమలు , విద్య , వైద్యం , సాంకేతికత , అంతరిక్ష పరిశోధన , మౌలిక వసతులు , డిజిటల్ రంగాల్లో దేశం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటుతోంది. అదే సమయంలో పేదరిక నిర్మూలన, ఉపాధి , విద్య , ఆరోగ్యం , సామాజిక సమానత్వం వంటి అంశాల్లో మరింత ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. 2047 లో స్వాతంత్ర్యానికి వందేళ్లు పూర్తయ్యే నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోంది.

**యువతదే కీలక పాత్ర...**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. నై పుణ్యాలను పెంపొందించుకోవడం , విద్యలో రాణించడం , శాస్త్ర సాంకేతిక రంగాల్లో కొత్త ఆవిష్కరణలు చేయడం , సమాజ సేవలో భాగస్వాములు కావడం ద్వారా యువత దేశ ప్రగతికి దోహదపడాలి. స్వాతంత్ర్య సమర యోధులు కలలుగన్న సమానత్వం , న్యాయం , ఐక్యతతో కూడిన భారత దేశ నిర్మాణంలో యువత ముందుండాల్సిన అవసరం ఉంది.

**ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు...**

ఈ ఏడాది ఆగస్టు 15న దేశవ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరగనున్నాయి. జాతీయ జెండా రెపరెప లాడే వేళ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ను స్మరించుకుంటూ ప్రతి భారతీయుడు దేశ ఐక్యత , సమగ్రత , అభి వృద్ధికి పునరంకితం కావాలి. స్వేచ్ఛను సాధించిన మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి అందించే నిజమైన నివాళి. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగాలను గుర్తుంచు కుంటూ..దేశ ప్రగతిలో మన వంతు పాత్ర పోషిద్దాం.

# వీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించేలా మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం

- యూజర్ చార్జీల వసూళ్లు పూర్తిగా పారదర్శకంగా అధికారిక రసీదుల ద్వారా మాత్రమే
- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్
- మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్




**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని వీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్యచెత్త సేకరణ ఇతర ప్రజాసేవలనువినియోగించుకుంటున్న నేపథ్యంలోవారికి ఎలాంటి అనవసరమైన ఆర్థిక భారం కలగకుండా యూజర్ చార్జీలను నిర్ణయించేందుకు మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేకంగా పరిశీలించిందితొలుత వీధి వ్యాపారుల నుంచి రోజుకు ?100, నెలకు ?3,000, సంవత్సరానికి ?36,000 చొప్పున యూజర్ చార్జీలు వసూలు చేయాలనే ప్రతిపాదన ఉన్నప్పటికీ, వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ కమిషనర్ సంబంధిత శానిటేషన్ సిబ్బంది పరస్పరం చర్చించారువీధి వ్యాపారులపై ఆర్థిక భారం తగ్గించాలనే ఉద్దేశంతో యూజర్ చార్జీలను గణనీయంగా తగ్గించాలని కౌన్సిల్ నిర్ణయించింది. మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయం మేరకు రోజుకు ?11 చొప్పున సంవత్సరానికి ?4,800 యూజర్ చార్జీగా వసూలు చేయాలని నిర్ణయించడం జరిగిందిప్రతి చెల్లింపుకూ అధికారికరసీదువీధి వ్యాపారులు చెల్లించే ప్రతి రూపాయికి మున్సిపాలిటీ తరఫున అధికారిక రసీదు తప్పనిసరిగాఅందజేయబడుతుంది యూజర్ చార్జీల వసూళ్లు పూర్తిగా పారదర్శకంగా అధికారిక రసీదుల ద్వారా మాత్రమే నిర్వహించబడతాయివీధి వ్యాపారులు మున్సిపాలిటీ అందిస్తున్న పారిశుద్ధ్య, చెత్త సేకరణ ఇతర ప్రజా సేవలకు సహకరిస్తూ నిర్ణయించిన యూజర్ చార్జీలను సక్రమంగా చెల్లించాలని కోరుతున్నాముఅదేవిధంగా తమ వ్యాపార ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ జమ్మికుంట పట్టణ పారిశుద్ధ్యం పరిశుభ్రత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తిచేస్తున్నామువీధి వ్యాపారుల అభివృద్ధి మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వామ్యంవీధి వ్యాపారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న ఈ నిర్ణయానికి అందరూ సహకరించాలని కోరుతున్నాముప్రజలు వ్యాపారులు మున్సిపాలిటీ సమన్వయంతో జమ్మికుంట పట్టణాన్ని మరింత పరిశుభ్రమైన, సుందరమైన మరియు అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము

# మధిర అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**మధిర, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు -14:**పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని అధికారులకు ఆదేశం మధిర పట్టణంలో చేపట్టిన యూజీడీ, వైరా చెరువు పై రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ మధిర పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం మధిర పట్టణంలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులు, వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, నిర్మాణ పురోగతి, పనుల వేగం, ఉపయోగిస్తున్న నిర్మాణ సామగ్రి నాణ్యత తదితర అంశాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంజూరు చేసిన పనులు లక్ష్యాలకు అనుగుణంగా కొనసాగాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా యూజీడీ పనులు పూర్తయితే పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా పనులను దశలవారీగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.యూజీడీ పనుల సందర్భంగా రహదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, పనులు పూర్తయిన వెంటనే రోడ్ల పునరుద్ధరణను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతా చర్యలు చేపట్టి, ప్రజలకు ముందస్తు సమాచారం అందించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా మధిరలో వైరా చెరువుపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే చెరువు పరివాహక ప్రాంతంలో వరదలు, నీటి ప్రవాహం కారణంగా ఏర్పడే ముప్పును తగ్గించడంతో పాటు ప్రజలు, ఆస్తులకు రక్షణ కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు.రిటైనింగ్ వాల్ నిర్మాణంలో ఇంజినీరింగ్ ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, నిర్మాణ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణానికి వినియోగించే సిమెంట్, ఇసుక, కంకర, ఇనుము తదితర సామగ్రి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షించాలని, ప్రతి దశలో ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.పనుల్లో ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించి పనులకు ఆటంకం కలగకుండా చూడాలని, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మధిర పట్టణంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఫేజ్-1 రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం...



**ఆగస్టు 14 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి:**సర్ ఫేజ్-1 ప్రక్రియ పై నిర్వహించిన జూమ్ సమీక్ష సమావేశంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ పాల్గొని సర్ ప్రక్రియ పై పార్టీ నాయకులకు , కార్య కర్తలకు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కోఆర్డినేటర్ , పార్లమెంట్ కోఆర్డినేటర్‌లు కూడా పాల్గొన్నారు.

# దుబ్బాక పట్టణ అభివృద్ధి లక్ష్యం

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు నిర్వహించారు.సమావేశం అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే గారు రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, వార్డులు, పరిశుభ్రత నిర్వహణను పరిశీలించి అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# గ్రామపంచాయతీ అభివృద్ధి, సంక్షేమ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 14 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**కమిషనర్ పంచాయితీ రాజ్ కార్యాలయం నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రధానంగా చేయూత పెన్షన్లు, వి బి -జి ఆర్ ఏ ఎం జి లో ఫారం పౌండ్ లు , ప్రతి ఇంటికి ఇంకుడు గుంతల అవసరం, అలాగే ఇతర గ్రామపంచాయతీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులకు సూచనలు, అవగాహన కల్పించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీవో, ఎంపీ ఓ,సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్ష

- సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి



**రాయికల్, ఆగస్టు 14 (ప్రజావాణి):** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా వికాస తరంగిణి ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర -- శ్రీరామ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్,వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ లు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటాన్ని సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు, మాజీ ఎంపీటీసీ, బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ లకు అందజేశారు.అనంతరం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి శ్రీరామాలయం వరకు "జై శ్రీరామ్" నినాదాలతో భక్తిశ్రద్ధలతో పాదయాత్ర నిర్వహించారు. శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీరామ నామస్మరణతోనే దేశానికి, ధర్మానికి రక్షణ లభిస్తుందని అన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని, లోకకల్యాణం, దేశానికి-- ధర్మానికి రక్షణ, ధర్మపాలకుల పరిరక్షణ, ధర్మస్థాపన జరగాలని శ్రీరాముడిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బేతి మల్లారెడ్డి, కందుల రాజేందర్, ప్రెస్ క్లబ్, వికాస తరంగిణి బాధ్యులు గన్నవరం గంగాధర్, ఆకుల సత్యం, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, జకిలేటి రాజు, మ్యాకల గంగన్న, తెనుగు ఎర్రన్న, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం గ్రామ సేవా సమితి ఆధ్వర్యంలో బస్ షెల్టర్ నిర్మాణం



**రాయికల్, ఆగస్టు 14 (ప్రజావాణి):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ప్రజల దీర్ఘకాలిక డిమాండ్ మేరకు గ్రామ సేవాసమితి ఆధ్వర్యంలో లక్ష రూపాయల నిధులతో ప్రభుత్వ హైస్కూల్ దగ్గర నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను శుక్రవారం సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు, మహిళలు,వృద్ధులు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ సేవా సమితి సభ్యులందరూ కలిసి నిర్ణయం తీసుకున్నామన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు ప్రజా భాగస్వామ్యం కూడా అవసరమని ఆయన అన్నారు.భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.బస్ షెల్టర్ ప్రారంభంతో ఇకపై గ్రామస్తులు ఎలాంటి వాతావరణంలోనైనా సురక్షితంగా బస్సుల కోసం వేచి ఉండవచ్చని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డ్ మెంబర్ నిగ భూమేష్ ,గ్రామ సేవా సమితి ఉపాధ్యక్షులు ఓరగంటి శేఖర్, కార్యదర్శి సిరికొండ రాజు, కోశాధికారి నాగిరెడ్డి మల్లారెడ్డి, సలహాదారుడు రొట్టె శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమితి సభ్యులను అభినందించారు.

## నూతనఎంపీడీవో కు ఘన సన్మానం



**భిక్కనూర్, ఆగస్ట్ 14 ( ప్రజావాణి ):** భిక్కనూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) నూతనంగా నియమితులైన సవిత కి టీపీసీసీ కార్యదర్శి బద్దశీ ఇంద్రకరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగన్నగారి నరేందర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా సవితను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో సవితకు మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. భిక్కనూర్ మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో సవితను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాల వారు అభినందించారు.

## స్వాతంత్ర సమరయోధులకు నాట్యనీరాజనం



**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** 100 ప్రపంచ రికార్డులను సాధించిన ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు ఈ సందర్భంగా స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక నాట్య ప్రదర్శన నిర్వహించనున్నారు రవీంద్రభారతిలో జరిగే ఈ కార్యక్రమానికి రామగిరి మండలం ముత్యాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అంతర్జాతీయ అవార్డు గ్రహీత రామగిరి లావణ్య గౌరవ అతిథిగా హాజరుకానున్నారు సమాజ సేవలో భాగంగా సుమారు 2000 మంది స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలను సేకరించిన ఆమె సేవలను నిర్వాహకులు కొనియాడారు దేశభక్తి జాతీయ సమైక్యత స్వాతంత్ర స్ఫూర్తిని చాటేల కార్యక్రమాన్ని రూపొందించినట్టు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు కళాకారులు సాంస్కృతిక ప్రముఖులు సామాజిక సేవకులు సమరయోధుల కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు

## టి డబ్ల్యూ ఎస్. విద్యార్థిని వజ్జ లిఖిత జ్వరంతో మృతి



**గంగారం మండల ప్రతినిధి:- ఆగస్టు 14. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామంలోని, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకులంలో విషాదం చోటుచేసుకున్న ఘటన! వివరాల్లోనికి వెళితే!, గంగారం మండల కేంద్రం పరిధిలోని బావురుగొండ గ్రామానికి చెందిన, వజ్జ లిఖిత ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో ఇంటర్ సెకండ్ ఇయర్ ఎంపీసీ విద్యను అభ్యసిస్తుంది. గత కొంతకాలంగా జ్వరంతో బాధపడుతున్న లిఖిత చికిత్స పొందుతూ.. మృతి చెందినట్లు సమాచారం. వజ్జ లిఖిత విద్యార్థిని మృతితో బావురుగొండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు వివరాలు తెలియాల్సి ఉంది.

## రేషన్ డీలర్‌ను సస్పెండ్ చేయాలి



**దేవరకొండ, గుడిపల్లి, ప్రజావాణి: 14-08-2026** చిలకమర్రి గ్రామపంచాయతీ రేషన్ షాప్ నంబర్--1 డీలర్‌గా విధులు నిర్వహిస్తున్న కొర్ర బాలకృష్ణ చౌహాన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని గ్రామ సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాలకృష్ణ చౌహాన్ గుడిపల్లి మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా, కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా కొనసాగుతూ రేషన్ డీలర్‌గా విధులు నిర్వహిస్తున్నారని ఆమె ఆరోపించారు. పార్టీ పదవిలో కొనసాగుతూ రేషన్ డీలర్‌గా విధులు నిర్వహించడం సరికాదని పేర్కొన్నారు.ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం గుడిపల్లి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అధికారులు ఈ అంశంపై విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గురి వల్లపు రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మునగాల అంజిరెడ్డి, సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాయకులు అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేశ్, ఎర్ర యాదగిరి, బోడ నాగరాజు, కత్తుల రమేష్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పోచమ్మ దేవాలయానికి భోనాల పండుగ సందర్భంగా15,000 ఎండోమెంట్ చెక్కు అందజేత





**జవహర్‌నగర్, ఆగస్టు 14 (ప్రజావాణి ప్రతినిధి):** శ్రీరామ్ నగర్ పోచమ్మ అమ్మవారి దేవాలయంలో భోనాల పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎండోమెంట్స్ శాఖ తరఫున ఇచ్చిన ?15,000 చెక్కును దేవాలయ పాలక కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శ్రీ మునిగాల సతీష్ కుమార్, మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అమ్మవారి దేవాలయాల్లో భోనాల పండుగను బాగా జరిపేందుకు ప్రభుత్వం దేవాలయ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం ఇవ్వడం మంచి విషయమని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రస్తుతం శ్రీ పోచమ్మ దేవాలయానికి ?15,000 ఆర్థిక సహాయం అందించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,కూడా ధన్యవాదాలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ చామకూర మల్లారెడ్డి కూడా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ప్రతాప్ చారి, లక్ష్మణ్ సత్యనారాయణ,రాధాకృష్ణ,భాను, ప్రసాద్ , భైరవచారి, శైలేష్ చారి, అనిత,ప్రభావతి, శ్రీకాంత్, సాయి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ వేదికపై మెరిసిన రిశ్వితకు ఘన సత్కారం





**భిక్కనూర్, ఆగస్ట్ 14 ( ప్రజావాణి ):**
అంతర్జాతీయ క్రీడా వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటిన భిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన యువ సెయిలింగ్ క్రీడాకారిణి రిశ్వితకు ఘన సన్మానం నిర్వహించారు. ఇటీవల ఇటలీలో జరిగిన ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించి దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి, కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచిన రిశ్వితను మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.

విద్యనభ్యసించిన పాఠశాల ఘన స్వాగతం

రిశ్విత పూర్వ విద్యార్థినిగా చదువుకున్న విజ్ఞాన్ హైస్కూల్ యాజమాన్యం ఆమె విజయాన్ని ఘనంగా నిర్వహించింది. పాఠశాల విద్యార్థులతో కలిసి రిశ్వితకు ప్రత్యేకంగా ఊరేగింపు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఆమెను సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని అంతర్జాతీయ స్థాయిలో రాణించి ప్రపంచ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించడం పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఎంతో గర్వకారణమని తెలిపారు. రిశ్విత విజయం పాఠశాలలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే ప్రపంచ స్థాయిలోనూ విజయాలు సాధించవచ్చని ఆమె నిరూపించిందన్నారు.

రిశ్వితకు ప్రజా ప్రతినిధుల ఘన సన్మానం

ఈ సందర్భంగా రిశ్వితను అభినందించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుకుని రజత పతకం సాధించడం అభినందనీయమన్నారు. బిక్కనూర్ ప్రాంతానికి చెందిన యువతి ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం

ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన శిక్షణ, ప్రోత్సాహం, అవసరమైన సౌకర్యాలు అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందన్నారు.

రిశ్విత సాధించిన విజయం యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ఆమెను ఆదర్శంగా తీసుకుని మరింత మంది క్రీడల వైపు అడుగులు వేయాలని సూచించారు. భవిష్యత్‌లో రిశ్విత మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బిక్కనూర్‌కు గ్రామ ప్రజలకి గర్వకారణం

ప్రపంచ స్థాయి పోటీలో రజత పతకం సాధించిన రిశ్వితకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఆమె సాధించిన విజయం బిక్కనూర్ మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందని పలువురు పేర్కొన్నారు. ఆమె భవిష్యత్ క్రీడా ప్రయాణానికి స్థానికంగా పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులుసుదర్శన్, నరసింహారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని రిశ్వితను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ప్రపంచ వేదికపై భిక్కనూర్ పేరు మార్మోగేలా చేసిన రిశ్వితకు విద్యనభ్యసించిన విజ్ఞాన్ హైస్కూల్‌లో విద్యార్థుల ఊరేగింపుతో ఘన స్వాగతం పలకడం, అనంతరం నిర్వహించిన సన్మానం ఆమె విజయానికి మరింత ప్రోత్సాహాన్ని అందించింది.

## మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో ఘనంగా వ్యాసరచన బహుమతుల ప్రధానోత్సవం



**మధిర : మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు14:** మధిర: మహాత్మా గాంధీ శాంతి సేన కన్వీనర్ మొగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధిరలోని టీవీఎం హైస్కూల్‌లో వ్యాసరచన బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. మధిరలోని ఆరు కళాశాలల విద్యార్థులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులు, ప్రైవేట్ ఉపాధ్యాయులు, మధిర పట్టణ ప్రజల కోసం మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీ నిర్వహించారు.

ఈ పోటీని నాలుగు అంశాలపై నిర్వహించగా విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు బహుమతులు, మధిర పట్టణ ప్రజలకు మరో నాలుగు బహుమతులను ఎంపిక చేశారు. మొత్తం ఎనిమిది బహుమతులను పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఆర్జేడీ ఇంటర్మీడియట్ బోర్డు కర్నాటి రామ్మోహన్ రావు, రిటైర్డ్ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఏ. కొండలరావు, అడ్వకేట్ బార్ అసోసియేషన్ చావల రామరాజు, సీనియర్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు, కళా పరిషత్ మునుగోటి వెంకటేశ్వర్లు, ఈనాడు విలేకరి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కర్నాటి రామ్మోహన్ రావు మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు, రచనా నైపుణ్యాలను పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో మధిరలో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఏ. కొండలరావు మాట్లాడుతూ, విద్యార్థులు మంచి ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవడంతో పాటు సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సేవ వంటి విలువలను నేటి తరం ఆచరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని అన్నారు.

చావల రామరాజు మాట్లాడుతూ, సమాజంలో మంచి ఆలోచనలు, చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను రచనల ద్వారా వ్యక్తీకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శాంతి సేన చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

సీనియర్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయాలను నేటి తరానికి చేరువ చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. సత్యం, అహింస, శాంతి, మానవతా విలువలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. యువత చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కళా పరిషత్ మునుగోటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాహిత్యం, సామాజిక అంశాలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. వ్యాసరచన పోటీ ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశం లభించిందని పేర్కొన్నారు. మధిరలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈనాడు విలేకరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ,రచన ద్వారా ఆలోచనలను సమాజానికి చేరవేయ వచ్చని అన్నారు.విద్యార్థుల్లో పఠన, రచనా ఆసక్తిని పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు.మహాత్మా గాంధీ శాంతి సేన కన్వీనర్ మొగిలి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు, ప్రజల్లో సత్యం, అహింస, శాంతి, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వ్యాసరచన పోటీ నిర్వహించినట్లు తెలిపారు. మధిరలోని వివిధ వర్గాల ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.అనంతరం వ్యాసరచన పోటీలో విజయం సాధించిన ఎనిమిది మంది విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించారు. కార్యక్రమం విద్యార్థులు, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది.

## గ్రామాలు, వార్డుల్లో తాగునీటి సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 14** తాగునీటి నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి పెద్దపల్లి, జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, సమస్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామం, ప్రతి వార్డులో తాగునీటికి సంబంధించిన సమస్యలను గుర్తించాలని సూచించారు.గ్రామాలు, వార్డుల వారీగా తాగునీటి సరఫరా పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అందించాలని అధికారులను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని క్షేత్రస్థాయిలోనే గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.

తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.గ్రామాలు, వార్డుల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ ఎడమ కాలువ కు నీళ్లు ఎప్పుడు? రాయలసీమ నీటి తరలింపు పై మౌనం ఎందుకు?



**గరిడేపల్లి ఆగస్టు 14 (ప్రజావాణి)** హుజూర్నగర్ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి ఈ రోజు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులతో సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వం స్పందించకపోవడంపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఒకవైపు శ్రీశైలం--పోతిరెడ్డిపాడు మార్గం ద్వారా రాయలసీమకు నీటి తరలింపు జరుగుతోందని ఆరోపణలు వస్తున్నా.. మరోవైపు తెలంగాణ రైతుల పంటలకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని ప్రశ్నించారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు లేక బోర్లు, బావులు ఎండిపోయి రైతులు తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్నారని తెలిపారు. సాగర్ ఎడమ కాలువకు వెంటనే నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు.అక్కడికి నీళ్లు ఇక్కడికి కన్నీళ్లు ఎందుకు అని ప్రశ్నించిన ఆయన, ఎడమ కాలువ కింద ఉన్న తెలంగాణ రైతుల పరిస్థితిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. నీటి విడుదల ఆలస్యమైతే ఇప్పటికే నాట్లు వేసిన పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు.కాలువకు విడతల వారీగా నీటిని విడుదల చేసి చెరువులను నింపితే భూగర్భ జలాలు పెరగడంతో పాటు తాగునీరు, పశువుల నీటి సమస్యలు కూడా కొంతవరకు తీరుతాయని పేర్కొన్నారు. రైతుల సమస్యను రాజకీయ కోణంలో కాకుండా అత్యవసర సమస్యగా పరిగణించి ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కడియం స్వప్న వెంకటరెడ్డి, పెండెం వీరయ్యగౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, పెండెం ధనయగౌడ్, వెంకటరాముడు గౌడ్, అమరగాని వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాని సైదులు ముదిరాజ్, శేషిరెడ్డి, రాజ్ మహమ్మద్, గోపాల్, మామిడి కాశయ్య, అంజయ్య, రెబ్బ శివ, వేణు, పిట్ట నర్సయ్య, చిట్యాల లింగయ్య, పెండెం శ్రీను, పెండెం వినోద్, పెండెం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిఐజి పేరుతో భారీ మోసం.. రూ.23.91 లక్షలు స్వాహా

**మేడ్చల్ ఆగస్టు 14 (ప్రజా వాణి)** పోలీస్ శాఖలో ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని, తాను డిఐజి ఇంటెలిజెన్స్ అధికారినంటూ నమ్మించి పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దంపతుల వ్యవహారం కీసర పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. పోలీస్ ఉద్యోగాలు, బదిలీలు, ఎస్సై పోస్టులు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రెండు కేసుల్లో కలిపి రూ.23,91,193 వసూలు చేసినట్లు కేసు పత్రాల్లో పేర్కొన్నారు. నాగారం శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన అలగోపు శ్రీధర్ అలియాస్ శ్రీధర్ గౌడ్, ఆయన భార్య అలగోపు నందిని అలియాస్ నసీమాలను నిందితులుగా పోలీసులు గుర్తించారు. కీసర పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్లు 822/2026, 823/2026గా కేసులు నమోదయ్యాయి.

పోలీసుల వివరాల ప్రకారం.. శ్రీధర్ తాను డీఐజీ, ఇంటెలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్నానని, పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పి బాధితులను నమ్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయన భార్య నందిని కూడా ఇదే విధంగా భర్తకు ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెబుతూ బాధితులను నమ్మించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఒక కేసులో ప్రభుత్వ సంబంధిత పనులు చేయిస్తానంటూ డబ్బులు తీసుకున్నట్లు, అనంతరం పలువురి నుంచి యూపీఐ, ఫోన్ పే తదితర మార్గాల్లో నగదు బదిలీ చేయించుకున్నట్లు కేసు పత్రాల్లో ఉంది. ఈ కేసులో రూ.12,91,193 వసూలైనట్లు పోలీసులు తెలిపారు. మరో కేసులో పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ పలువురిని నమ్మించి రూ.11 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**గతంలోనూ కేసులు**

నిందితుడు శ్రీధర్‌పై గతంలోనూ పోలీస్ అధికారినంటూ






మోసాలకు పాల్పడినట్లు కేసులు నమోదైనట్లు పోలీసుల పత్రాల్లో పేర్కొన్నారు. గోదావరిఖని టౌన్, చిలకలగూడ పోలీస్ స్టేషన్లలో 2016, 2017 సంవత్సరాల్లో కేసులు నమోదైనట్లు తెలిపారు.

**పోలీసుల హెచ్చరిక**

పోలీస్ లేదా ప్రభుత్వ ఉద్యోగాలు, బదిలీలు, ఇతర అధికారిక



పనులు చేయిస్తామని చెప్పే వ్యక్తులకు డబ్బులు ఇవ్వవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ముఖ్యంగా ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయని చెప్పేవారి మాటలను నమ్మే ముందు సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరించుకోవాలని సూచించారు.కేసుల దర్యాప్తు మేడ్చల్ జోన్ పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# ప్రజలకు విశ్వసనీయమైన సర్వే.సమాచారాన్ని అందించడమే లక్ష్యంతో పునఃసర్వే

- లైసెన్స్‌డ్ సర్వేయర్లను భూ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం
- పునఃసర్వే పని కోసం 20 మంది అర్హులైన అభ్యర్థులకు లైసెన్సులు జారీ
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ బ్యూరో ప్రజావాణి.ఆగస్టు14** ప్రజలకు విశ్వసనీయమైన సర్వే సమాచారాన్ని అందించడమే లక్ష్యంతో పునఃసర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ లైసెన్స్ సర్వేయర్లను ఆదేశించారు.
కలెక్టర్.కార్యాలయంలో జిల్లాలో పునఃసర్వే పనులు చేపట్టేందుకు నిర్దేశిత అర్హత.శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 20 మంది అర్హులైన అభ్యర్థులకు సర్వే భూ రికార్డుల శాఖకు చెందిన సంబంధిత అధికారుల సమక్షంలో ఎంపికైన అభ్యర్థులకు లైసెన్సులను లాంఛనంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి రికార్డులను నవీకరించడం మెరుగుపరచడం, ఖచ్చితమైన సర్వే సరిహద్దులను స్థాపించడం, భూ యజమానులకు, ప్రజలకు విశ్వసనీయమైన సర్వే. సమాచారాన్ని అందించడం అనే లక్ష్యంతో పునఃసర్వే



కార్యక్రమాన్ని చేపట్టాలని,.లైసెన్స్ పొందిన సర్వే అభ్యర్థులు, సర్వే భూ రికార్డుల శాఖ నిర్దేశించిన సాంకేతిక విధానాలు, నియమాలు సూచనల ప్రకారం పునఃసర్వే కార్యకలాపాలను నిర్వహించడంలో సహాయపడతారని. సర్వేయర్లు తమ విధులను నిష్పక్షపాతంగా, కచ్చితంగా పారదర్శకంగా నిర్వర్తించాలని, అలాగే రెవెన్యూ మరియు సర్వే శాఖ.అధికారులకు.సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, సంబంధిత ల్యాండ్ సర్వీస్ సిబ్బంది లైసెన్స్ సర్వేయర్లు పాల్గొన్నారు





# బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ

- సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో 3 లక్షల నిధులతో స్టేజి షెడ్, విద్యార్థులకు దుస్తులు పంపిణీ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంద సంజీవరెడ్డి, మీసాల కృష్ణ

**మేడిపల్లి ఆగస్టు 14( మన ప్రజావాణి)** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో మంద సంజీవరెడ్డి చొరవతో తమ వంతు సామాజిక బాధ్యతగా నిరుపేద విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహిం చేందుకు వీలుగా స్టేజ్ పైన రేకుల షెడ్డు నిర్మాణం,అదేవిధంగా విద్యార్థులకు ప్రత్యేకమైన స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి,బోడుప్పల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త చక్రపాణి గౌడ్,శ్రీధర్ గౌడ్ మైసగళ్ళ శ్రీకాంత్,ఉప్పరి విజయ్ తదితరులు పాల్గొని విద్యార్థులకు



డ్రస్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ సుమారు 3 లక్షలు నిధులు కేటాయించిన సదర్ ల్యాండ్ గ్లోబల్ హెల్త్ కేర్ సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు




తెలిపారు.విద్యార్థులు పట్టుదలతో ఉత్తమ విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సదర్ ల్యాండ్ వైస్ ప్రెసిడెంట్ వీర రాఘవన్,శివ బాల శ్రీనివాస్,మారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల రిటైర్డ్ ఎడ్మాస్టర్ రవికుమార్,హెడ్మాస్టర్ అశోక్ కుమార్,ఉపాధ్యాయులు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి... !

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు.
మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని



ఆదేశించారు.ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్,



డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటలీలో జరిగిన స్పెల్లింగ్ అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన కౌనిక్ వర్ధన్ కు వంగపెల్లి గ్రామవాసులు ఘన స్వాగతం పలికారు

**ప్రజావాణి ఆగస్టు 14** కమలాపూర్ మండల్ వంగపల్లి రజక బిడ్డ దేవరాజు కౌనిక్ వర్ధన్ ఇటలీలో జరిగిన శైలి అంతర్జాతీయ పోటీలో పాల్గొని 13వ స్థానంలో నిలిచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వంగపల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దేవరాజు కౌనిక్ వర్ధన్ ను సన్మానం చేసి గౌరవించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమార్ స్వామి గ్రామ వార్డు సభ్యులు ఎల్కటి అనిల్ ఎలికటి వనిత అశోక్ గ్రామ సీనియర్ నాయకులు ఆకునూరు సాంబయ్య చిలువేరు రవి సాయి కృష్ణ ఐలయ్య పరుశరాములు పుల్ల శోభన్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు

# దేవాలయ భూముల పరిరక్షణకు పాటుపడాలి



**అత్మకూరు, ఆగస్టు 14 ( ప్రజావాణి ))**ఆత్మకూరు దేవాలయాల భూముల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ నందనం కవిత సూచించారు. శుక్రవారం ఆత్మకూరు లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న భూములపై దామెర ఆత్మకూరు మండలాల అర్షకులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయాలకు ఉన్న భూములు తదితర వాటి గురించి సమగ్రంగా చర్చించారు ఆలయాల భూముల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయాలకు చెందిన భూములు అర్చకుల ఆధీనంలోనే ఉండాలని అన్నారు ఆక్రమణకు గురైన భూములను సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆలయ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు చేసుకుంటామని స్పష్టం చేశారు. సమావేశంలో అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి కొల్లుపాక వీర మల్లయ్య వర్షనూరు రవీందర్ తదితరులు పాల్గొన్నారుద

# దుబ్బాక పట్టణం చెల్లాపూర్ లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం...

**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం :**లబ్ధిదారులు దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ మట్ట లావణ్య కిషన్ రెడ్డి గార్లకు శుభాకాంక్షలు తెలిపిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి.దుబ్బాక పట్టణ కేంద్ర పరిధిలోని చెల్లాపూర్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహాలకు ఈరోజు సామూహిక గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరవేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 14 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్--జోగిపేట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆహ్వానం మేరకు విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, అందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులపై విద్యా ఖర్చుల భారం తగ్గించి, వారికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అందోల్–జోగిపేట మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), వార్డు కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్ పాల్గొని విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు.ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన లెక్చరర్లు విట్టల్, శ్రీనివాస్, బాలాజీతో పాటు ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించిన అధ్యాపకులు, సుమారు 480 మంది విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారుద

# వెల్దండలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గరిడేపల్లి, ఆగస్టు 14 (ప్రజావాణి):**మండల పరిధిలోని వెల్దండ గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోదాటి సైదులు (45), తండ్రి వెంకన్న, కౌలుకు తీసుకున్న పొలంలో పచ్చిగడ్డి కోసేందుకు వెళ్లాడు. పొలంలో గడ్డి కోస్తున్న సమయంలో విద్యుత్ మోటార్‌కు సంబంధించిన వైరు కొడవలికి తగిలి తెగిపోవడంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రవాహం ఏర్పడి సైదులుకు తీవ్ర విద్యుత్ షాక్ తగిలింది. ఈ ప్రమాదంలో సైదులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని విషాదంలో మునిగిపోయారు.మృతుడి భార్య రమాదేవి (35) తెలిపిన వివరాల ప్రకారం.. సైదులు కౌలు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న సైదులు అకస్మాత్తుగా మృతి చెందడంతో భార్య, కుమార్తెలు కన్నీరుమున్నీరుగా విలపించారు. కుటుంబ సభ్యుల రోదనలు గ్రామంలో విషాదాన్ని నింపాయి.



పొలాల్లో విద్యుత్ మోటార్లకు సంబంధించిన వైర్లు, విద్యుత్ పరికరాల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులు సూచించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను వెంటనే సరిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## 'హర్ ఘర్ తిరంగా'లో భాగంగా రాయికల్ పట్టణంలో జాతీయ జెండాల పంపిణీ



**రాయికల్, ఆగస్టు 14 (ప్రజావాణి):**భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయికల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటుకం రవీందర్, వైస్ చైర్మన్ తురగ సౌజన్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంప ఆనందం ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలని, దేశభక్తిని చాటేందుకు ప్రతి ఒక్కరూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు, మైనార్టీ సోదరులు, నాయకులు, యువకులు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వాసం ప్రసాద్,చింత అశోక్, చందా సురేష్, మచ్చ శేఖర్,సత్యనారాయణ, ఆశన్న మరియు ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆడెపు రాజమౌళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎల్ నినో ప్రభావం వల్ల తక్కువ వర్షపాతం పై రైతులకు అవగాహన కార్యక్రమం



**ప్రజావాణి శాయంపేట** మండలంలోని నేరేడుపల్లి క్లస్టర్ ప్రగతి సింగారం, అప్పయ్య పల్లి, నూర్జహాన్ పల్లి, వసంతపూర్, కాట్రపల్లి, రాజుపల్లి, సాధనపల్లి, సూర్యనాయక్ తండా, గ్రామాల రైతులకు ఎల్నినో కారణంగా వరి పంటలు సాగు తగ్గించి ఆరుతడి పంటలు పండించడం అవగాహన కల్పించడం వంటి కార్యక్రమం ఏ ఈ ఓ మరియు ఏవో సమక్షంలో ప్రగతి సింగారం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి రైతులు, సర్పంచులు, ఉపసర్పంచి లు, గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,నాయకులు, ప్రజాపతినిధులు, ఆదర్శ రైతులు, పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు ఈ క్రమంలో నేరేడుపల్లి క్లస్టర్ ఏ ఈ ఓ సానియా, సర్పంచ్ మాధరపు సరోజన, ఉప సర్పంచి దాసరి లక్ష్మారెడ్డి, వైద్యుల ఆదిరెడ్డి, గంగాడి సుధాకర్ రెడ్డి,ఆగ్రో సేవా ఫెర్టిలైజర్ రగోత్తం రెడ్డి,నవ యుగ సొసైటీ డైరెక్టర్ కర్ర ఆదిరెడ్డి,రైతులు మొదలగు వారు పాల్గొన్నారు

## పెద్ది స్వప్నను పరామర్శించిన ఎల్కతుర్తి గౌడ సంఘ నాయకులు జనగాని సురేశ్ గౌడ్..

- ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి జర్నలిస్ట్ ప్రవీణ్..
- పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని నివాళి..





**ఎల్కతుర్తి, ప్రజావాణి న్యూస్:-**తెలంగాణ ఉద్యమ నాయకుడు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఎల్కతుర్తి గౌడ సంఘ నాయకులు జనగాని సురేశ్ గౌడ్,ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శి ప్రవీణ్ అన్నారు. శుక్రవారం రోజున నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగ్రామంలోని వారి నివాసానికి వెళ్లి జనగాని సురేష్, ప్రవీణ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి సతీమణి పెద్ది స్వప్నను పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం కుటుంబానికే కాకుండా తెలంగాణ ఉద్యమానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన త్యాగాలు,ప్రజాసేవ,నిరంతర ప్రజా పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన ఆయన సేవలను నర్సంపేట ప్రజలు ఎప్పటికీ మరువరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు పాల్గొని స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## మండలంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలు





**చిలుకూరు ఆగస్టు14(ప్రజావాణి)::** చిలుకూరు మండలంలోని బేతవోలు,చిలుకూరులో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించి అనంతరం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అలసగాని జనార్ధన్,ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, బేతావోలు గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి శ్రీను, వార్డు మెంబర్లు షాకీర్, అల్లి ఉపేందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ అంబాల వెంకటి, దొడ్డ శ్రీను, శ్రీను, పాషా, లింగరాజు, చిలువేరు నరసయ్య, సైదులు, కాశయ్య, వెంకన్న, సైదులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా డి.శివ జన్మదిన వేడుకలు.






**నస్రుల్లాబాద్ ఆగస్టు 14 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో స్నేహితుల ఆధ్వర్యంలో ఘనంగా డి.శివ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగింది. స్నేహితుల నడుమ శాలువతో సన్మానం కేక్ కట్ చేసి. శివ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివ జన్మదిన వేడుకలు స్నేహితులు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. డి శివకుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని వేడుకున్నారు.. ఈ కార్యక్రమంలో స్నేహితులు, అభిమన్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృత తనిఖీలు

- స్వాతంత్ర్య వేడుకలకు పటిష్ట భద్రత







**మెదక్ బ్యూరో ప్రజావాణి ఆగస్టు 14:**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు శుక్రవారం మెదక్ పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మెదక్ బస్టాండ్, రైల్వే స్టేషన్, సినిమా థియేటర్లు, కలెక్టరేట్, కోర్టు ప్రాంగణంతో పాటు ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, పరిసరాలను తనిఖీ చేశారు. డాగ్ స్క్వాడ్ సిబ్బంది శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ సహాయంతో అనుమానాస్పద ప్రదేశాలను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో ఎస్సై విట్టల్, హెడ్ కానిస్టేబుళ్లు ఘస్సియొద్దీన్, రవీందర్, కానిస్టేబుళ్లు నర్సింలు, దుర్గ ప్రసాద్, రాజేష్ పాల్గొన్నారు.

## బసవేశ్వర--సంగమేశ్వర ప్రాజెక్టును పునరుద్ధరించాలి: మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 12 జోగిపేట్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ నియోజకవర్గానికి జీవనాధారంగా మారనున్న బసవేశ్వర--సంగమేశ్వర ప్రాజెక్టును పునరుద్ధరించి పూర్తి చేయాలని, తద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం అందోల్‌లోనిలక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నియోజకవర్గంలోని పెండింగ్ పనులకు వందల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనల సందర్భంగా నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించేవారని, ప్రస్తుత ముఖ్యమంత్రి పర్యటనలోనూ అందోల్ నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని క్రాంతి కిరణ్ విమర్శించారు. తమ హయాంలో మంజూరైన పలు అభివృద్ధి పనులను ప్రస్తుత ప్రభుత్వం అడ్డుకుందని ఆరోపించారు. నియోజకవర్గంలో ఒక్క రోడ్డు కూడా పూర్తిస్థాయిలో పూర్తి కాలేదని, రోడ్ల దుస్థితిపై ప్రజలు రోడ్లపై నాట్లు వేసి నిరసనలు తెలుపుతున్నారని అన్నారు. సింగూరు ప్రాజెక్టును ఎండబెట్టారని ఆయన ఆరోపించారు. రివర్‌మెంట్ పనులను వేసవిలో చేపట్టాల్సి ఉండగా వర్షాకాలంలో చేపట్టడం వల్ల ప్రాజెక్టు కింద ఉన్న రైతులు మరో ఏడాది నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల పనితీరు సరిగా లేదని ఆరోపించారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వందల కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టానని, ప్రస్తుతం మంత్రి ఉన్నప్పటికీ నియోజకవర్గానికి ఆశించిన స్థాయిలో నిధులు రావడం లేదని విమర్శించారు. నియోజకవర్గంలోని వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి పంపించినట్లు క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పి. నారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ నాగభూషణం, కౌన్సిలర్ రత్నం గౌడ్, పుల్కల్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, అందోల్ పార్టీ అధ్యక్షుడు చాపల వెంకన్న, సర్పంచ్ మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరేందర్, నాయకులు కర్ణాకర్, జిన్నా విజయ్‌కుమార్, ఇమ్రాన్,రొయ్యల సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పురుగుమందుల వినియోగంపై అవగాహన కార్యక్రమం



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**జగన్నాథపూర్ గ్రామంలో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అత్యంత ప్రమాదకరమైన పురుగుమందులు పురుగుమందుల మిశ్రమ వినియోగం వ్యక్తిగత రక్షణ పరికరాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఐ ప్రతినిధి వంగ రఘు మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన పురుగుమందుల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు పర్యావరణంపై పడే ప్రతికూల ప్రభావాలు అలాగే పురుగుమందుల మిశ్రమ వినియోగం వల్ల ఏర్పడే హానికర పరిస్థితులను రైతులకు వివరించారు. పురుగు మందులను సురక్షితంగా నిల్వ చేయడం సిఫారసు చేసిన మోతాదులను మాత్రమే ఉపయోగించడం లేబుల్‌పై ఉన్న సూచనలను తప్పనిసరిగా పాటించడం అవసరమని సూచించారు. పిచికారీ సమయంలో మాస్క్ గ్లౌజులు రక్షణ దుస్తులు వంటి పరికరాలను వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అగ్నాస్త్రం తయారీపై మెథడ్ డెమాన్స్ట్రేషన్ నిర్వహించారు. అగ్నాస్త్రం తయారీ విధానం సహజ పురుగుల నియంత్రణలో దాని వినియోగం గురించి రైతులకు ప్రత్యక్షంగా చూపించారు. రైతులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి సురక్షిత పురుగుమందుల వినియోగం పరికరాల అవసరం ప్రత్యామ్నాయ సహజ పురుగుల నియంత్రణ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో రైతులకు అగ్నాస్త్రం పంపిణీ చేసి పర్యావరణహిత సురక్షిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి ఏఈవో అనారిక బీసీఐ ప్రతినిధులు రావుల లత సురకంటి రజిత గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎస్సైలు కరుణాకర్ కు ఫేర్వెల్..రమేష్ కు వెల్కం!

- ఇనుగుర్తిలో ఘనంగా సన్మాన అభినందన వేడుక
- సార్ మీ సేవలు చిరకాలం గుర్తుంటాయి..
- అభినందించిన వక్తలు అంబేద్కర్ సంఘం ప్రతినిధులు





**ప్రజావాణి,ఇనుగుర్తి:**అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్కు తొలి ఎస్సైగా వచ్చి విశేష సేవలు అందించి బదిలీపై వెళ్లిన ఎస్సై గంగారపు కరుణాకర్ కు వీడ్కోలు,కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పి.నరేష్ ల కు స్వాగతం పలుకుతూ వేడుక ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గోపందాస్ కృష్ణ తో పాటు సంఘం ప్రతినిధులు, వివిధ గ్రామాల అభిమానులు నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు తమ్మడపల్లి కుమార్,దీకొండ వెంకన్న, గుజ్జునూరి బాబురావు, నీరుటి సామ్యూల్, గోపందాస్ కృష్ణ, పింగిలి శ్రీనివాస్, చిన్నాల కట్టయ్య ప్రభృతులు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి నూతన పోలీస్ స్టేషన్లో తొలి ఎస్సైగా కరుణాకర్ సార్ సమర్థవంతమైన బాధ్యతలు నిర్వర్తించారని కొనియాడారు. గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా యువతను సన్మార్గంలో నడిపించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అరైవ్ అలైవ్, రోడ్డు భద్రత, హెల్మెట్స్ ప్రాధాన్యం వివరిస్తూ బైక్ దారులను ధరించే విధంగా చైతన్యం తీసుకువచ్చారన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులు హమాలీల సమస్య పరిష్కారానికి కీలక పాత్ర పోషించారని అభినందించారు. ఎన్నికలను సమర్థవంతంగా శాంతియుత వాతావరణం లో జరిపించారన్నారు. ఏ సమస్య వచ్చినా వెంటనే చేరుకొని అదుపులోకి తెచ్చారని క్రైం రేటు తగ్గించారన్నారు. మీ సేవల ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరేష్ కు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా నడుచుకుంటామని తెలిపారు.

**ప్రజా సహకారం మరువలేనిది: ఎస్సై కరుణాకర్**

విధి నిర్వహణలో ఇనుగుర్తి మండల ప్రజలు ప్రజాప్రతినిధులు నాయకులు అందించిన సహకారంతోనే సమర్థవంతంగా విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని బదిలీపై వెళ్లిన ఎస్సై కరుణాకర్ అన్నారు. మీ సహకారం మరువలేనిదన్నారు. ఇకముందు కూడా ఇదే సహకారాన్ని పోలీస్ శాఖకు అందిస్తూ శాంతియుతంగా ఉంటూ అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలని సూచించారు.

**విధి నిర్వహణలో రాజీ పడం: ఎస్సై నరేష్**

నూతన ఎస్సై నరేష్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రశ్నే లేదని,ఏ సమస్య వచ్చినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని స్పందించి వెంటనే చక్కదిద్దటానికి కృషి చేస్తామన్నారు. నేర రహిత మండలం గా రూపొందించు కోవడానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలోఈ కార్యక్రమంలో హరిచంద్,సత్తురి యాదగిరి దార్ల రామ్మూర్తి బేతమల్ల మనోజ్,,హరిచంద్,కొట్టం రాము, బైరు వినయ్ గౌడ్,పప్పుల వెంకన్న108,చేడుపాక యాకూబ్,గుండు నాగన్న, వెంకటేశ్వర్లు, పప్పుల వెంకన్న (టీచర్)బాలాజీ, సలీం,ప్రశాంత్,రహీం,యాకసాయిలు,మురళి,మహేందర్,శ్రీకాంత్ ,క్రాంతి,ఆమర్,విజయ్,సుధీర్,అయిలయ్య,బాలాజీ, సంఘం నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోరు బావి

- బండి శ్రీకాంత్ ను మర్యాదపూర్వకంగా సత్కరించిన
- పనులు ప్రారంభించినమున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణం పరిధిలోని 11వ వార్డులో పట్టణానికి రక్షణగా ఉన్నటువంటి శ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో బోరు బావి వేయిస్తున్నటువంటి బండి శ్రీకాంత్.ని మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి మున్సిపల్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ ప్రజలకు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో బోరు బావి నీరు మంచిగా పడాలని అలాగే ఆ తల్లి కృపాకటాక్షాలతో పట్టణ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ పొనగంటి విష్ణు,పొనగంటి రాము,శీలం శ్రీనివాస్,కొలుగూరి సురేష్,తూర్పాటి చందన శంకర్,మంద రాజేష్, పోనగంటి అంజయ్య, శివగంగ బోర్ వెల్స్ తూర్పాటి పోచయ్య,బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

# గజ్వేల్‌లో 200 పడకలతో సమగ్ర ద్వితీయ స్థాయి వైద్య సేవలు

- జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్.

**రాయపోల్ (కె. శ్రీనివాస్)ఆగస్టు 14 (ప్రజావాణి ):** గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతా-శిశు ఆసుపత్రుల ద్వారా మొత్తం 200 పడకల సామర్థ్యంతో సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, పరిసర ప్రాంతాల ప్రజలకు సమగ్ర ద్వితీయ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, మౌలిక వసతుల వివరాలను వెల్లడించారు.

బివివిధ విభాగాల్లో ప్రత్యేక వైద్య సేవలు'

100 పడకల జిల్లా ఆసుపత్రిలో ప్రసూతి, స్త్రీ వైద్య శాస్త్రం, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఇఎన్‌టీ, నేత్ర వైద్యం, అనస్థీషియా, రేడియాలజీ, డెంటల్, పాథాలజీ తదితర విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. అత్యవసర వైద్య సేవలతో పాటు రక్త నిల్వ కేంద్రం, డయాలసిస్, పాలియేటివ్ కేర్, ఆరోగ్యశ్రీ తదితర సేవలు కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

.మాతా-శిశు ఆసుపత్రిలో ప్రత్యేక సేవలు.



జిల్లా ఆసుపత్రికి అనుబంధంగా పనిచేస్తున్న 100 పడకల మాతా-శిశు ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులు, చిన్నారులకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడంతో పాటు నవజాత శిశు సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

.ఆధునిక వైద్య సదుపాయాలు.

ఆసుపత్రుల్లో స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ (SNCU), డెడికేటెడ్ పీడియాట్రిక్ కేర్ యూనిట్ (DPCU), ప్రయోగశాల పరీక్షలు, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే, ECG, రక్త నిల్వ కేంద్రం వంటి కీలక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సూపరింటెండెంట్ తెలిపారు. ప్రయోగశాలలో సుమారు 50 రకాల పరీక్షలు, T-Hub పరిధిలో సుమారు 50--55 రకాల పరీక్షలు నిర్వహించే సదుపాయం ఉందన్నారు.

అదనంగా ఫార్మసీ, ఇమ్యునైజేషన్ క్లినిక్లు, పాలియేటివ్ కేర్, డయాలసిస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అవసరమైన వైద్య సేవలు కొనసాగుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా గజ్వేల్‌లోనే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది కృషి చేస్తున్నారని డాక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. మన జిల్లా ఆసుపత్రి లో ఐసీయూ విభాగం లేనందుకు సీరియస్ గా ఉన్న కేసులను మాత్రమే మెరుగైన వైద్యం కొరకు ఉన్నత ఆసుపత్రి రెఫెర్ చేస్తామని తెలిపారు. ఇటీవల సాధారణ బదిలీలలో నర్సింగ్ విభాగం నుండి 13 మంది ఒకేసారి బదిలీ కావడం 2 మాత్రమే రావడం జరగటంతో సిబ్బంది కొరత తీవ్రంగా ఏర్పడింది ఇట్టి విషయం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవ చేయడం కొరకు మా వంతు మేము కృషి చేస్తున్నామని అన్నారు. ఆసుపత్రిలో ఇటువంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావచ్చని సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు.

# సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర హైకోర్టు స్టే ఎత్తివేయాలి



**ప్రజావాణి ఆగస్టు 14** ప్రజా సంఘాల నాయకుల డిమాండ్ సంక్షేమ పథకాల అమలుపై హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేయాలని స్వేరో రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి అంకెనపల్లి శిరీష ప్రవీణ్ ఆధ్వర్యంలో నిరసనగా ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె నిర్వహించిన కార్యక్రమానికి మద్దతుగా జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ అధ్యక్షుడు సందెల వెంకన్న ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మడుగుల ఊదేలు మరియు ఇతర ప్రజాసంఘాల నాయకులు తునికి సమ్మయ్య భక్తుల రాయలింగం మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాది ముబారక్ వంటి సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించడానికి సందర్భంగా నిర్వహించారు గత ప్రభుత్వ అమ్మలు పరిచిన సంక్షేమ పథకాలను నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది ఇట్టి పథకాల అమలుపై ఇవ్వడం ప్రభుత్వ అమలుపరిచిన సంక్షేమ పథకాలు నిలిపివేయాలని హైకోర్టు స్టే ఇవ్వడం జరిగింది ఇట్టి పథకాలు అమలుపై స్టే ఇవ్వడం పైన ప్రస్తుత ప్రభుత్వము ఏ మాత్రం పట్టింపు లేకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండటం సరైనటువంటి విధానం కాదని వెంటనే ప్రభుత్వం స్టే ఎత్తివేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు ఎన్నికల సందర్భాల్లో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 6 గ్యారంటీలను అమలు పరచడంతో పాటు గతంలో అమలుపరిచిన సంక్షేమ పథకాలను కొనసాగి చాల్సినటువంటి బాధ్యత నేటి ప్రభుత్వం పైన ఉందని పేర్కొంటూ సంక్షేమ పథకాలు అమలు పరచడంలో గత ప్రభుత్వం కన్నా తా మేము తక్కువ కాదని రాష్ట్ర ప్రభుత్వం నిరూపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ విజయవంతం

- జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం
- బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు





**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)**కరీంనగర్ జిల్లాలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు రాజేష్ ఠాకూర్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిని మల్లేశం ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారుజిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు అనంతరం మాజీ కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి నిమర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు పార్టీ కోసం ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలిపారు.దేశ స్వాతంత్ర్య స్ఫూర్తినిజాతీయ ఐక్యతను ప్రజల్లో మరింతగా పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలతో దేశభక్తి నినాదాలు చేస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించేలా ఈ కార్యక్రమం సాగింది. పార్టీ నాయకులు అడువల శ్రీధర్ రాయబారపు సురేష్,గణేష్ కార్యకర్తల సమిష్టి కృషితో హర్ ఘర్ తిరంగా ర్యాలీని విజయవంతంగా ముగించుకున్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చెయ్యాలి వేతనాలు పెంచాలనిఎంపీడీవో కి వినతి పత్రం

- ఆగస్టు 19 నా రాష్ట్రవ్యాప్త గ్రామపంచాయతీ కార్మికుల రిలే దీక్ష
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పులశంకర్
- యునియన్ మండల అధ్యక్షులు ఏండిగా రవీందర్రావు కోశాధికారి మేక మల్ల రాము



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)** జమ్మికుంట మండలం ఎంపీడబ్ల్యా వర్కర్స్ అందరు పాల్గొంటున్నారని జమ్మికుంట ఎంపీడీవో కి నోటీసు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పులశంకర్. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా ఆగస్టు 18 -19 తేదీలలో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలనిఆన్లైన్లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్లో జీతాలు జమ చేయాలనిదహన సంస్కరణ ఖర్చులు కార్మికునికి 30 వేల రూపాయలు ఇవ్వాలనితదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర యూనియన్ పిలుపులో భాగంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 19వ తేదీన రిలే దీక్ష కూర్చును ఉన్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సాగర్ల కుమార్ యునియన్ మండలాధ్యక్షులు ఏండిగా రవీందర్రావు కోశాధికారి మేక మల్ల రాము ఈర్ల నాగరాజు అశోకు తదితరులు పాల్గొన్నారు

# సీఎం గారు.. మా సమస్యలు పరిష్కరించండి: బిఆర్ఎస్ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

- ఉమ్మడి జిన్నారం ప్రాంత దీర్ఘకాలిక సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి వినతి
- జిన్నారం, జంగంపేట రైతులకు పరిహారంతో పాటు 600 గజాల స్థలాలు కేటాయించాలి
- అనంతారం 169 ఎకరాల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి
- అన్నారం సర్వే నంబర్ 261 రైతులకు పట్టా ధ్రువపత్రాలు ఇవ్వాలి
- కానుకుంట 8 కిలోమీటర్ల రహదారి పనులను వెంటనే ప్రారంభించాలి
- గుమ్మడిదలలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలి



**జిన్నారం, ఆగస్టు 14 (ప్రజావాణి):** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఉమ్మడి జిన్నారం ప్రాంతంలోని దీర్ఘకాలిక సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పలు అంశాలపై వినతిని అందించారు. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని రైతుల భూ సమస్యలు, రహదారి, వైద్య సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

రైతులకు పరిహారం, 600 గజాల స్థలాలు

జిన్నారం మండల కేంద్రం, జంగంపేట గ్రామాల్లో రైతుల అసైన్డ్ భూములను టీజీఐఐసీకి కేటాయించిన నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బాధిత రైతులకు పరిహారంతో పాటు 600 గజాల స్థలాలను తక్షణమే కేటాయించి న్యాయం చేయాలని గోవర్ధన్‌రెడ్డి కోరారు.

అనంతారం భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

గుమ్మడిదల మండలం అనంతారం పరిధిలోని సర్వే నంబర్ 173లో 59 ఎకరాలు, సర్వే నంబర్లు 174/1 నుంచి 174/10 వరకు 110 ఎకరాల పట్టా భూములు నిషేధిత జాబితాలో ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మొత్తం 169 ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అన్నారం రైతులకు పట్టాలు ఇవ్వాలిలి

అన్నారం సర్వే నంబర్ 261లోని 118 ఎకరాల భూములకు సంబంధించి రైతులకు తక్షణమే పట్టా ధ్రువపత్రాలు మంజూరు చేయాలని కోరారు. టీజీఐఐసీ నిర్ణయాన్ని ఉపసంహరించుకుని భూ సమస్యను పూర్తిగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కానుకుంట రోడ్డు పనులు ప్రారంభించాలిలి

గుమ్మడిదల మండల కేంద్రం నుంచి కానుకుంట వరకు 8 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాలకు ఈ రహదారి కీలకంగా ఉన్నందున టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా సీఎం చొరవ తీసుకోవాలని కోరారు.

100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలిలి

వేగంగా అభివృద్ధి చెందుతున్న గుమ్మడిదలలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించి స్థల పరిశీలన చేయించారని, మంత్రి వివేక్ వెంకటస్వామికి కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఆసుపత్రిని మంజూరు చేయాలని కోరారు. ఆసుపత్రి ఏర్పాటుతో స్థానిక ప్రజలతో పాటు 765డీ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి కూడా వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

సీఎం సానుకూలంగా స్పందించాలి

ఉమ్మడి జిన్నారం ప్రాంత ప్రజలు, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఐదు ప్రధాన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని గోవర్ధన్‌రెడ్డి కోరారు.

సీఎం పర్యటన సందర్భంగా సమస్యలపై సానుకూల ప్రకటన చేసి ప్రజలకు ఊరట కల్పించాలని ఆకాంక్షించారు.

# విధి నిర్వహణలో మృతి చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌కు నివాళి




**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 14. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో, విద్యుత్ తీగలకు బలైన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్ కుమార్ మృతికి, మహబూబాబాద్ జిల్లా అటవీ శాఖ సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తగూడ, గంగారం, గూడూరు మండలాల అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం నవీన్ కుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. విధి నిర్వహణలో సహచరుడిని కోల్పోవడం తీరని లోటని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

# అటవీ మాంసాన్ని విక్రయిస్తున్న భూక్య ఈర్య అరెస్ట్

- జడ్జి ముందు హాజరు, రిమాండ్ కు తరలింపు





**గూడూరు మండల ప్రతినిధి:- ఆగస్టు 14. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని చిన్న ఎల్లాపూర్ గ్రామానికి చెందిన భూక్య ఈర్య, తండ్రి చంద్రు తనకు ఉన్నటువంటి పామాయిల్ తోటలో అడవి పందులు వస్తున్నాయనే నెపంతో, ఉచ్చులను ఏర్పాటు చేసి అందులో చిక్కిన అటవీ పందిని, శుక్రవారం రోజున ఉదయం చంపి మాంసాన్ని విక్రయిస్తున్న తరుణంలో, పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఫారెస్ట్ శాఖ అధికారులు పామాయిల్ చుట్టూ ముట్టి, భూక్య ఈర్యను అదుపులోనికి తీసుకున్నారు. తదానంతరం అతనిపై కేసు నమోదు చేసి, కోర్టులో జడ్జి ముందు హాజరు పరచగా అతనికి 14 రోజుల రిమాండ్ ను విధించి జైలుకు తరలించారు. తధానంతరం ఫారెస్ట్ అధికారి ప్రసాద రావు మాట్లాడుతూ.. ఎవరు కూడా అడవి జంతువులను వేటాడకూడదని! గతంలో కూడా చుక్కల దుప్పిని వేటాడిన వేటగాళ్లను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి జడ్జి ముందు హాజరు పరిచి, రిమాండ్ కు తరలించిన విషయాన్ని గుర్తుకు చేశారు. ఈ విషయంలో ఎవరు అతిథులుకారని అడవి జంతువులను వేటాడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో భాగంగానే నేడు భూక్య ఈర్య ను కూడా రిమాండ్ కు తరలించడం జరిగిందని గుర్తు చేశారు. ఇలాంటి తప్పిదాలను చేసి శిక్షార్హులు కాకూడదని, వార్త పత్రికల ద్వారా గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రావణమాసం తొలి శుక్రవారం గోదా అమ్మవారికి విశేష ప్రత్యేక పూజలు

- పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణలువిష్ణు సహస్రనామ పారాయణం
- భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థన



**జమ్మికుంట ఆగస్టు 14 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని భగవద్గీత జ్ఞాన మందిరంలో శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా గోదా అమ్మవారి తిరు నక్షత్ర వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి పంచామృతాలతో విశేషఅభిషేకంచేశారుఅమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక అర్చనలునిర్వహించారుఅనంతరం భక్తుల సమక్షంలో విష్ణు సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గోదా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకపూజలుచేశారుశ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో మహిళా భక్తులు ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారుఆలయ ప్రాంగణం భక్తుల రాకతో సందడిగా మారింది పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారుగోదా అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవద్గీత జ్ఞాన మందిరం నిర్వాహకులు ఆకాంక్షించారు అమ్మవారి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు

# స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు అయినా పేదరికమే

- బహుజన సమాజ్ పార్టీ ముదిగొండ మండల అధ్యక్షులు బంక వీరభద్రం



**మన ప్రజావాణి మధిర ఆర్ సి ఆగస్టు 14ి:** ముదిగొండ మండల బీఎస్పీ కార్యాలయంలో బంక వీరభద్రం మాట్లాడుతూ 80 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా పేదరికం ఇంకా తిండిలెక ఇబ్బంది పడుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం క్రిస్టియన్ ప్రజలు 78 స్వతంత్ర భారతదేశంలో ఈ దేశంలో 85% ప్రజలకు ఇంకా స్వతంత్రం రాలేదు ఈ దేశంలో ఉన్న భూములు వ్యాపారాలు డబ్బులు దేశ సంపద అన్ని అగ్రవర్ణ ప్రజల చేతుల్లోనే ఉన్నది దేశ సంపదంత 15% అగ్రవర్ణ చేతిలో పెట్టుకొని దేశంలో ఉన్న 85% ప్రజల స్వతంత్రం వచ్చిందంటే ఎట్లా నమ్మాలి అందుకనే ఈ దేశ బహుజనులు మూలవాసులైన 85% ప్రజలకి స్వతంత్రం రాలేదని ఇంకా ఈ దేశంలో కుల వ్యవస్థ పోలేదు మత వ్యవస్థ పోలేదు అంటరానితనం పోలేదు పేదోడి మీద డబ్బులున్నోడు పెత్తనం పోలేదు ఈ దేశంలో సంపదంత 85% ఉన్న ప్రజలకు సమపాలంగా పంపిణీ జరిగినప్పుడే నిజమైన స్వతంత్రం వచ్చినట్టు అన్నారు

# పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ పంపిణీ

**చిలుకూరు ఆగస్టు14 (ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం స్కూల్ యూనిఫామ్ ను సర్పంచ్ కొల్లు పుల్లమ్మ, హెడ్మాస్టర్ యలగొండ శ్రీనివాస్, విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగమ్మ, కొల్లు నాగయ్య, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




# పోత్కపల్లిలో నింగినంటిన దేశభక్తి ఉత్సాహం.

- కన్నులపండువగా 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ
- త్రివర్ణ పతాకాలతో మార్మోగిన గ్రామ వీధులు.. ఘనంగా నిర్వహించిన బీజేవైఎం శ్రేణులు



**పోత్కపల్లి/పెద్దపల్లి ఆగస్ట్ 14 ప్రజావాణి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో బైక్ ర్యాలీ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా సాగింది. బీజేవైఎం పెద్దపల్లి జిల్లా నాయకులు, హర్ ఘర్ తిరంగా ఓదెల మండల కన్వీనర్ పుల్లూరి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో పార్టీ శ్రేణులు, స్థానిక యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. చేతిలో జాతీయ జెండాలు చేతబూని, దేశభక్తి నినాదాలు చేస్తూ ద్విచక్ర వాహనాలపై నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా సాగారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని, ఐక్యతను మరియు సమగ్రతను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. త్రివర్ణ పతాకాలతో వీధులన్నీ శోభాయమానంగా మారి, గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై గౌరవప్రదంగా జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులు, మహనీయుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామస్థులకు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బైక్ ర్యాలీలో ఓదెల మండల బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువకులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# పంచాయతీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- వీసీలో పిఆర్ అండ్ ఆర్డీ కమిషనర్
- హాజరైన జైపూర్ మండల సర్పంచ్‌లు, అధికారులు



**జైపూర్, ఆగస్టు 14,ప్రజావాణి:** గ్రామ పంచాయతీల్లో పాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (PR & RD) కమిషనర్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ మేడమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (ఎజ) సమావేశానికి జైపూర్ మండల పరిధిలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు హాజరయ్యారు.
ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో అమలవుతున్న పలు కీలక అంశాలపై కమిషనర్ విస్తృతంగా సమీక్షించి, అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.
సమీక్షించిన ముఖ్య అంశాలు: చేయూత పెన్షన్లు: అర్హులైన లబ్ధిదారులందరికీ చేయూత పెన్షన్లు సక్రమంగా, సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు (జఖీజ): కేంద్ర ఆర్థిక సంఘం నుండి మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం వినియోగిస్తూ, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన , అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పంచాయతీ పరిపాలన: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, ఆస్తుల నమోదు, ఇతర పరిపాలనాపరమైన అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పాలనను సులభతరం చేయాలని పేర్కొన్నారు. సమావేశానంతరం స్థానిక అధికారులు మాట్లాడుతూ.. వీడియో కాన్ఫరెన్స్‌లో కమిషనర్ జారీ చేసిన ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో తక్షణమే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.

# క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు చికిత్స చేయించుకోవాలి

- మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా వైద్యాధికారి డా ఆనంద్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు చేపడుతున్న చర్యల్లో భాగంగా స్వాస్థ్య నగరం స్టీరింగ్ కమిటీ రౌండ్‌టేబుల్ సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. ఈ సమావేశంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి
డా. కె. ఆనంద్ పాల్గొని, జిల్లాలో నిర్వహిస్తున్న క్షయ వ్యాధి ఇంటింటి క్రియాశీల కేసుల గుర్తింపు కార్యక్రమం పరిశోధన పురోగతిపై చర్చించారు పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపాలిటీల పరిధిలోని 72 వార్డుల్లో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఈ సర్వే ద్వారా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను ముందుగానే గుర్తించి, అవసరమైన పరీక్షలు నిర్వహించి వ్యాధిని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేందుకు రెండు రకాల స్క్రీనింగ్ విధానాలను ఉపయోగిస్తున్నారు. మొదటి విధానంలో చేతితో తీసుకెళ్లగల ఎక్స్‌రే పరికరాల ద్వారా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహిస్తున్నారు. రెండవ విధానంలో క్వాంటిప్లస్ పరీక్ష ద్వారా స్క్రీనింగ్ చేస్తున్నారు. స్క్రీనింగ్‌లో అనుమానితులుగా గుర్తించబడిన వారికి తదుపరి నిర్ధారణ కోసం పరీక్షలు నిర్వహించనున్నారు.
ఈ సందర్భంగా డి ఎం ఎచ్ ఓ
డా. కె. ఆనంద్ మాట్లాడుతూ, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి కుటుంబం ఇంటింటి సర్వేలో తప్పనిసరిగా పాల్గొని, తమ కుటుంబ సభ్యుల క్షయ వ్యాధి ఆరోగ్య



స్థితిని తెలుసుకోవాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వివరాలు అందించి, సూచించిన పరీక్షలకు సహకరించాలని తెలిపారు.
క్షయ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, నిర్ధారణ అనంతరం తగిన చికిత్స అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చని డా. ఆనంద్ తెలిపారు. కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా దీర్ఘకాలిక దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.
ఎంపిక చేసిన మున్సిపల్ ప్రాంతాల్లో సమాజవ్యాప్తంగా క్షయ వ్యాధి క్రియాశీల కేసులను గుర్తించే విధానాల ద్వారా టి బి ప్రాబల్యాన్ని తగ్గించడంలో రెండు విభిన్న స్క్రీనింగ్ విధానాల ప్రభావాన్ని అంచనా వేయడం ఈ పరిశోధన ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు.



సమావేశంలో పరిశోధనకు సంబంధించిన మధ్యంతర విశ్లేషణ, అధ్యయన ప్రక్రియ, చికిత్సా దశల విశ్లేషణ, గుణాత్మక సమాచారంతో లభించిన అంశాలు తదితర విషయాలపై చర్చించారు. అలాగే పరిశోధన నాణ్యతను మెరుగుపరిచేందుకు సిబ్బందికి శిక్షణ, అవగాహన కమ్యూనికేషన్ కార్యక్రమాలు సమాచార నిర్వహణ వ్యవస్థ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో క్షయ వ్యాధి నియంత్రణకు ప్రభుత్వం ఆరోగ్య శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని డా. కె. ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, అవసరమైన పరీక్షలు చేయించుకుని తమ ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిషనర్ వర్చువల్‌గా పాల్గొన్నారు. అలాగే డైరెక్టర్ డా. రాజేశం, డా. శ్రీదేవి, ది యూనియన్ సంస్థ హెడ్ ఆఫ్ ప్రోగ్రామ్స్ డా. అర్చనా బెరి తదితర అధికారులు, సాంకేతిక కార్యక్రమ నిపుణులు పాల్గొన్నారు.

# నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల పట్ల వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలి

- ఉమ్మడి జిల్లా జోనల్ అధికారిణి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి.

**హుజూర్నగర్ ఆగస్టు 14 (ప్రజావాణి) :** ఉమ్మడి జిల్లా జోనల్ అధికారిణి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు హుజూర్నగర్ పట్టణంలోని పలు కిరాణా షాపులు, సూపర్ మార్కెట్లు, హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న పలు అనుమానాస్పద రంగులు గల పప్పులు, కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ అయిన) ఆహార వస్తువులు, ప్రభుత్వం నిషేధించిన టొబాకో మరియు నికోటిన్ ఉత్పత్తులపై విస్తృతంగా సోదాలు చేపట్టారు. ఇందులో భాగంగా కొన్ని షాప్స్, హోటల్స్ లలో అనుమానాస్పద ఆహార నమూనాలను (శాంపిల్స్) సేకరించి, ల్యాబ్ పరీక్షల నిమిత్తం పంపినట్లు అధికారులు తెలిపారు. ప్రతి చిన్న, పెద్ద ఆహార వ్యాపారులు , హోటల్ నిర్వాహకులు తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ అధికారుల వద్ద లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్స్ పొందాలి. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే రంగుల ఆహార పదార్థాలు, లూస్ టీ పౌడర్స్,లూస్ ఆయిల్స్, గడువు ముగిసిన వస్తువులను విక్రయించరాదు.



ప్రభుత్వం నిషేధించిన గుట్కా, టొబాకో, నికోటిన్ ప్రొడక్ట్స్ అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయి. హోటళ్లు మరియు కిరాణా షాపులలో నిల్వ ఉంచే ఆహార పదార్థాల వద్ద పూర్తి పరిశుభ్రత పాటించాలి. ఇటీవల కాలంలో కొంతమంది తాము ఫుడ్ ఇన్‌స్పెక్టర్లమంటూ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ, డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి స్థానిక వ్యాపారులను పిలిపించి విచారణ జరిపారు. ఎవరైనా అధికారులు తనిఖీలకు వస్తే వారి గుర్తింపు కార్డులను



(ఐడి కార్డ్స్) అడిగి ధృవీకరించుకోవాలని సూచించారు. నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ ఇచ్చే లైసెన్సులు చెల్లుబాటు కావని, అటువంటి నకిలీ లైసెన్సులు రిజిస్ట్రేషన్లు ఇచ్చే నకిలీ ఫుడ్ ఇన్స్పెక్టర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ ఎవరైనా నకిలీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు వచ్చి బెదిరింపులకు పాల్పడితే, వ్యాపారులు భయపడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారులకు గానీ ఫిర్యాదు చేయాలని ఆమె కోరారు. ఈ తనిఖీల్లో స్థానిక ఫుడ్ సేఫ్టీ అధికారులు, బి ప్రభాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో మంచి నీటి డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

- ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** మంచినీటి, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజని కోరిన పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని కాలనీలలో నిత్యం ఎదుర్కొంటున్న మంచినీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజను శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నియోజకవర్గంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మంచినీరు, డ్రైనేజీ, వర్షపు నీరు తరలింపుకు పైపు లైన్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పనులను సకాలంలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై మెట్రో వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ గారు సానుకూలంగా స్పందించారు ఈడీ పంకజ దృష్టికి తీసుకెళ్లిన సమస్యల వివరాలు ఉప్పల్ లక్ష్మీనారాయణకాలనీలోని ట్రంక్ సీవర్ లైన్‌కు అనుసంధానించేందుకు సీవరేజ్ లైన్ వేయడానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చడం. ఉప్పల్ సాయిబాబా కాలనీలోని సీవరేజ్ లైన్ ఏర్పాటుకు ప్రతిపాదన. హనుమాన్ నగర్ లో సీవరేజ్



లైన్ సమస్య, నీటి కాలుష్య సమస్య పరిష్కారం,మ్యాన్‌హోల్స్‌కు ప్లాస్టరింగ్ చేయడం. రామంతాపూర్ శ్రీనివాసపురంలో నీటి సరఫరా వాల్వ్ మార్పు, స్ట్రీట్ నంబర్ 3, 4లో సీవరేజ్ లైన్ల మార్పు, కాలనీలో వర్షపు నీటి సంరక్షణ గుంతలు ఏర్పాటు రామంతాపూర్ లో గోఖలే నగర్ లో కాలుష్య సమస్యను నివారించేందుకు కొత్త నీటి సరఫరా పైప్‌లైన్ వేయడం .రామంతాపూర్ శ్రీనగర్ కాలనీలో సీవరేజ్ లైన్ల మార్పునకు సంబంధించిన సవరించిన అంచనాలు మల్లాపూర్, నోమా ఫంక్షన్ హాల్ ఎదురుగా ఓల్డ్ మల్లాపూర్ లో సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్య పరిష్కారం రామంతాపూర్ బాలకృష్ణ నగర్ కాలనీలో కొత్త సీవరేజ్ లైన్లకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలు; రూ.40 లక్షల అంచనా వ్యయం. రామంతాపూర్ వెంకట్ రెడ్డి నగర్ లో స్ట్రీట్ నంబర్ 20లో సీవరేజ్ సమస్యను పరిశీలించి పరిష్కరించడం. రామంతాపూర్ లోని ఏ డి ఆర్ ఎం ఆసుపత్రి నుంచి కొత్తగా



వేసిన రోడ్లపై సీవరేజ్ మ్యాన్‌హోల్స్‌ను పైకి ఎత్తడంకు సంబంధించిన ప్రతిపాదన లో పెండింగ్‌లో ఉంది ఉప్పల్ విజయపురి కాలనీ లో నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు. మల్లాపూర్ పిట్టల బస్తీలో నీటి సరఫరా జంక్షన్‌ను 300 మి.మీ. వ్యాసం నుంచి 100 మి.మీ. వ్యాసానికి మార్చడం ఉప్పల్ స్వరూప్ నగర్ ,వినాయక్ నగర్,కాలనీ లో సీవరేజ్ లైన్ల ఏర్పాటుకు సంబంధించిన పెండింగ్ ప్రతిపాదనలు
కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,దుబ్బ లక్ష్మ రెడ్డి ,జిలీల్ పాషా, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆకారం అరుణ్ పటేల్, సాయి కిరణ్ గౌడ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, సింగారం శ్రీశైలం,బొడుగే మల్లేష్, బాలరాజు గౌడ్, సచిన్, చింటూ, మరియు సౌత్ స్వరూప్ నగర్ , స్వరూప్ నగర్, న్యూ భరత్ నగర్, వినాయక్ నగర్, సాయిబాబా కాలనీ హనుమాన్ నగర్, లక్ష్మీనారాయణ కాలనీ, శక్తి నగర్, రామంతపూర్,మల్లాపూర్ వాసులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చిలుకూరు ఆగస్టు14 (ప్రజావాణి ) :** కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో మల్లయ్య యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కేక్ కట్ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు,అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు మండల నాయకులు షేక్ మీరా,రామచంద్రానగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుడిగం కిషోర్ కుమార్, నాయకులు బుడిగం కిరణ్ కుమార్, సుందరి లింగారావు పాల్గొన్నారు.

# నిజాంపేట, మండల చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్ గ్రామలకు డాంబర్ రోడ్డు పనులను పరిష్కరించాలి

- ప్రజల ఆరోగ్యాలు పట్టవా.
- విద్యార్థులు కాలేజీలకు స్కూళ్లకు వెళ్లేది ఎట్లా
- ప్రజా సమస్యల. మీద దృష్టి పెట్టండి.
- రోడ్లు అందుబాటులోకి తీసుకొచ్చి ప్ర జలకు రోడ్డు సమస్యలు పరిష్కరించి ప్రజలను ప్రాణాలను కాపాడండి
- రోడ్డు సౌకర్యాల సరిగా లేకపోతే .రవాణా నడిచేది ఎలా
- ప్రజలకు న్యాయం జరిగేది ఎట్లా
- ప్రజలకు.ఆపదొస్తే అంబులెన్స్ వస్తుందా గ్రామాలకు ఎందుకు ఈ వివక్ష
- ప్రభుత్వానికి డిమాండ్
- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి





**మెదక్ బ్యూరో ప్రజావాణి.ఆగస్టు 14** పద్మాదేవేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నస్కల్, నందగోకుల్, చల్మెడ గ్రామాల మీదుగా కమాన్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయని, అనంతరం తాము ఎన్నికల్లో ఓడిపోవడంతో రోడ్డు పనులను పట్టించుకునే వారు లేకుండా పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు గెలిచి ఏడాది పూర్తవుతున్నా రోడ్డు పనులపై దృష్టి.సారించలేదని ఆరోపించారు. దీంతో నస్కల్ గ్రామస్తులు నిరాహార దీక్ష చేపట్టగా, కేవలం నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపట్టి మిగిలిన రోడ్డు పనులను అర్థంతరంగా వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు

# పెద్దపల్లి లక్ష్మీనగర్‌లో 15 సీసీ కెమెరాలు ప్రారంభం చేసిన

- డి సి పి రాంరెడ్డి






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 14**కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఏర్పాటు.. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం పెద్దపల్లి టౌన్: కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా పెద్దపల్లి పట్టణంలోని లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కాలనీలో భద్రతను మరింత బలోపేతం చేయడంతో పాటు నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.కాలనీలోని ప్రధాన ప్రాంతాలు, రహదారులు, ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉండే ప్రదేశాలను కవర్ చేసే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందని, ఏదైనా అవాంఛనీయ ఘటన చోటుచేసుకున్నప్పుడు దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజీ కీలక ఆధారంగా ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు.ప్రజల భద్రత కోసం పోలీసులతో పాటు స్థానిక ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని డీసీపీ బి. రామ్‌రెడ్డి సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా పోలీసులకు, ప్రజలకు మధ్య మరింత సన్నిహిత సంబంధాలు ఏర్పడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్ఐ కె. నరేష్, స్థానిక కౌన్సిలర్ సుజాత క్రాంతికుమార్, లక్ష్మీనగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ తగాదాలు, డబ్బుల వ్యవహారాల్లో పోలీసులు జోక్యం చేసుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదు -- రామసింగు

**ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం**జన్నారం ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ జన్నారం మండలానికి రాజస్థాన్ నుంచి జీవనోపాధి కోసం వచ్చి, జన్నారంలో చిన్న ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న రామసింగు బాలాజీ తనను కొంతకాలంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రామసింగు తెలిపిన వివరాల ప్రకారం, తన ఎలక్ట్రికల్ షాపు నుంచి సుమారు రూ.4.50 లక్షల విలువైన ఇంటికి సంబంధించిన పైపులు, ఇతర సామగ్రి తీసుకున్న వ్యవహారంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణతో ఆర్థిక వివాదం ఏర్పడిందని తెలిపారు.గతంలో తాను లక్ష్మీనారాయణ వద్ద సుమారు రూ.5 లక్షలు అప్పుగా తీసుకుని, తిరిగి రూ.6.50 లక్షలు చెల్లించినట్లు రామసింగు పేర్కొన్నారు. అయినప్పటికీ తన షాపు నుంచి తీసుకున్న సామగ్రికి సంబంధించిన డబ్బుల విషయంలో తనపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, రాజకీయ పలుకుబడి ఉందని చెబుతూ తనను బెదిరించినట్లు రామసింగు ఆరోపించారు. ఈ వ్యవహారంలో తనకు న్యాయం చేయాల్సిన పోలీసులు సివిల్ తగాదా మరియు డబ్బుల లావాదేవీల విషయంలో జోక్యం చేసుకుని తనను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసి తనను పిలిపిస్తున్నారని,



కానిస్టేబుల్ ద్వారా కూడా స్టేషన్‌కు రావాలని చెప్పించారని రామసింగు ఆరోపించారు. ఇటీవల ఉదయం సుమారు 10 గంటల సమయంలో కానిస్టేబుల్ సురేష్ వచ్చి ఎస్ఐ గారు స్టేషన్‌కు రమ్మన్నారని చెప్పడంతో తాను పోలీస్ స్టేషన్‌కు వెళ్లినట్లు తెలిపారు.పోలీస్ స్టేషన్‌లో తనను కూర్చోబెట్టి, తనపై ఫిర్యాదు ఉందని, డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేసినట్లు రామసింగు ఆరోపించారు. గత 15 రోజులుగా పదేపదే పిలిపించడం వల్ల తాను మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నానని తెలిపారు.తాను ఉపాధి కోసం రాజస్థాన్ నుంచి జన్నారానికి వచ్చి చిన్న ఎలక్ట్రికల్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నానని, సివిల్ తగాదాలు మరియు డబ్బుల లావాదేవీల విషయంలో పోలీసుల జోక్యం కారణంగా తన జీవనోపాధికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రామసింగు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ వ్యవహారంలో జన్నారం పోలీస్ స్టేషన్ నుంచి తనకు, సంబంధిత వ్యక్తులకు వచ్చిన ఫోన్ కాల్స్, పోలీస్ స్టేషన్ సీసీ కెమెరా ఫుటేజీ, స్టేషన్ రికార్డులు మరియు ఇతర ఆధారాలను ఉన్నతాధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.అదేవిధంగా, 14వ తేదీన రామసింగును పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లిన ఘటనపై కూడా పూర్తి స్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.సివిల్ తగాదాలు, డబ్బుల లావాదేవీల విషయంలో చట్టపరమైన పరిధిని దాటి పోలీసులు జోక్యం చేసుకుని సాధారణ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు నిజమైతే, సంబంధిత అధికారులపై శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణి -- ఖానాపూర్ నియోజకవర్గం ప్రతినిధి దుర్గం లింగేశ్వర్ కోరారు.జన్నారం ఎస్ఐపై వచ్చిన ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, విచారణలో ఆరోపణలు నిజమని తేలితే తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అలాగే, రాజకీయ ఒత్తిళ్లు లేదా వ్యక్తిగత ఆర్థిక వివాదాల కారణంగా అమాయక ప్రజలు, కూలీలు, ఇతర ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వచ్చిన వ్యక్తులు ఇబ్బందులకు గురికాకుండా పోలీసులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# శవ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభించాలి

- ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యే కోరం కు సిపిఎం వినతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి, ఆగస్టు 14(ప్రజా వాణి)**కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్,శవ పరీక్ష కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి, సంబంధిత పారామెడిక్ సిబ్బందిని నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు.శుక్రవారం గార్ల మండల పర్యటనకు వచ్చిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సిపిఎం ఆధ్వర్యంలో ఆసుపత్రి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.సిహెచ్ సి ఆసుపత్రిలో మృతదేహాల భద్రత కోసం ఫ్రిజర్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ఆక్సిజన్ ప్లాంట్ సక్రమంగా పనిచేసేందుకు రోగుల వైద్యశీకు సరిపడా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్,జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు.ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన అనస్తీషియా,గైనకాలజీ పరికరాలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ యంత్రాన్ని,రోగులకు అత్యవసర సేవలు అందించేందుకు ఈసీజీ యంత్రాన్ని,దంత వైద్యానికి సంబంధించిన పరీక్ష పరికరాలను, అత్యవసర సేవల కోసం సి హెచ్ సి కి ప్రత్యేక అంబులెన్స్‌ను మంజూరు చేయాలని కోరారు.కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో అదనంగా ఐదుగురు వైద్యులను నియమించడం,రాంపురం కు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కు కృషిచేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను పూలమాలలు,శాలువతో ఘనంగా సత్కరించారు.

# బొమ్మ బొరుసు ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

- 13 మంది అరెస్ట్.. 6 గురు పరారీ
- 14 మొబైల్ ఫోన్లు, రూ.55,375 నగదు స్వాధీనం
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు,

**మెదక్ జిల్లా బ్యూరో ప్రజావాణి ఆగస్టు 14** అల్లాదుర్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కె.ఎన్.ఆర్. క్రషర్ వెనుక బొమ్మ బొరుసు ఆడుతున్న స్థావరంపై మెదక్ జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి, బొమ్మ బొరుసు ఆడుతున్న స్థావరంపై దాడి



నిర్వహించారు.ఈ దాడిలో బొమ్మ బొరుసు ఆడుతున్న 13 మందిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, మరో 6 గురు పోలీసులను చూసి అక్కడి నుంచి పరారైనట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన వారి వద్ద నుంచి 14 మొబైల్ ఫోన్లు, రూ.55,375 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బొమ్మ బొరుసు, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీహెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు.

# ఆయుష్ హౌస్ సర్జన్లు పి జి ల కోసం స్టైఫండ్ పెంపు

- ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి కి వినతి



**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఆయుష్ హౌస్ సర్జన్లు, పి జి ల స్టైపెండ్ పెంపు కోసం ఉప్పల్ ఎమ్మెల్యేకు వినతి తెలంగాణలో గత 10 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆయుష్ హౌస్ సర్జన్లు, పి జి ల స్టైపెండ్ పెంపు డిమాండ్‌పై కొనసాగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా హోమియోపతి పిజి లు, ఇంటర్న్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని కలిసిశుక్రవారం నాడు వినతిపత్రం అందజేశారు.గత పదేళ్లుగా కొనసాగుతున్న అన్యాయం, అసమానత, వివక్షకు పరిష్కారం చూపాలని వారు ఎమ్మెల్యే గారిని కోరారు. ఇతర వైద్య విభాగాలతో సమానంగా న్యాయమైన స్టైపెండ్ పెంపు కల్పించడంతో పాటు, ఇందుకు సంబంధించిన జి ఓ ను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, న్యాయం జరిగే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు మా డిమాండ్ ఒక్కటే న్యాయమైన స్టైపెండ్ పెంపు, వెంటనే జి ఓ విడుదల. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు.అని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వర్ రావు , శివ గౌడ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.

# కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో ఏడు రోజులుగా కరెంట్ లేక రోగులకు తీవ్ర ఇబ్బందులు

- టార్చ్ లైట్ల వెలుతురులో గర్భిణీలు ప్రసవాలు..
- కనీసం పేపర్లు లేక రోగుల చేతుల మీద రాతలు
- త్రాగు నీటి సదుపాయం లేక రోగుల ఇబ్బందులు
- లిఫ్ట్ సదుపాయం లేక బాలింతలు అవస్థలు
- శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తీవ్ర ఆందోళన..






**శేరిలింగంపల్లి,ఆగస్ట్14(మన సమగ్ర ప్రజావాణి):-**రంగారెడ్డి జిల్లా పరిధిలోని కొండాపూర్ జిల్లా ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,సౌకర్యాల లేమిపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులు ఎదుర్కొంటున్న కష్టాలపై వారు తీవ్రస్థాయిలో స్పందించారు.కొండాపూర్ ఆసుపత్రికి నిత్యం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వందలాది మంది నిరుపేద, మధ్యతరగతి రోగులు వైద్యం కోసం వస్తుంటారని,కానీ ఇక్కడ ఏడు రోజులుగా కరెంట్ సౌకర్యం లేదని,టార్చ్ లైట్ వెలుతురులో ప్రసవాలు చేస్తున్నారు.కనీసం పేపర్లు లేక గర్భిణీల చేతుల మీద బీపీ,షుగర్ లు రాస్తున్నారు,లిఫ్ట్ సౌకర్యం లేక 3 అంతస్తులు ఎక్కి బాలింతలు ఇబ్బంది పడుతున్నారు త్రాగు నీరు వసతులు లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు అని, తక్షణమే ఆసుపత్రిలో మౌలిక వసతులను మెరుగుపరిచి, పేద ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలే బొబ్బా నవతా రెడ్డి.బీఆర్ఎస్ నాయకురాలు,మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ బొబ్బా నవతా రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహణ, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.స్థానిక ఎం.ఏల్.ఏ కు ఏడు రోజులుగా కరెంట్ లేదు అన్న విషయం తెలియదా అని,ఎం.ఎల్.ఏ కి పేద ప్రజలంటే ఇంత నిర్లక్షమా అని ప్రశ్నించారు.ఎం.ఎల్.ఏ తక్షణమే స్పందించి,ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికనపరిష్కరించాలి.నిరుపేదలకు కార్పొరేట్ స్థాయికి దీటుగా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలి.రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదు. సమస్యలు పరిష్కరించని పక్షంలో బీఆర్ఎస్ పక్షాన రోగుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి,మరబోయిన రవి యాదవ్,మిద్దెల మల్ల రెడ్డి,అల్లఉద్దీన్ పటేల్,మమత,పొట్ట నరేందర్ యాదవ్,విజయ్ కుమార్ రెడ్డి,మొదలగు నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

# పట్టణంలో నూతన ఉడిపి హోటల్‌ను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,ఆగస్టు14:**పరిగి పట్టణంలో మిట్టకోడూర్ మాజీ ఎంపీటీసీ జాంగిర్ నూతనంగా ఏర్పాటు చేసిన “న్యూ జమ్ జమ్ ఫ్యామిలీ రెస్టారంట్ “ (నూతన ఉడిపి హోటల్‌ను) ప్రారంభోత్సవ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ సర్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి నూతన రెస్టారెంట్‌ను ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్‌ను పరిశీలించి,యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాపారంలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.రెస్టారెంట్ యాజమాన్యం ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని ఘనంగా సన్మానించి,ప్రారంభోత్సవానికి విచ్చేసి తమను ప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా వ్యాప్తంగా ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

**తిరుపతి, ఆగస్టు 14:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జాతీయ జెండా ర్యాలీలు ఘనంగా నిర్వహించారు.తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువతతో పాటు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండాలను చేతబూని దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీల్లో పాల్గొని జాతీయ ఐక్యతను చాటారు.నాయుడుపేటలో ఘనంగా తిరంగా ర్యాలీ

నాయుడుపేట పట్టణంలో గాంధీ మందిరం నుంచి అంబేద్కర్ విగ్రహం సెంటర్ వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీసు సిబ్బంది, విద్యార్థులు, యువత,



ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ దేశభక్తి నినాదాలు చేశారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన ర్యాలీల ద్వారా జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సేవ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రజల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు దేశభక్తి భావనను మరింత బలోపేతం చేయడమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా పోలీసు శాఖ పేర్కొంది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటుతూ దేశభక్తి, జాతీయ ఐక్యతను మరింత బలోపేతం చేయాలని కోరారు.

# గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అంకమ్మ ఆలయంలో వైభవంగా పూజలు




**చింతలపాలెం ఆగస్టు 14 (ప్రజావాణి ) :**స్థానిక మండల కేంద్రంలో గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అంకమ్మ దేవాలయంలో శుక్రవారం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలోని అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను నూతన పట్టు వస్త్రాలు మరియు పసుపుకొమ్ములతో నయనమనోహరంగా అలంకరించారు. పర్వదినం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకున్నారు. అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరిగింది. ఈ విశేష పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు నరసింహాచార్యులు, ఆలయ కమిటీచైర్మన్ తన్నీరు శివ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్‌చెరు నుంచి సీఎం సభకు భారీ జనసమీకరణ

- **స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కాట శ్రీనివాస్‌గౌడ్**

**పటాన్‌చెరు, ఆగస్టు 14 (ప్రజావాణి):** సంగారెడ్డిలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాల్గొనే స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమాయత్తమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ తన నివాసంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.సీఎం కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి



విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేస్తూ ప్రజలను పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలించేలా కృషి చేయాలని సూచించారు.అర్హులైన పేదలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం



చుట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా పేదలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాట శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

# అద్వానీ ఘటనను ఖండిస్తూ సత్యాగ్రహం




**ప్రజావాణి ఆగస్టు 14** అద్వానీలో డిసిసి ఆధ్వర్యంలో మల్లికార్జున కార్గే గారిని అవమానించేలా జరిగిన సంఘటనలు తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండ డిసిసి ఆధ్వర్యంలో ఉత్తరకాండ రాష్ట్రంలో ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున కార్య గారిని బిజెపి పార్టీ వారు కూల వివక్షతో అవమానించిన ఘటన తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ కు పూలమాలవేసి సత్యాగ్రహనిరసన నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఝాన్సీ రాణి రవీందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు

# సమ సమాజ నిర్మాణం కోసం పోరాడుతాం

- **అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాటు వేగవంతం చేయాలి**
- **రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతతో కమిటీల నిర్మాణం**
- **రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ**

**షాద్‌నగర్, ప్రజావాణిఆగస్టు 14:** మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం పోరాటాలు కొనసాగిస్తామని వీ౯ూ రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి ప్రజా పోరాటాలను నిర్మించడంతో పాటు మహనీయుల ఆశయాలు,వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంగా వీ౯ూ మరియు అనుబంధ విభాగాల నూతన గ్రామ కమిటీల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఫరూఖ్‌నగర్ మండల MRPS ఇన్‌చార్జి నాగభూషణ్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాగల్ల



ఉపేందర్ మాదిగ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల భవిష్యత్తు కోసం అన్ని వర్గాలను కలుపుకొని శక్తివంతమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ కమిటీల ఏర్పాటు విషయంలో నాయకులు నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే గ్రామాలకు వెళ్లి కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. MRPSతో పాటు అన్ని అనుబంధ సంఘాల కమిటీలను కూడా పూర్తి స్థాయిలో నిర్మించాలని అన్నారు.కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలతో సంబంధం లేని చదువుకున్న యువతకు కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యమ లక్ష్యాలు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న యువతతో ఏర్పాటు చేసే కమిటీలు భవిష్యత్తులో బలంగా నిలబడి ఉద్యమ ప్రయాణంలో కలిసి నడిచేలా ఉండాలని అన్నారు.అనంతరం మండలాల వారీగా ఇప్పటివరకు జరిగిన కమిటీల నిర్మాణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఇంకా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులతో చర్చించి బాధ్యతలను విభజించారు. సెప్టెంబర్ 9లోపు అన్ని గ్రామ, మండల కమిటీల నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయాలని నాయకులకు సూచించారు.ఈ సమావేశంలో రావుగాళ్ల బాబు మాదిగ, ఎమ్మెస్పీ మాజీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ మాదిగ, వీ౯ూ కొందుర్గ్ మండల మాజీ అధ్యక్షుడు అన్నెగల్ల ఆనంద్ మాదిగ, కేశంపేట మండల మాజీ అధ్యక్షుడు చిత్ర శ్రీను మాదిగ, నందిగామ మండల మాజీ ఇన్‌చార్జి చెన్నగల్ల అశోక్ మాదిగ, MRPS నాయకులు బొబ్బిలి పాండు మాదిగ, మాదాపురం సుదర్శన్ మాదిగ, కళ్లేపల్లి బలరాజ్ మాదిగ, MSF తాలూకా నాయకుడు ఎర్రోళ్ల సురేష్ మాదిగతో పాటు సంగెం శ్రీను మాదిగ, వేణు మాదిగ, రమేష్ మాదిగ, జోగు శ్రీశైలం, జోగు నరేష్ మాదిగ, జోగు సిద్ధార్థ్ మాదిగ, చింటూ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తంగెళ్లపల్లి ఎంకిరాల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనుల పరిశీలన

- **నిర్మాణ సామగ్రి నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండ పది కాలాల పాటు దృఢంగా నిర్మాణం...**
- **షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సులోచన కృష్ణ రెడ్డి .**



**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు14:** షాద్ నగర్ నియోజకవర్గంలోనికొందుర్గు మండలంలో నీ ఎంకిర్యాల తంగలపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి అక్కడ ప్రస్తుతం బ్రిడ్జిపై శ్లాబు పనులు ఇప్పటికే పూర్తి కాగా అక్కడ ప్రస్తుతం సీసీ రోడ్ కాంక్రీట్ పనులు సాగుతున్నాయి బ్రిడ్జి నిర్మాణ పనులలో మంచి వస్తు సామగ్రిని వాడుతూ నాణ్యతలలో ఎలాంటి రాజీ లేకుండా పది కాలాలపాటు ప్రజలు రవాణ. సౌకర్యాలు సులభతరం చేసేలా ఉండాలని ప్రజా సంక్షేమ పథకాలలో ప్రభుత్వం పేరు ఎల్లకాలం కాలం ప్రజలు గుర్తుకు తెచ్చుకొని ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకరన్న పేరు ను ప్రజల మదిలో ఎల్లకాలం గుర్తు గా నిలవాలని చైర్మన్ కాంట్రాక్టర్ కు తెలిపారు తంగేలపల్లి వెంకిర్యాల హై లెవెల్ రవాణా మార్గాల్ని మరింత సులభ తరం చేసే ఈ బ్రిడ్జిని అనంత ప్రజా ఆదరణ కలిగిన మహా నేత ఎమ్మెల్యే శంకరన్న చేతుల మీదుగా త్వరలో ప్రారంభిస్తామణి ఆయన తెలిపారు

# వత్సవాయిలో ఘనంగా 'ఫిరంగ్ త్యారా' కార్యక్రమం ఎస్సై ఉమామహేశ్వరరావు



**వత్సవాయి ఆగస్టు 14 మన ప్రజావాణి** ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో 'ఫిరంగ్ త్యారా' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ, ఎండిఓ,స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు మరియు ప్రజల భాగస్వామ్యంతో జరిగిన ఈ సదస్సులో సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించారు.ఎస్సై ఉమామహేశ్వరరావుఈ సందర్భంగా వత్సవాయి ఎస్సై ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు చట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, దేశభక్తిని పెంపొందించుకుంటూ సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని కోరారు. పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజల రక్షణ కోసం అందుబాటులో ఉంటుందని,ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# జగ్గయ్యపేటలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కనీవినీ ఎరుగని రీతిలో భారీ ర్యాలీ




**జగ్గయ్యపేట ఆగస్టు 14 మన ప్రజావాణి :**స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలో శుక్రవారం పాఠశాల విద్యార్థులతో భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలతో ర్యాలీలో సందడి చేశారు.విద్యార్థుల దేశభక్తి నినాదాలు, జాతీయ గీతాలు, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని చాటే ప్రదర్శనలు ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన ఈ భారీ ర్యాలీతో జగ్గయ్యపేటలో పండుగ వాతావరణం నెలకొంది.స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు దేశ సమైక్యత, జాతీయత, దేశభక్తి సందేశాలను ప్రజలకు అందించారు. భారీ సంఖ్యలో విద్యార్థులు ఒకే చోట పాల్గొనడంతో ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ సమైక్యత, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జగ్గయ్యపేటలో నిర్వహించిన ఈ భారీ విద్యార్థుల ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# పలాస మున్సిపాలిటీ లోని జన వాసాలు మద్య సెల్ టవర్ వద్దంటే పోలీసు కేసులా.?

- **ఏపీటీసీ చైర్మన్ వజ్జ బాబురావు కు పిర్యాదు చేశాము..**
- **సెల్ టవర్ పనులు జరుగుతున్న స్థలానికి వచ్చి**
- **బాధితులకు న్యాయము చేస్తామని వజ్జ బాబురావు హామీ ఇచ్చారు**
- **సెల్ టవర్ యజమాని తమపై తమవారిని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు**
- **19 వార్డు లోని సెల్ టవర్ బాధితులు**

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మున్సిపాలిటీ పరిధిలో నీ 19 వార్డు లోనీ జనావాసాల మధ్యలో సెల్ టవర్ వద్దని గత రెండు రోజులుగా అభ్యంతరము వ్యక్తము చేస్తున్నా అధికారులు పట్టించి కోవడం లేదనీ ప్రజా సంఘాలు నేత సైన శివ ఆగ్రహము వ్యక్తము చేసారు. తమకు న్యాయం చేయక పోతే నిరసన తెలిపేందుకు సెల్ టవర్ ఎక్కి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. దీనికి స్పందించిన ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు సంఘటన స్థలానికి వచ్చి సెల్ టవర్ బాధితులతో చర్చలు చేశారు.ఈ నెల 18 వరకు సెల్ టవర్ పనులు ఆపాలని ఆయన



బాదితులకు బరోసా ఇచ్చారు. అంతా బాగున్నా శుక్రవారము నాడు సెల్ టవర్ యజమాని పిర్యాదు మేరకు పోలీసులు తమను స్టేషన్కు పిపించారని సైన శివ తెలిపారు.

పలాస ఎమ్మెల్యే కు వినతి పత్రము ఇస్తాము.

ప్రజాసంఘాల ప్రతినిధి సైన శివ

మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డు లోనీ జనావాసాల మధ్యలో సెల్ టవర్ పనులు ఆపాలని కోరుతూ ఎమ్మెల్యే గౌతు శిరీష కు




వినతి పత్రము ఇస్తామని తెలిపారు సైనశివ తెలిపారు

జనావాసాలు మధ్యలో సెల్ టవర్ ఏర్పాటు చేయవద్దని ఎమ్మెల్యే గౌతు శిరీష కు వినతి పత్రము ఇవ్వనున్నట్లు సైన శివ ప్రజావాణి ప్రతినిధి తో చెప్పారు.. ఇప్పటి కైన తమకు న్యాయం చేయాలని సెల్ టవర్ బాదితులు కోరుతున్నారు

# పలాస నియోజకవర్గంలో సామాజిక భవనాలు ప్రారంభోత్సవాలు..

- **జలజీవన్ పథకం ద్వారా ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్‌కు శంకుస్థాపన**




**పలాస ప్రజావాణి ప్రతినిధి :**పలాస నియోజకవర్గంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పలాస మండలంలోని గురుదాసుపురం సాయినగర్ కాలనీలో రూ.5 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని గౌరవ శాసన సభ్యులు శ్రీమతి గౌతు శిరీష గారు ప్రారంభించారు.అదేవిధంగా చిన్న గురుదాసుపురం గ్రామంలో రూ.5 లక్షల నిధులతో నిర్మించిన సామాజిక భవనాన్ని కూడా ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారు ప్రారంభించారు.అనంతరం చిన్న గురుదాసుపురం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేయనున్న ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. సామాజిక భవనాల ద్వారా గ్రామ ప్రజలకు వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. అలాగే జలజీవన్ మిషన్ ద్వారా ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పలాస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని శ్రీమతి గౌతు శిరీష గారు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ చైర్మన్ వీరికట్ల విఠల్ మండల అధ్యక్షులు కుత్తుమ్ లక్ష్మణ్ సంతోష్ నాయుడు వంకల కూర్మా రావు, మురిపింటి కుమార్ రాజుసవర సోమేశ్వర , జినగ ధర్మారావు పురుషోత్తంజోగారావు , అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ ఓటింగ్ తో డ్రామాలు ఆడుతావా

- లాడ్జ్ ,హోటల్లో కూర్చొని ఓటింగ్ సిస్టం పెడితే ఎవరు ఒప్పుకుంటారు
- 8 ఏళ్లలో అధ్యక్షునిగా ఉంటూ కులం పేరుతో డబ్బులు వసూలు చేశావు
- అన్ని పార్టీలలో ఉన్న కురుబ కులస్తులు తనకు మద్దతు ఇచ్చారు
- కర్నూల్లో 14 సంఘాలు ఉన్నాయి
- యువతకు పెద్దపీట వేస్తాం
- అందరి సహకారంతోనే ముందుకు వెళ్తాం
- కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు దొన స్వామి



**అనంత పురం బ్యూరో ఆగస్టు 14** నేటి శుభోదయ ఆన్లైన్ ఓటింగ్ పేరుతో కురుబ కులాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారు, కులం పేరుతో కొంతమంది కురుబ కులస్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు. గత 30 సంవత్సరాల నుంచి ముగ్గురు వ్యక్తులు 30 సంవత్సరాలు జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారు. 17 సంవత్సరాలు పాటు రాష్ట్ర అధ్యక్షులుగా జబ్బల శ్రీనివాసులు కులం పేరు చెప్పుకొని కోట్లు సంపాదిస్తున్నారని ఇది సమంజసం కాదని కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె మల్లికార్జున విమర్శించారు. అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతి గృహంలో కురుబ జిల్లా అధ్యక్షులు దొనస్వామితో కలిసి ఎస్ కె మల్లికార్జున విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ కె మల్లికార్జున మాట్లాడుతూ 2026 ఏప్రిల్ ఐదో తారీఖున కురుబ ప్రజా ప్రతినిధులు , బిజెపి, సిపిఐ, వైసిపి టిడిపి పార్టీల వారు కర్నూలు జిల్లాలో కర్నూలు నగరంలో కురుబ మహాసభలో తనను కురుబసంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జిల్లాలలో, నియోజకవర్గాలలో మండలాల్లో, పంచాయతీలలో కురుబ కమిటీలు ఎన్నుకోవడం జరిగిందన్నారు. రెండు జిల్లాల మినహా రాష్ట్రంలోని పలు జిల్లాలో కమిటీలు వేయడం జరిగిందన్నారు. ఈనెల 8 తేదీన అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కనకదాస కళ్యాణమండపంలో కురుబ కులస్తుల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షున్ని, ప్రధాన కార్యదర్శిని, జిల్లా ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా కళ్యాణ్ దుర్గం కు చెందిన దొనస్వామిని జిల్లా అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు . గతంలో గోపీనాథ్, పావురాల కృష్ణ, రాగే పరుశురాం, లింగమూర్తి, రాజహంస శ్రీనివాసులు జిల్లా అధ్యక్షులుగా పనిచేయడం జరిగిందన్నారు. 8 సంవత్సరాలు అధ్యక్షునిగా ఉన్న ఆయన వాట్సాప్ లో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ, లాడ్జిల్లో హోటలలో ఓటింగ్ సిస్టం పెట్టడం జరిగిందని ఇన్నేళ్ల కాలంలో ఎప్పుడు ఆన్లైన్ సిస్టం ఏర్పాటు చేయలేదన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న పేరును జిల్లా అధ్యక్షుల పోటీలో ఉన్నారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనకు 3 వేల ఓట్లు వచ్చాయని తనకు 750 ఓట్లు వచ్చాయని బోరంపల్లి ఆంజనేయులుకు 150 ఓట్లు వేశారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సత్య సాయి జిల్లాకు చెందిన సామ కోటి ఆదినారాయణ, రాజహంస శ్రీనివాసులు త మంతకు తామే అధ్యక్షులుగా ప్రకటించుకోవడం జరిగిందన్నారు. సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారన్నారు. ఇది సమంజసం కాదని ఇలా చేస్తే వీరిపై కోర్టులో పిటిషన్లు వేయడం జరుగుతోందన్నారు. కురుబ సంఘానికి ఎంపీ పార్థసారథి కోటి రూపాయలు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ 50 లక్షల రూపాయలు కురవ సంఘం అభివృద్ధి కార్యక్రమాలకు ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. కురబ సంఘం జిల్లా అధ్యక్షులు దొన స్వామి మాట్లాడుతూ ఒకే కులం, ఒకే సంఘం పేరుతో కొంతమంది కు రువలను మభ్య పెట్టడం జరుగుతోందన్నారు. గతంలో 17 సంవత్సరాలు పాటు జబ్బల శ్రీనివాసులు రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్నారని జిల్లాలో ఎనిమిది సంవత్సరాలు రాజహంస శ్రీనివాసులు అధ్యక్షులుగా ఉన్నారని కళ్యాణ మండపం అధ్యక్షునిగా, జిల్లా అధ్యక్షులుగా పనిచేశారన్నారు . లింగమూర్తిని డమ్మీ అధ్యక్షులుగా ఉండడం పెత్తనమంతా రాజహంస శ్రీనివాసులే చేశారని ఎద్దేవ చేశారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో గతంలో మాజీమంత్రి ఉషమ్మ, మాల గుండ్ల శంకర్ నారాయణ , గోరంట్ల మాధవ్ లను వారి ఆధ్వర్యంలో కురువ సంఘం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిపామని గుర్తు చేశారు. ఇటీవల కనకదాస కళ్యాణ మండపంలో కూడా కనగదాస విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఫ్లెక్సీలలో కూడా మాజీ మంత్రులు ఉషమ్మ, శంకర్ నారాయణ, గోరంట్ల మాధవ్ , కేటీ శ్రీధర్ , జగదీష్ వారి ఫోటోలను ఫ్లెక్సీలలో వేయడంతో పాటు ప్రస్తుత మంత్రి సవిత పార్థసారథి ఫోటోలను కూడా ప్రచురించడం జరిగిందన్నారు. కురువ సంఘం అధ్యక్షులు అని చెప్పుకుంటున్న రాజహంస శ్రీనివాస్ బిల్డింగ్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం ఉపాధ్యక్షులు గవ్వల రామకృష్ణ, కురువ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీళ్ల పాల రాజగోపాల్, కురువ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ బిల్లె మంజునాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బండి బాలు, కురుబ సంఘం నాయకులు ఉమేష్ గౌడ్, చిరుతల ఆనంద్, ఆవుల రామచంద్ర, నరేంద్ర, రమణ తదితరులు పాల్గొన్నారు

## అక్కల గెడ్డ నుంచి సిమెంట్ ఇటుకల పరిశ్రమ వరకు ఉన్న ఆర్ అండ బి స్థలాలను ఆక్రమణలు ?

- అమ్మకాలకు అన్ని రకాల గా రంగము సిద్ధము చేశారు ?
- జీసిబిలతో అందంగా తయారు చేసారు.
- అందుకు తగిన రెవిన్యూ పేపర్స్ కూడా తయారు రెడీ?



**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజక వర్గంలో నీ ధర్మపురము (పాయకరావుపేట) నుంచి అక్కల గెడ్డ నుంచి బ్రిక్స్ పరిశ్రమ వరకు ఉన్న ఆర్ అండ బి స్థలాలను ఆక్రమణలు కోసము రంగము సిద్ధము చేశారు. నిజానికి నిబంబనులు ప్రకారము రోడ్డుకు ఇరువైపుల తొమ్మిది మీటర్ల స్థలము ఆర్ ఆర్ అండ్ బీ లో ఉంటుంది. అయితే ఇక్కడ నిబంధనలు తమకు అనుకూలంగా మార్చుకునేందుకు అధికారులు నుంచి మౌళిక అనుమతులు తీసుకొని ఇక్కడ ఆర్ అండ్ భూములను అమ్మేందుకు రంగము సిద్ధము చేశారు. ఇందు కోసం రోడ్ల, భావనాలకు చెందిన భూములను అప్పలాంగా కాజేసి ప్రయత్నాలు చేయడము జరుగు తుంది నిబంధనలు ప్రకారము రోడ్డుకు ఇరువైపుల తొమ్మిది మీటర్ల స్థలము ఆర్ అండ బి లో ఉంటుంది . ఉన్నతి అధికారులు జోక్యం చేసుకొని రోడ్లు భవనాల శాఖ అధికారులు జోక్యం చేసుకొని న్యాయము చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పలాస జంట పట్టణాల్లో బ్లాక్ మార్కెట్లో యూరియా అధిక ధరలకు అమ్మకాలు

- డిఏపి తప్ప యూరియా లేదంటున్న అధికారులు
- బస్తా యూరియా 2,500 రూపాయలు వరకు నల్ల బజారులో అమ్మకాలు
- ఇబ్బందులు పడుతున్న రైతులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రకృతి వైపు పగ పట్టడము మరోవైపు పాలకులు అలక్ష్యం వల్ల పలాస జంట పట్టణాల్లో నీ రైతులు తీవ్ర అవస్తలు పడుతున్నారు. వంశ దార ఎడమ కాలువ ద్వారా నీరు అందిన మేరకు వరి సాగు చేసినా రైతులకు అవసరమైనా ఎరువులు ఇస్తామని అధికారులు చెప్పినా మాటలకు ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని రైతులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు. అష్ట కష్టాలు పడి ,అరుగలము కుటుంబ అంతా శ్రమ పడి సాగుచేసిన తమకు అటు ప్రకృతి ఇటు పాలకులు ఇబ్బందుల్లో కి నెట్టరని రైతులు ఆందోళనకు వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన యూరియా లేదని డి ఎ పి మాత్రమే ఇస్తామని ఇస్తామని అధికారులు చెప్పడము పై రైతులు తీవ్రంగా వ్యతిరేత వ్యక్తం చేస్తున్నారు. యూరియా, డీఏపీ (ణాఝా) వంటి ఎరువులను కొందరు డీలర్లు కృత్రిమ కొరత సృష్టించి, నిర్ణీత ధరకంటే అధిక ధరలకు విక్రయించడాన్ని ఎరువుల బ్లాక్ మార్కెట్ (కాళాబజార్) అంటారు. దీనివల్ల రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారుఎరువుల బ్లాక్ మార్కెట్ కారణాలు మరియు రూపాలుదకృత్రిమ కొరత వల్ల గోదాముల్లో నిల్వలు ఉన్నప్పటికీ లేవని చెప్పడం. ప్రభుత్వ ధర కంటే ఎక్కువ వసూలు చేయడం.ఎరువులతో పాటు అవసరం లేని ఇతర పురుగుమందులు బలవంతంగా కొనమని అంటగట్టడం. వ్యవసాయానికి వచ్చే సబ్సిడీ ఎరువులను ఇతర వ్యాపారాలు లేద్ణ ఇతర ప్రాంతాలకు తరలించడం.ప్రభుత్వ చర్యలు మరియు నియంత్రణ అక్రమ నిల్వలు మరియు బ్లాక్ మార్కెట్లో యూరియా నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు అమ్మితే డీలర్ల లైసెన్సులు రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# ఆరోజు చెప్పాను... ఈరోజు చేసి చూపించాను.

- కాలువపల్లిలో రోడ్డు నిర్మాణంపై మంత్రి సవిత 2 ఏళ్లు కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు
- కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబు పాలన
- అభివృద్ధిని, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కూటమి నాయకులకు, కార్యకర్తలను సూచన
- జగన్ హయాంలో ఒక్క రోడ్డయినా వేశారా..?
- పంచాయతీల వారీగైనా చర్చ సిద్ధం
- తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు
- వైసీపీ నాయకులకు మంత్రి సవిత హెచ్చరిక





**అనంత పురం బ్యూరో ఆగస్టు 14 మన ప్రజా వాణి** రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం... అభివృద్ధిపై పంచాయతీ స్థాయిలోనైనా చర్చకు సిద్ధంగా ఉన్నాం... కల్లుతాగిన కోతిలా కుప్పిగెంతులు వేస్తూ... అభివృద్ధిపై, సంక్షేమంపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదు ' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క రోడ్డయినా వేశారా..?అని నిలదీశారు.ఆరోజు చెప్పాను...ఈరోజు చేసి చూపించాను అంటూ పరిగి మండలం కాలువపల్లి గ్రామం లో రూ.42 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణంపై మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని ఆనందం వ్యక్తంచేశారు. పరిగి మండలంలో రూ.5.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలను మంత్రి సవిత శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభల్లో ఆమె మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఫ్రీ బస్, ఉచిత ఇసుక, పెన్షన్లు పెంపు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామన్నారు ప్రతి గ్రామంలోనూ బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను, గురుకులాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. నూతన నిర్మాణాలు సైతం చేపట్టామన్నారు. త్వరలో నూతన పెన్షన్లు, ఇళ్ల స్థలాలు సైతం అందజేయనున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా సీఎం చంద్రబాబునాయుడు పాలిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదులిఅయిదేళ్ల పాలనలో కనీసం ఒక్క రోడ్డయినా నిర్మించారా..? అని మంత్రి సవిత ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలకుల పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తున్నామన్నారు. వైసీపీ పాలన, రెండేళ్ల కూటమి పాలనలో పంచాయతీల్లో జరిగిన అభివృద్ధిపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. సీఎం చంద్రబాబు పాలనపైనా, అభివృద్ధి, సంక్షేమంపైనా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కళ్లు తాగిన కోతిలా కుప్పిగెంతులు వేస్తున్న వైపీపీ నేతలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమంపై ప్రజల్లో చర్చ జరిగేలా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబానికి రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని వివరించాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. కాలువపల్లి వాసులకిచ్చిన మాటను నిలబెట్టుకున్నాను ఎన్నికల ముందు కాలువపల్లి గ్రామస్తులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నానని , రోడ్డు నిర్మించిన తరవాతే గ్రామానికి వస్తానని చెప్పిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ...ఆరోజు చెప్పాను...ఈరోజు చేసి చూపించాలను అంటూ కాలువపల్లి గ్రామంలో రూ.42 లక్షతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అన్ని గ్రామాల్లోనూ రహదారులు నిర్మిస్తున్నామన్నారు. పరిగి మండలంలో పర్యటన సందర్భంగా రూ.5.40 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు, ప్రారంభోత్సవాలను మంత్రి చేశారు శ్రీరంగరాజుపల్లి పంచాయితీ పాపిరెడ్డిపల్లి గ్రామానికి రూ.కోటితో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలో రూ.7 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ సృజల స్రవంతి తాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. శ్రీరంగరాజుపల్లి తాతయ్య దర్గా దగ్గర నుంచి చెర్లోపల్లి గ్రామం వరకు రూ. 4.11 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు పనులకు మంత్రి సవిత భూమి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వత్సవాయి మండలంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- 114 దరఖాస్తులు స్వీకరణ
- ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం





**వత్సవాయి, ఆగస్టు 14 మన ప్రజావాణి** వత్సవాయి మండలం, గ్రామంలో వాసవి కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీషా అధ్యక్షతన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , నందిగామ ఆర్డీవో జి. అనిల్ కుమార్ , వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గంలోని మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని అధికారులు బాధ్యతగా స్వీకరించి, వేగంగా స్పందించి పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వత్సవాయి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించారు. ప్రధానంగా రెవెన్యూ, తాగునీరు, విద్యుత్, పింఛన్లు, గృహాలు, రహదారులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీషా మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని అధికారులు సానుకూల దృక్పథంతో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువగా అందించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖలు అధికారులు, వత్సవాయి ఎమ్మార్వో జి.వెంకటేశ్వర్లు ఎండివో రాజు ఎస్సై. ఉమామహేశ్వరరావు ఎం.ఈ.ఓ ఎల్. నాగరాజు అగ్రికల్చర్ ఏవో జి. సత్యనారాయణ అన్ని ప్రభుత్వ శాఖలు అధికారులు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన వైద్యంలో ఆయుర్వేదిక వైద్యం సాటిలేనిది

- పుట్టపర్తి ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి
- పుట్టపర్తిలో సాయి గోకుల్ ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ ను ప్రారంభించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె





**అనంత పురం బ్యూరో ఆగస్టు 14 ప్రజా వాణి** పుట్టపర్తి పట్టణంలో సాయి గోకుల్ ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి, టీడీపీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన ఆయుర్వేద వైద్య సేవలు, ఆయుర్వేద మందులు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. మన ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంపై ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ఆయుర్వేదం అందిస్తున్న సేవలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. పుట్టపర్తిలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా నూతన సంస్థలు ఏర్పాటు కావడం సంతోషకరమన్నారు. సాయి గోకుల్ ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం స్టోర్ నిర్వాహకులు లోచర్ల విజయభాస్కర్ రెడ్డి , డాక్టర్ యుగాంధర్ , హరినాథ్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గంగాధర్ నాయుడు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు,స్టోర్ నిర్వాహకులు,వైద్యులు అభిమానులు తదితరులు తెలిపారు.

## శ్రీశైలం దేవస్థానంలోని అంకాళమ్మ వారికి విశేష పూజలు



**నంద్యాల జిల్లా శ్రీశైలం ఆగస్టు 14( ప్రజావాణి న్యూస్)** లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది.ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి.కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది.ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది.కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది.చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకృతురాలైనా కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది.కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

# ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ నిజంగానే శరీరానికి మేలు చేస్తాయా.. ప్రచారంలో నిజమెంత..?

ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ ప్రస్తుతం స్పోర్ట్స్ ఆడే వారు మాత్రమే కాకుండా సాధారణ ప్రజల్లోనూ బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. శరీరానికి ఎక్కువ హైడ్రేషన్ అందిస్తాయని భావించి చాలామంది వీటిని రోజువారీ పానీయాలుగా తీసుకుంటు న్నారు. అయితే ప్రతి రోజూ ఎలక్ట్రోలైట్ డ్రింక్ తాగాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. శరీరం నుంచి నీటితోపాటు ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా కోల్పోయే కొన్ని పరిస్థితుల్లో మాత్రమే ఇవి ప్రయోజనకరంగా ఉంటాయి. సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, క్లోరైడ్ వంటి ఎలక్ట్రోలైట్లు శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తాయి. ఇవి శరీరంలోని ద్రవ సమతుల్యతను నియంత్రించడం తోపాటు నరాల సంకేతాలు, కండరాల పనితీరు, గుండె పనితీరుకు అవసరమవుతాయి. నీటితోపాటు ఈ ఖనిజాలు సరైన నిష్పత్తిలో ఉండటం శరీరం సాధారణంగా పనిచేయడానికి ముఖ్యమైంది. అధికంగా చెమట పట్టడం, వాంతులు, విరేచనాలు, ఎక్కువసేపు వ్యాయామం చేయడం లేదా తీవ్రమైన డీహైడ్రేషన్ వంటి పరిస్థితుల్లో శరీరం నీటితోపాటు ఎలక్ట్రోలైట్లను కూడా కోల్పోతుంది. ఈ సమయంలో వాటిని తిరిగి భర్తీ చేయడానికి ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ ఉపయోగపడతాయి. ఎలక్ట్రోలైట్ల అసమతుల్యత ఏర్పడితే కండరాల తిమ్మిరి, బలహీనత, అలసట, తలనొప్పి, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన సందర్భాల్లో గుండె స్పందనలో మార్పులు, గందరగోళం కూడా ఏర్పడతాయి.ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ అవసరమా..ఎలక్ట్రోలైట్ డ్రింక్స్‌లో ఈ ఖనిజాలను ద్రవ రూపంలో అందిస్తారు కాబట్టి శరీరానికి సులభంగా అందుబాటులోకి వస్తాయి. సరైన సమయంలో, అవసరమైన మోతాదులో తీసుకుంటే శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడటానికి, కండరాల పనితీరుకు, నరాల సంకేతాల ప్రసరణకు, గుండె పనితీరుకు ఇవి సహాయపడతాయి. అయితే ఎలక్ట్రోలైట్ డ్రింక్స్‌కు పెరుగుతున్న ఆదరణకు ప్రధాన కారణాల్లో ఆన్‌లైన్ మార్కెటింగ్ కూడా ఒకటిగా మారింది. సాధారణ శీతల పానీయాలు, ఎనర్జీ డ్రింక్స్‌కు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలుగా వీటిని చాలామంది భావిస్తున్నారు. కానీ ప్రతి ఎలక్ట్రోలైట్ డ్రింక్ ఒకే విధమైన పదార్థాలతో తయారవదు. కాబట్టి కొనుగోలు చేసే ముందు లేబుల్‌పై ఉన్న సోడియం, పొటాషియం, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు, ప్రతి సర్వింగ్‌లోని క్యాలరీల ను పరిశీలించడం అవసరం. ఆరోగ్యంగా ఉన్న సాధారణ పెద్దలకు ప్రతిరోజూ ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ అవసరం ఉండవు. పండ్లు, కూరగాయలు, పాలు, పెరుగు, సాధారణ సమతుల్య ఆహారం ద్వారా కూడా శరీరానికి అవసరమైన అనేక ఎలక్ట్రోలైట్లు లభిస్తాయి. సాధారణ రోజువారీ పనులు లేదా తక్కువ సమయంపాటు చేసే వ్యాయామాలకు సాధారణంగా నీరు సరిపోతుంది.ఎవరు తీసుకోవాలి..అయితే ఎక్కువసేపు, తీవ్రంగా వ్యాయామం చేసే సమయంలో ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ ఉపయోగపడతాయి. మారథాన్ శిక్షణ, ఎండ్యూరెన్స్ స్పోర్ట్స్ లేదా ఎక్కువసేపు శారీరక శ్రమ చేసే వారికి చెమట ద్వారా సోడియం, ఇతర ద్రవాలు ఎక్కువగా కోల్పోయే అవకాశం ఉంటుంది. అలాంటి సందర్భాల్లో సోడియం కలిగిన ద్రవాలు శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో కూడా ఎలక్ట్రోలైట్ల అవసరం పెరుగుతుంది. ముఖ్యంగా ఎండలో బయట పనిచేసేవారు, ఎక్కువగా చెమట పట్టేవారు, వేడి వాతావరణంలో ఎక్కువసేపు ఉండేవారు డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉన్నందున తగినంత ద్రవాలు తీసుకోవడంపై శ్రద్ధ పెట్టాలి. అనారోగ్య సమయంలో కూడా ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ కొన్ని సందర్భాల్లో ఉపయోగపడతాయి. వాంతులు, విరేచనాలు, జ్వరం లేదా డీహైడ్రేషన్ కారణంగా శరీరం నుంచి నీరు, ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా కోల్పోతే వాటిని తిరిగి భర్తీ చేయాల్సి వస్తుంది. కొన్ని వైద్య పరిస్థితుల కారణంగా నీరు, ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా కోల్పోయే వారికి కూడా వైద్యుల సూచన మేరకు ఎలక్ట్రోలైట్ ద్రావణాలు ఉపయోగపడతాయి.అవసరం లేకున్నా తీసుకుంటే..అయితే అవసరం లేకుండా ఎక్కువ మొత్తంలో ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తీసుకోవడం కూడా మంచిది కాదు. వీటిలో ఉండే అదనపు చక్కెరను అధికంగా తీసుకుంటే అనవసరమైన బరువు పెరగడానికి దారితీస్తుంది.అలాగే కొన్ని డ్రింక్స్‌లో సోడియం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. రక్తపోటు ఉన్నవారు లేదా శరీరంలో నీరు నిల్వ ఉండే సమస్య ఉన్నవారు వీటిని తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. ఒకేసారి ఎక్కువ మొత్తంలో ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తీసుకోవడం వల్ల ఎలక్ట్రోలైట్ అసమతుల్యత, జీర్ణ సంబంధిత సమస్యలు, కొందరు వ్యక్తుల్లో కిడ్నీలకు సంబంధించిన సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ వ్యాధి, హైపర్‌టెన్షన్ లేదా శరీరంలో నీరు నిల్వ ఉండే సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా లేకుండా వీటిని తరచూ తీసుకోకపోవడం మంచిది. ఎక్కువగా చెమట పట్టడం, కండరాల్లో తిమ్మిరి, బలహీనత, తల తిరగడం, ఎక్కువసేపు శారీరక శ్రమ చేసిన తర్వాత తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే శరీరంలో ద్రవాలు, ఎలక్ట్రోలైట్ల లోపం ఉండే అవకాశం ఉంది. ముందుగా తగినంత నీరు, హైడ్రేటింగ్ ఆహారాలు తీసుకోవడంపై దృష్టి పెట్టాలి. ప్రత్యామ్నాయాలు ఇవే..ఎలక్ట్రోలైట్ డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరి నీరు, అరటిపండ్లు, నారింజ, పుచ్చకాయ, పెరుగు, పాలు, ఆకుకూరలు వంటి ఆహారాల ద్వారా కూడా శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లను పొందవచ్చు. అయితే వ్యక్తి అవసరాన్ని బట్టి ఎలక్ట్రోలైట్ల సరైన పరిమాణం మారుతుంది. కాబట్టి ఎలక్ట్రోలైట్ డ్రింక్‌ను సాధారణ సాఫ్ట్ డ్రింక్‌లకు మరో ప్రత్యామ్నాయంగా భావించి రోజూ తాగడం కంటే, శరీరం నుంచి నీరు, ఎలక్ట్రోలైట్లు ఎక్కువగా కోల్పోయే సందర్భాల్లో మాత్రమే ఉపయోగించడం మంచిది. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాయామం, అధిక చెమట, వాంతులు, విరేచనాలు లేదా తీవ్రమైన డీహైడ్రేషన్ ఉన్నప్పుడు ఇవి ఉపయోగపడతాయి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం తమ పరిస్థితికి అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం అవసరం.

# పరకాలకు సీఎం.. హామీలపై నిలదీత తప్పదా?




**ప్రజావాణి నడికూడా ఆగస్టు 14** నడికూడ: పరకాల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 16న రానున్న నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. సీఎం పర్యటనలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్న నేపథ్యంలో.. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన, నిర్మాణ దశకు చేరుకున్న పనులకే కొత్త రంగులు అద్దుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పరకాల నియోజకవర్గానికి కొత్తగా ఏం ఇస్తారో సీఎం స్పష్టత ఇవ్వాలని మాజీ ఎంపీటీసీ, నడికూడ మండలం కౌకొండకు చెందిన మేకల సతీష్ డిమాండ్ చేశారు.పాత పనులకు కొత్త ప్రచారమా?

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గానికి అనేక అభివృద్ధి పనులు మంజూరయ్యాయని సతీష్ పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రి, విద్యాసంస్థలు, రహదారులు తదితర పనులు అప్పుడే రూపుదిద్దుకున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం వేసిన పునాదులపై పూర్తయిన పనులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రారంభోత్సవాలు చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోందని విమర్శించారు.

సీఎం వస్తున్నారు.. కొత్త వరాలు ఏవి?

సీఎం పరకాలకు వస్తున్న సందర్భంగా ప్రజల్లో ఎన్నో ఆశలు ఉన్నాయని సతీష్ అన్నారు. నియోజకవర్గానికి కొత్తగా ఎన్ని నిధులు మంజూరు చేస్తారు? ఏ కొత్త ప్రాజెక్టులను ప్రకటిస్తారు? పెండింగ్ హామీల్లో ఎన్ని నెరవేరుస్తారు? అనే విషయాలపై సీఎం బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

నడికూడ పోలీస్‌స్టేషన్‌పై హామీ ఏది?

నడికూడ మండలం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా పూర్తిస్థాయి పోలీస్‌స్టేషన్ లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సతీష్ ఆరోపించారు. మండల కేంద్రానికి అవసరమైన పోలీసు, పరిపాలనా వ్యవస్థలను బలోపేతం చేయాలని కోరారు. సీఎం పర్యటనలో దీనిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆసుపత్రి ఉంటే సరిపోతుందా?

పరకాలలోని 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని భవనానికే పరిమితం చేయకుండా పూర్తిస్థాయి వైద్యసేవలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని సతీష్ అన్నారు. వైద్యులు, సిబ్బంది, పరికరాలు, మందులు అందుబాటులో ఉంచి పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని కోరారు.

రాజకీయ ప్రచారం కాదు.. కొత్త అభివృద్ధి కావాలి

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన పనుల ప్రారంభోత్సవాలకే పరిమితం కాకుండా.. పరకాల నియోజకవర్గ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త ప్రాజెక్టులు ప్రకటించాలని సతీష్ అన్నారు. సీఎం పర్యటనను రాజకీయ ప్రచార కార్యక్రమంగా కాకుండా ప్రజలకు కొత్త హామీలు, కొత్త నిధులు, కొత్త అభివృద్ధి కార్యక్రమాలు అందించే వేదికగా మార్చాలని కోరారు.

"పరకాల ప్రజలకు పాత పనుల కథ కాదు.. కొత్త హామీలపై స్పష్టత కావాలి. సీఎం వచ్చి వెళ్లడం కాదు.. ఏం ఇస్తారో చెప్పాలి, ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారో ప్రకటించాలి" అని మేకల సతీష్ అన్నారు.

# దేశభక్తి ,జాతీయ సమైక్యతను పెంపొందించడమే లక్ష్యం....

- హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ను విజయవంతం చేయాలి....
- డి ఆర్ ఓ . ఎ .మాలోల
- అనంత లో భారీ ఎత్తున జరిగిన ర్యాలీలో రెపరెప లాడిన త్రివర్ణ పతాకం...






**అనంతపురం బ్యూరో ఆగస్టు 14 ప్రజా వాణి** "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీగా నిర్వహించిన ర్యాలీ ప్రజలకు ఎంతో స్ఫూర్తినిచ్చి దేశభక్తిని చాటుకుంది. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాలోల ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ను ఆవిష్కరించి, ర్యాలీని ప్రారంభించారు. ఆర్ట్స్ కాలేజీ నుండి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శన ర్యాలీ లో 80 అడుగుల పొడవైన జాతీయ పతాకాన్ని విద్యార్థులు ,అధికారులు, ఉపాధ్యాయులు , యువతీ యువకులు,స్వయం సహాయక మహిళాసంఘాల సభ్యులు,ప్రభుత్వఉద్యోగులు, స్వచ్ఛంద సేవాసంస్థలు స్థానిక ప్రజలు, ఎన్ఎస్ఎస్, యన్ సి సి, నర్సింగ్ కాలేజీవిద్యార్థులు ,మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగసిబ్బంది, పలువురు క్రీడాకారులు వాకర్సు తదితరులు అత్యంత భకి శ్రద్ధలతో చేతబూని"మేరా భారత్ మహాన్" "వందేమాతరం" భారత్ మాతాకీ జై అంటూ చేసిన నినాదాలు అనంత ప్రధాన వీధులలో దేశభక్తి, జాతీయసమైక్యత, సోదర భావం మరియు దేశ ప్రగతి పట్ల సమాజంలో భావం ఉప్పొంగింది. అలాగేకన్నుల పండుగగా జన సందోహం మధ్య ఘనంగా జరిగింది. అంతకు ముందు ఆర్ట్స్ కాలేజీ మైదానంలో అటవీ శాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు మొక్కలను డిఆర్ఓ నాటారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూఅధికారిమాలోల మాట్లాడుతూ ప్రపంచంలో మన భారత దేశం విభిన్న సంస్కృతి,సాంప్రదాయాలకు నిలయంగా ఉందన్నారు. అలాగే జాతీయ జెండా మన భారతదేశ సార్వ భౌమా ధికారానికి త్యాగానికి జాతీయ సమైక్యతకు ప్రతీకగా ఉండి మాతృభూమి స్వాతంత్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్పందించుకోవడానికి "హర్ ఘర్ తిరంగా " కార్యక్రమం ఒక గొప్ప అవకాశం అని సమాజంలోని ప్రతి ఒక్కరూ దేశభక్తిని మరియు జాతీయ సమైక్యతను పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 80 వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై వ్యాపార సముదాయాలపై స్వచ్ఛందంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిదేశభక్తి స్ఫూర్తిని చేటాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత తరుణంలో ప్రజలు నేటి యువత విద్యార్థులు జాతీయభావాన్నిమరింతగా అలవర్చుకోవా లని దేశభక్తి ఐక్యతను పెంపొందించ డంతోపాటు జాతీయ జెండాపై పెంచుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో వేలాదిమంది పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి డిఆర్ఓ తన ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఆర్ డి ఓ కుమార్, డీఎఫ్ఓ గురు ప్రభాకర్, జిల్లా టూరిజం అధికారి రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, డీఈవో అయుబ్ హుస్సేన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి , ఐసిడిఎస్ పిడి సాజిదున్నిసా, మెప్మా పిడి విశ్వ జ్యోతి, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మశ్రీ, ఆర్ ఐ ఓ వెంకటరమణ నాయక్ , డి ఐ పి ఆర్ ఓ బాల కొండయ్య, ఆర్కాలజీ ఏడి స్వామి నాయక్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సూగప్ప, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి మంజుల, ఆన్ సెట్ మేనేజర్ శ్రీనివాసులు, యూత్ వెల్ఫేర్ అన్వర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

# కరువు పరిస్థితులు దారుణం

- జిల్లాలో ఏ పంటా చేతికొచ్చే పరిస్థితి లేదు
- ఇప్పటికే అడుగంటిన భూగర్భజలాలు
- తీవ్రంకానున్న పశుగ్రాసం కొరత
- 4 లక్షల ఎకరాల్లో విత్తనం వేయలేని పరిస్థితులు
- కూటమి పాలనలో అస్తవ్యస్తంగా పంటల బీమా
- కరువు వెంటాడుతున్నా కనీసం సమీక్ష చేయలేరా?
- ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులుండీ ఏం ప్రయోజనం
- వ్యక్తిగత ఆదాయ మార్గాల అన్వేషణకే ఎమ్మెల్యేలు పరిమితం
- ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు పరిహారం అందించాలి
- రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వండి
- 2024, 2025కు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ అందించండి
- వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్




**అనంతపురం బ్యూరో ఆగస్టు 14 : ప్రజా వాణి** :అనంతపురం జిల్లాకు కరువు కొత్త కాకపోగా ఈసారి మాత్రం దారుణ పరిస్థితులు ఉన్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఓ వైపు సాగు చేసిన పంటలు చేతికొచ్చే పరిస్థితులు లేవని.. మరోవైపు పశువులకు పశుగ్రాసం కొరత తీవ్రం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూన్‌లో వర్షాలు కురవలేదని, జూలైలో 70 శాతం లోటు వర్షపాతం నమోదైందన్నారు. ఆగస్టులో ఇప్పటి వరకు వర్షాలు లేవని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూగర్భజలాలు అడుగంటిపోయాయని,చాలా ప్రాంతాల్లో 40 మీటర్లకు పడిపోయినట్లు చెప్పారు. తాగునీటితో పాటు పశువులకు నీరు, గ్రాసం లభించడం లేదని..ప్రభుత్వం మాత్రం కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోందన్నారు. సాధారణంగా జిల్లాలో ఖరీఫ్ సాగు విస్తీర్ణం 8.48 లక్షల ఎకరాలుంటే 4 లక్షల ఎకరాలకు పైబడి విత్తనం వేయలేదని తెలిపారు. వేరుశనగ, కంది, ఆముదం, పత్తి పంటలు వేసినా అవి చేతికొచ్చే పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని తెలిపారు. ఇప్పటికే పంట సాగు సన్నద్ధం కోసం పంట రకాన్ని బట్టి ఎకరాకు రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు రైతులు ఖర్చు చేశారని గుర్తు చేశారు. ఈ ఖరీఫ్‌లో రెండున్నర నెలలు గడిచిపోయాయని, వేసిన పంటలు ఎండిపోతున్నట్లు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉచిత పంటల బీమా అమల్లో ఉండేదని, ఈ ప్రభుత్వం మాత్రం రైతుల నుంచి ప్రీమియం కట్టించుకుంటోందని తెలిపారు. వాతావరణ బీమా ప్రీమియం చెల్లింపునకు గడువు ముగిసిపోగా ఫసల్ బీమా ప్రీమియం చెల్లింపు గడువు ఆగస్టు 15వ తేదీతో ముగుస్తోందన్నారు. ఇప్పటికే జిల్లా రైతాంగం 8.20 లక్షల ఎకరాలకు బీమా చేయించారని, కానీ పంట సాగులోకి వచ్చింది మాత్రం 4.10 లక్షల ఎకరాలకు మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం వేరుశనగ, కంది, ఆముదం, పత్తి పంటలు వేసుకునే పరిస్థితి లేదని సాక్షాత్తూ వ్యవసాయ శాఖ అధికారులే చెబుతున్నారని తెలిపారు. మరోవైపు జిల్లాలో 40 లక్షల వరకు పశుసంపద ఉందని, ఇందులో ఎద్దులు 2 లక్షలు, గేదెలు 1.80 లక్షలు, గొర్రెలు 30 లక్షల వరకు ఉన్నాయని తెలిపారు. ఒక్కో పశువుకు రోజుకు 30 కిలోల వరకు గ్రాసం అవసరం అవుతుం దని, కానీ క్షేత్రస్థాయిలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందని తెలిపారు.పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా ఉమ్మడి జిల్లాలోని ముగ్గురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం మాత్రం కనీసం ఒక్క సమీక్ష చేసిన పాపాన పోలేదని అన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్అండ్‌బీలో, సత్యకుమార్ యాదవ్ ధర్మవరంలో.. సవితమ్మ పెనుకొండలో నామమాత్రపు సమావేశా లు పెట్టుకుంటున్నారని చురకలంటిం చారు. తమ నియోజకవరా ్గల్లోని పరిస్థితులను ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. జిల్లా రైతాంగానికి ఆత్మస్థైర్యం ఇచ్చేలా వ్యవసాయ, అనుబంధ శాఖలపై కనీసం సమీక్ష చేసే తీరిక మీకు లేదా? అని ప్రశ్నించారు. ఇప్పటికే రైతుల ఆత్మహత్యలు, వలసలు పెరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో బిల్డింగులు, రోడ్డు పనులు పేరుతో ప్రచారం చేసుకోవడం తప్పితే కరువుపై దృష్టిపెట్టలేరా? అని అన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులకు తమ రాజకీయాలు, వ్యక్తిగత ఆదాయ మార్గాలకే పదవులు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.ప్రతి శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున మార్కెట్ యార్డులకు పశుసంపద తరలిపోతోందని, అయినా ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. 2024 ఖరీఫ్, రబీతో పాటు 2025 ఖరీఫ్‌కు సంబంధించి బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ రాలేదన్నారు. 2024 ఖరీఫ్ బీమా విడుదలైందని చెబుతున్నా రాష్ట్రం తన వాటాను చెల్లించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో పంటల బీమాను అస్తవ్యస్తంగా మార్చేశారని మండిపడ్డారు. 2023 ఏడాది చివరి నుంచి ఇప్పటి వరకు 200 మంది వరకు రైతులు ఆత్మహత్య చేసుకుంటే పరిహారం మాత్రం ఆ కుటుంబాలకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భజలాలు పడిపోతున్న నేపథ్యంలో మోటార్ల కెపాసిటీ పెంచుకోవాలంటే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం లేదని తెలిపారు. జిల్లాలో 3700 నుంచి 4000 ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం ఉన్నా పట్టించుకునే నాథులు లేరన్నారు. ఎమ్మెల్యేలు చెబితేనో.. ముడుపులు ఇచ్చుకుంటేనో ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చే పరిస్థితి నెలకొందని తెలిపారు.

# కేసీఆర్ హయాంలోనే పరకాల అభివృద్ధికి బాటలు

- 90 శాతం పనులు పూర్తి చేసి నా.... బీ ఆర్ఎస్ ప్రభుత్వానికి.. మీరుఇప్పుడు ఘనత కోసం పోటీనా?







**ప్రజావాణి నడికూడా ఆగస్టు 14** పరకాల: తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని 21వ వార్డు బీఆర్ఎస్ నాయకుడు ఒంటేరు చక్రి అన్నారు. అప్పట్లో మంజూరై, దాదాపు 90 శాతం పూర్తయిన పనులను ప్రస్తుత ప్రభుత్వం తామే చేపట్టినట్లు ప్రచారం చేసుకోవడం సరికాదని ఆయన విమర్శించారు.పరకాలలో పాలిటెక్నిక్ కళాశాల, దామెర చెరువు కట్ట పునర్నిర్మాణం, బతుకమ్మ లింక్ రోడ్లు, పట్టణంలోని వివిధ గల్లీల్లో సీసీ రోడ్లు వంటి పలు అభివృద్ధి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చేపట్టినట్లు చక్రి తెలిపారు. అలాగే నడికూడ మండల ఏర్పాటు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు వంటి పరిపాలనా చర్యలు కూడా అప్పటి ప్రభుత్వంలోనే జరిగాయని పేర్కొన్నారు.

100 పడకల ఆసుపత్రి పనుల్లోనూ అదే పరిస్థితి

కేసీఆర్ నాయకత్వంలో పరకాలకు 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించడంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కీలకంగా వ్యవహరించారని చక్రి తెలిపారు. ఆసుపత్రికి శంకుస్థాపన కూడా ధర్మారెడ్డి చేశారని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని పేర్కొన్నారు. పరకాల ప్రభుత్వ కళాశాల నూతన భవన నిర్మాణానికి కూడా అప్పటి ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసి, పనులను దాదాపు 90 శాతం పూర్తి చేశారని తెలిపారు.

ఘనత ఎవరిది.. ప్రజలకు తెలుసు

గత ప్రభుత్వ హయాంలో మంజూరై, ప్రారంభమై, అధిక శాతం పనులు పూర్తయిన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటి ఘనతను తమ ఖాతాలో వేసుకోవడం రాజకీయంగా సరైన పద్ధతి కాదని ఒంటేరు చక్రి అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయ రంగు పులమకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

"కేసీఆర్ హయాంలో మంజూరై.. చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపనలు చేసి.. 90 శాతం వరకు పనులు పూర్తి చేసిన విషయాన్ని కాదని చెప్పడం వాస్తవాలను వక్రీకరించడమే. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు. రాజకీయంగా ఎవరు ఎంత ప్రచారం చేసుకున్నా.. పనులు ఎప్పుడు మంజూరయ్యాయి, ఎవరి హయాంలో ప్రారంభమయ్యాయి, ఎంతవరకు పూర్తయ్యాయన్నది ప్రజలకు తెలుసు. కనీసం ఇప్పటికైనా గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని అంగీకరించాలి" అని చక్రి అన్నారు.పూర్తయిన పనులకు కొత్తగా రాజకీయ రంగు అద్దుకుని ఘనత కోసం పోటీ పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, అభివృద్ధి విషయంలో వాస్తవాలే మాట్లాడాలని ఆయన సూచించారు.

# ఓ కుటుంబ కథా చిత్రమ్...

## విశ్వనాథ్ అండ్ సన్స్

కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా?



సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్ధం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.

# అతీంద్రియ శక్తుల హర్రర్ స్టోరీ అగథ

ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే




హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.

# టాక్సిస్ కోసం కియారా చాలా కష్టపడింది

## నటుడు యశ్ ప్రశంసలు





సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

# 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి'

## గా విక్టరీ వెంకటేశ్.. పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌తో అంచనాలు డబుల్!




విక్టరీ వెంకటేశ్, బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రాబోతున్న ఐదవ సినిమాపై నెలకొన్న అంచనాలను మరింత పెంచుతూ, చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అభిమానులకు కానుకగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్‌లో వెంకటేశ్ పవర్ ఫుల్ ఆర్మీ ఆఫీసర్ లుక్‌లో కనిపించి ఆకట్టుకున్నారు. ఈ చిత్రాన్ని 2027 సంక్రాంతికి విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సినిమాలో వెంకటేశ్ 'లెఫ్టినెంట్ కల్నల్ వెంకట్ రెడ్డి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. కౌంటర్ టెర్రరిజం, బందీలను విడిపించడంలో నిపుణుడైన సైనికాధికారిగా ఆయన పాత్ర ఉండబోతోందని ఫస్ట్ లుక్ స్పష్టం చేస్తోంది. 1986లో 'కలియుగ పాండవులు' చిత్రంతో అరంగేట్రం చేసిన వెంకటేశ్, సినీ పరిశ్రమలో 40 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రత్యేక సందర్భంలో ఈ పోస్టర్‌ను విడుదల చేయడం విశేషం. ఇప్పటికే ఎఫ్2, ఎఫ్3, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు.. వంటి విజయవంతమైన చిత్రాలను అందించిన ఈ కాంబోలో ఇది ఐదో సినిమా కావడంతో ప్రేక్షకులు, ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నందమూరి కల్యాణ్ రామ్ మరో హీరోగా నటిస్తుండటం అదనపు ఆకర్షణ. వీరి సరసన హీరోయిన్లుగా కీర్తి సురేశ్, కృతి శెట్టి నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోందని, అనుకున్న సమయానికే చిత్రాన్ని పూర్తి చేయాలని చిత్రబృందం భావిస్తోంది. హిట్ కాంబినేషన్, భారీ తారాగణం, పండుగ సీజన్ విడుదల వంటి అంశాలతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. లాంచింగ్ రోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయడంతో ఈ సినిమాపై ట్రేడ్ వర్గాల్లో కూడా మంచి బజ్ క్రియేట్ అయింది.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com